ఆంధ్రజ్యోతి

16

www.andhrajyothy.com

అనంతపురం

ఆదివారం 27 ఆగస్టు 2017



సర్వర్ సతాయింపు



వరుసగా నాలుగో రోజూ తప్పని కష్టాలు

- గంటల తరబడి క్యూలో నిల్చున్న రైతులు
- చివరికి పంపిణీ వాయిదా వేసుకున్న అధికారులు
- 30 మండలాల్లోనే కొనసాగిన పంపిణీ
- మరో 11 మండలాల్లో ప్రారంభానికి నోచుకోని వైనం
- స్టాక్ తక్కువగా ఉండడమే కారణం
- 1.12 లక్షల క్వింటాళ్లకు 27వేలే సరఫరా
- కలెక్టర్ ఆదేశించినా స్పందన అంతంతే



గార్లదిన్నె వ్యవసాయ కార్యాలయం ఎదుట బారులు తీరిన రైతులు

అనంతపురం కలెక్టరేట్: సర్వర్ సమస్యతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ అస్తవ్యస్తంగా మారింది. వరుసగా నాలుగోరోజూ సర్వర్ మొరాయించింది. శనివారం జిల్లాలోని పలు మండలాల్లో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కొనసాగింది. మధ్యాహ్నం వరకు బాగానే పనిచేసిన సర్వర్ ఒంటి గంటనుంచి మొరాయించడం మొదలుపెట్టింది. ఒకరిద్దరు రైతులకు విత్తనాలు ఇవ్వగానే సర్వర్ డౌన్ అయింది. ప్రతి 15 నిమిషాలకోసారి సర్వర్ డౌన్కావడం... ఆ తర్వాత తిరిగి మరో 15 నిమిషాలు పనిచేయడం.. మళ్లీ మొరాయించడంతో అటు సిబ్బంది, ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గంటల తరబడి క్యూలో నిల్చోలేక రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇక మహిళా రైతులు, వృద్ధుల పరిస్థితి అయితే చెప్పనలవికాదు. ప్రతిరోజూ సర్వర్ మొరాయించడం.. వచ్చిన రైతులను వెనక్కి పంపడం షరా మామూలయింది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సర్వర్ పనిచేస్తుందో

మిగతా 6లో...

ముంచుకొస్తున్న

నీటిగండం..



వర్షాకాలంలోనే నీటి కష్టాలా!

- పది రోజుల్లో సీబీఆర్ ఖాళీ?
- ధర్మవరంలో ఐదు రోజులకొకసారి తాగునీరు
- కదిరిదీ ఇదే పరిస్థితి
- పదిరోజులు దాటితే పూర్తిగా బంద్
- పల్లెల పరిస్థితి మరింత అధ్వానం
- ప్రత్యామ్నాయంపై మల్లగుల్లాలు
- భయాందోళనలు వద్దు.. పుష్కలంగా నీరందిస్తాం : ఎమ్మెల్యేలు గోనుగుంట్ల, చాంద్‌బాషా

16



అనంతపురంలోని రఘువీరా కాంప్లెక్స్ ముందు.. మలేషియాలోని సుబ్రహ్మణ్యస్వామి రూపంలో కొలువుదీరిన గణనాథుడు



సప్తగిరి సర్కిల్‌లో భక్తజన సందోహం...

పేదలకు మరింత చేరువగా

వైద్యసేవలు

- 24 గంటలూ అందించేలా ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- జిల్లాలో 12 పైలట్ సెంటర్ల గుర్తింపు
- హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలుగా మార్పు
- ప్రత్యేక ఉద్యోగుల నియామకం
- జిల్లాకు రూ.84లక్షల నిధులు

6

మేమెక్కడ

మునగాలి..?

- బొజ్జ గణపయ్యల ఆవేదన...
- ఎటు చూసినా ఎండిన కుంటలు, వాగులు
- ఒట్టిపోయిన చెరువులు
- చుక్క నీరు లేక వెక్కిరిస్తున్న హెచ్చెల్సీ
- శింగనమల చెరువే దిక్కాయె!
- నిర్వాహకులకు తప్పని ఆర్థిక కష్టాలు



నీటి చుక్కలేని హెచ్ఎల్‌సీ

6

మంత్రి కాలవకు అరుదైన అవకాశం

నేపాల్ ప్రధానికి ఘనస్వాగతం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: సమాచార, గ్రామీణగృహనిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులుకు అరుదైన అవకాశం లభించింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చిన నేపాల్ ప్రధాని షేర్ బహుదూర్ దేవ్‌బాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికే బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనకు అప్పగించారు. సీఎం ఆదేశాల మేరకు.. శనివారం శంషాబాద్ నుంచి విమానంలో హుటాహుటిన రేణిగుంటకు కాలవ బయలుదేరివెళ్లారు. రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆ జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నతో కలిసి నేపాల్ ప్రధాని షేర్ బహుదూర్ దేవ్‌బా, ఆయన కుటుంబ సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి వారితో కలిసి తిరుమలకు వెళ్లారు. తిరుమలలో శ్రీవారిని నేపాల్ ప్రధాని కుటుంబ సభ్యులు దర్శించుకునేలా తగు చర్యలు చేపట్టారు. టీటీడీ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారి జ్ఞాపికను అందజేసి నేపాల్ ప్రధానికి మంత్రి కాలవ శ్రీనివాసులు వీడ్కోలు పలికారు.



నేపాల్‌ప్రధానికి స్వాగతం పలుకుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

పలు ప్రాంతాల్లో వర్షం

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం వర్షం పడింది. ధర్మవరం, గుంతకల్లు, హిందూపురం తదితర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. శుక్రవారం గుంతకల్లులో భారీ వర్షం, అనంతపురంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. మరికొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు పడ్డాయి. కాగా, జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు పడుతుండడంతో ప్రత్యామ్నాయ విత్తన సాగులో రైతులు నిమగ్నమయ్యారు.

ఆందోళనకు దిగిన స్టాఫ్‌నర్సులు

- సహకరించలేదన్నందుకేనట..
- ప్రెస్‌మీట్ పెట్టి ఖండించాలని షరతు
- అధికారుల హామీతో విధుల్లోకి..
- రోగులకు తప్పని అవస్థలు

అనంతపురం వైద్యం: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం స్టాఫ్‌నర్సులు ఆందోళనకు దిగారు. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆస్పతి ఉన్నతాధికారుల హామీతో రెండు గంటల వ్యవధిలోనే వారు ఆందోళన విరమించారు. దీంతో అధికారులు, సిబ్బంది, రోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఐదు నెలలుగా తమకు స్టైపెండ్ చెల్లించలేదంటూ హౌస్‌సర్జన్లు (జూనియర్ డాక్టర్లు) ఈ నెల 21 నుంచి 24 వరకు సమ్మెబాట పట్టిన విషయం విదితమే. ఐదునెలలుగా తమకు స్టైపెండ్ చెల్లించకపోవడంతో పాటు స్టాఫ్ నర్సులు సహకరించకపోవడం వల్లే తాము ఆందోళనకు దిగాల్సి వచ్చిందని కొంతమంది జూనియర్ డాక్టర్లు ఆరోపించారు. ఈ విషయం పత్రికల్లో కూడా ప్రచురితమయింది. దీనికి నొచ్చుకున్న స్టాఫ్‌నర్సులు శుక్రవారం వినాయక చవితిరోజు ఒక్క సారిగా ఆందోళనకు దిగారు. క్యాజువాలిటీ వార్డు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. జూనియర్ డాక్టర్లు చేసిన ఆరోపణలు తమను ఎంతగానో బాధించాయని, తమకు కూడా రెండు నెలలుగా జీతాలు రాక పోయినా పని చేస్తున్నామని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల ఆరోపణలను ఆస్పత్రి ఉన్నతాధికారులు ప్రెస్‌మీట్ పెట్టి ఖండించేంత వరకు తాము ఆందోళన విరమించబోమని భీష్మించారు. అలాగే చేస్తామని ఉన్నతాధికారులు హామీ ఇవ్వడంతో స్టాఫ్‌నర్సులు ఆందోళన విరమించారు. కాగా, రెండు నెలల వేతనాలు జూనియర్ డాక్టర్ల ఖాతాల్లో జమ చేయడంతో 24వ తేదీ సాయంత్రమే వారు ఆందోళన విరమించిన విషయం తెలిసిందే. స్టాఫ్‌నర్సులకు ఇచ్చిన హామీ మేరకు శనివారం ఆస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్, ఆర్‌ఎంఓ విజయమ్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. అటు స్టాఫ్ నర్సులు, ఇటు జూనియర్ డాక్టర్లు, ఇతర సిబ్బంది.. అంతా సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొంతమంది వర్గ విభేదాలు సృష్టించి ఇలా నిరసనలకు దిగేలా చేశారన్నారు. పనిఒత్తిడితోనో, మరే కారణంతోనో ఎవరైనా ఒకరిద్దరు జూనియర్ వైద్యులు అలా మాట్లాడి ఉండవచ్చునన్నారు. ఇప్పటినుంచి ఆస్పత్రిలో పని చేస్తున్న ప్రతిఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ ఇలాంటి వాటికి తావివ్వరాదని సూచించారు. ఇప్పటికే జూనియర్ డాక్టర్లకు రెండు నెలల స్టైపెండ్ చెల్లించామని, మిగతా మొత్తం చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామని, అలాగే స్టాఫ్ నర్సుల వేతనాల చెల్లింపునకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఆందోళనకు దిగి రోగులను ఇబ్బందులకు గురి చేయవద్దని విజ్ఞప్తి చేశారు.



ఉపరాష్ట్రపతి వెంకయ్యను సన్మానిస్తున్న మంత్రి పరిటాల సునీత

ఉపరాష్ట్రపతిని సన్మానించిన మంత్రి పరిటాల సునీత

రామగిరి: ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛాలందజేసి మంత్రి పరిటాల సునీత ఘనంగా సత్కరించారు. అమరావతిలో వెంకయ్యనాయుడుకు ప్రభుత్వం పౌర సన్మానం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ కార్యక్రమంలో మంత్రి పరిటాల సునీత పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. పదవికి వెంకయ్యనాయుడు వన్నె తీసుకురావాలని, రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు.

పలు పోస్టుల భర్తీకి కసరత్తు..!

- మెరిట్ జాబితా సిద్ధం చేస్తున్న అధికారులు - త్వరలో కలెక్టర్ వద్దకు జాబితా

అనంతపురం వైద్యం: జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని క్షయ నివారణ కేంద్రంలో పలుపోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు త్వరలో నిరీక్షణ తప్పనుంది. ఇందులో భాగంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంటకరమణ, అడిషనల్ వైద్యాధికారి, క్షయనివారణ కేంద్రం ఇన్‌చార్జి అధికారి పద్మావతి ప్రత్యేక దృష్టి సారించి పలు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల విద్యార్హత, తదితర ధృవపత్రాల పరిశీలనలో శనివారం నిమగ్నమయ్యారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి మెరిట్ జాబితా సిద్ధం చేస్తున్నామని డీఎంహెచ్‌ఓ వెంకటరమణ పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీలో ఎలాంటి తప్పిదాలు లేకుండా..అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చూస్తామన్నారు. కాబట్టి అభ్యర్థులెవరూ దళారులు, ప్రైవేట్ వ్యక్తులను అశ్రయించి ఉద్యోగాల కోసం ఎలాంటి డబ్బులు చెల్లించరాదని స్పష్టంచేశారు. ఎవరైనా అలాంటి మాటలు చెబితే తమకు సమాచారమివ్వాలన్నారు. త్వరలో అభ్యర్థుల మెరిట్ జాబితా సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళతామని.. అక్కడి నుంచి అనుమతి రాగానే పోస్టులు భర్తీ చేస్తామన్నారు. మొత్తమ్మీద పలు మార్లు వాయిదా పడుతూ వచ్చిన ఉద్యోగాల భర్తీ అంశం.. ఈసారైనా కొలిక్కి వస్తుందనే అశాభావంతో అభ్యర్థులున్నారు.



అభ్యర్థుల ధృవపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

కసాపురంలో ఆదివారం పూజా కార్యక్రమాలు

కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో 27 ఆదివారం స్వాతీనక్షత్రం సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.





మినీ లోకం



ప్రశ్నపత్రాలు సకాలంలో అందాలి

నిబంధనల మేరకే పరీక్షలు, మూల్యాంకనం జరగాలి

త్వరలో టెన్త్ బోధించే టీచర్లతో సమావేశం : డీఈఓ లక్ష్మీనారాయణ

అనంతపురం అర్బన్: సమ్మేటివ్ ప్రశ్నపత్రాలు సకాలంలో పాఠశాలలకు అందించాలని జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) కమిటీని డీఈఓ లక్ష్మీనారాయణ ఆదేశించారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షల విధానంలో రాష్ట్ర విద్యాశాఖ అనేక నూతన సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు. అలాంటప్పుడు అన్ని పరీక్షలను నిబంధనల మేరకు పక్కాగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పరీక్షలతో పాటు మూల్యాంకనం కూడా పక్కాగా చేపట్టాల్సిన అవసరముందన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయించాలన్నారు. ఈ బాధ్యతను డీసీఈబీ సెక్రటరీ, సబ్జెక్ట్ నిపుణులు చూసుకోవాల్సిన అవసరముందన్నారు. విద్యాశాఖతో సమన్వయంతో డీసీఈబీ కమిటీ పనిచేయాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ముందస్తు ప్రణాళికతో..ఈసారి వందశాతం ఫలితాలు సాధించాలని ఆలోచిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే త్వరలో పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై పలుసూచనలు, సలహాలు ఇవ్వబోతున్నారన్నారు. కాబట్టి గత ఏడాది ఫలితాల ఆధారంగా టీచర్లను గ్రేడింగ్ చేసి జాబితా సిద్ధం చేయాలని విద్యాశాఖ డివిజన్ క్లర్క్‌లు, పరీక్షల విభాగాన్ని డీఈఓ ఆదేశించారు. డీసీఈబీ కార్యదర్శి, పెనుకొండ డిప్యూటీ డీఈఓ నాగభూషణం మాట్లాడుతూ.. ముందస్తు తేదీల ప్రకారమే సమ్మేటివ్-1 పరీక్షలు, దసరా సెలవులు కొనసాగుతాయన్నారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండదని, ఈ విషయాన్ని ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు గమనించాలన్నారు. విద్యార్థుల అసెస్‌మెంట్ సర్వే పక్కాగా నిర్వహించాలని సూచించారు. డీసీఈబీ కమిటీ సభ్యులు, జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు కుసుమాపుల్లారెడ్డి మాట్లాడుతూ...యూడైస్, చైల్డ్‌ఇన్ఫోలో కొంతమంది విద్యార్థుల పేర్లు గల్లంతయ్యాయన్నారు. దీని వల్ల ప్రైవేట్ పాఠశాలల యాజామాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని, లేదంటే ఆ విద్యార్థులు పై చదువులకు వెళ్లినప్పుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యాశాఖాధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణకు ప్రైవేట్ పాఠశాలలు పూర్తిగా సహకరిస్తాయన్నారు. సమావేశంలో అనంతపురం డివిజన్ డిప్యూటీ డీఈఓ ఉమామహేశ్వరరావు, డీసీఈబీ కమిటీ మెంబర్, కదిరి వాల్మీకి పాఠశాల కరస్పాండెంట్ నవీన్, ఇతర విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయ సమాచారం



26-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1620.28	1617.89
సామర్థ్యం (టీఎంసీలు)	58.98	52.70
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	12,969	8, 532
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	850	8, 878

విద్యాశాఖ ఏఎస్‌ఓగా శ్రీనివాసులు

ఏపీఓగా మంజునాథ్ నియామకం



శ్రీనివాసులు. ఏఎస్‌ఓ, మంజునాథ్, ఏపీఓ

అనంతపురం అర్బన్: జిల్లావిద్యాశాఖ ఏఎస్‌ఓ, ఏపీఓ పోస్టులు భర్తీ చేశారు. గతంలో ఇక్కడ ఏఎస్‌ఓగా పనిచేస్తున్న జయచంద్రనాయుడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతిపై వెళ్లారు. అయితే ఇటీవలే బదిలీల ప్రక్రియ జరగడంతో ఇప్పటివరకూ ఆయనే కొనసాగుతూవచ్చారు. ఇప్పుడు ఆ ప్రక్రియ ముగియడంతో ఆ స్థానంలో కొత్త ఏఎస్‌ఓను నియమించారు. గుంతకల్లు మండలం నాగసముద్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ టీచర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు నియమితులయ్యారు. అలాగే గతంలో ఏపీఓగా పనిచేస్తున్న గోపాలకృష్ణ పదోన్నతిపై హైస్కూల్‌కు ఎస్‌ఏ తెలుగు టీచర్‌గా వెళ్లారు. ఈ ఖాళీ పోస్టుకు రామగిరి మండలం పిచ్చిరెడ్డికొట్టాల ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీ టీచర్‌గా పనిచేస్తున్న మంజునాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు డీఈఓ ఉత్తర్వులు జారీచేశారు. అధికారికంగా శనివారం వారు బాధ్యతలు చేపట్టారు.

75వేల క్వింటాళ్ల పప్పుశనగ కేటాయింపు

★ ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరుగుతుందని అంచనా

★ మరో 25వేల క్వింటాళ్లు కావాలని ప్రతిపాదనలు

★ సబ్సిడీ ధరల ఖరారు కోసం ఎదురుచూపులు

అనంతపురం కలెక్టరేట్: జిల్లాకు ఈ సంవత్సరం 75వేల క్వింటాళ్ల పప్పుశనగ కేటాయించారు. జిల్లాలోని నల్లరేగడి భూముల్లో రబీ సీజన్‌లో పప్పుశనగ సాగు చేస్తున్న విషయం విదితమే. ఈ ఏడాది ఖరీఫ్‌లో వేరుశనగ సాగు విస్తీర్ణం తగ్గడంతో నల్లరేగడి భూముల్లో పప్పుశనగ సాగు పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇదేక్రమంలో తాజాగా జిల్లాకు 75వేల క్వింటాళ్ల పప్పుశనగ విత్తనాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాదీ జిల్లాలోని 22 మండలాల నల్లరేగడి భూముల్లో 70వేల నుంచి 80వేల హెక్టార్లలో పప్పుశనగ సాగవుతోంది. ఈ ఏడాది అంతకంటే ఎక్కువగా 1.30 లక్షల హెక్టార్ల వరకు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే జిల్లాకు అదనంగా మరో 25వేల క్వింటాళ్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపింది. అయితే ఇంకా ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించలేదు. ప్రతి ఏడాదీ అక్టోబర్ నుంచి జిల్లాలో పప్పుశనగ పంటను రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ నెలాఖరులోగా పప్పుశనగ పంపిణీ చేస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆలోగా ప్రభుత్వం సబ్సిడీ ధరలు ఖరారు చేస్తేనే పంపిణీ సకాలంలో మొదలు పెట్టేందుకు అవకాశం ఉంటుంది. లేదంటే పంపిణీ మొదలు కావడం ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. దీంతో సబ్సిడీ ధరలు ఎప్పుడు ఖరారు చేస్తారోనని వ్యవసాయ అధికారులు ఎదురుచూస్తున్నారు.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

అక్టోబర్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరావు

అనంతపురం వైద్యం: స్థానిక ప్రభుత్వ వైద్యకళాశాలలో 2017-18 విద్యాసంవత్సరానికి సంబంధించి పలు పారామెడికల్ కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. డీఎంఎల్‌టీ-10, డీఓఏ-10, డీఏఎన్ఎస్-30, డీఎంఐటీ-10, డీఈసీజీ-03, డీఆర్‌జీఏ-06, డీడీఆర్ఏ-03 సీట్లున్నాయన్నారు.. వీటన్నింటికీ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులందరూ అర్హులన్నారు. వీటిలో ఆయా కోర్సులకు సంబంధించి hh-h://dme.ap.nic.in, www.app mb.org.in గల వెబ్‌సైట్‌లో దరఖాస్తులు పొంది అక్టోబర్ 5వ తేదీలోగా వాటిని పూరించి తగిన విద్యార్హత పత్రాలతో కళాశాలలో అందజేయాలని ఆయన తెలియజేశారు. ఆయా కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో మొదటి కౌన్సెలింగ్ అక్టోబర్ 15న, రెండో కౌన్సెలింగ్ అక్టోబర్ 22న నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కాబట్టి అభ్యర్థులు ఆయా రోజుల్లో కౌన్సెలింగ్‌కు విద్యార్హత,తదితర ధృవపత్రాలతో హాజరుకావాలన్నారు.

కొనసాగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష

పర్యవేక్షించిన కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్(ఏపీ పీఎస్సీ) ఆధ్వర్యంలో గ్రూప్-1 మెయి న్స్ పరీక్ష శనివారం జరిగింది. జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌బీఎన్ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లోని పరీక్ష కేంద్రాలను కలెక్టర్ వీరపాండ్యన్ శనివారం తని ఖీ చేశారు. పరీక్ష నిర్వహణను పర్యవేక్షించా రు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ప లు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. శనివారం పరీక్షకు 688 మంది హాజరుకావాల్సి ఉండగా... 410 మంది హాజరయ్యారు. కలెక్టర్ వెంట డీఆర్ఓ మల్లీశ్వరి, ఆర్‌డీఓ మలోల, ఏపీపీఎస్సీ అధికారులు రమణ, మహబూబ్‌బాషా, సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

డీసీఈబీకి ముగ్గురు సబ్జెక్టు నిపుణుల నియామకం



సబ్జెక్టు నిపుణులుగా ఎంపికైన ఉపాధ్యాయులు వీరే

అనంతపురం అర్బన్: జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు(డీసీఈబీ)కి ముగ్గురు సబ్జెక్టు నిపుణులను నియమించారు. పరీక్షలు, మూల్యాంకనం విషయంలో రాష్ట్రవిద్యాశాఖ కొత్త సంస్కరణలు చేపట్టింది. ఈ నేపథ్యంలో వాటిని పర్యవేక్షించడం కోసం డీసీఈబీకి సబ్జెక్టు నిపుణులుగా ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించారు. ఇందుకోసం పోటీ పరీక్షలు నిర్వహించగా...అమర్‌నాథ్‌రెడ్డి(నాన్ లాంగ్వేజెస్), నాగేంద్ర(లాంగ్వేజెస్), రవీంద్ర(ప్రాథమికస్థాయి)సబ్జెక్టు నిపుణులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్రవిద్యాశాఖ నుంచి అధికారికంగా ఉత్తర్వులు వచ్చాయి. దీంతో డీఈఓ లక్ష్మీనారాయణ వారిని జాయిన్ చేసుకున్నారు. శనివారం నుంచి వారు బాధ్యతలు చేపట్టారు. ఈ ముగ్గురు ప్రశ్నపత్రాల తయా రీ, పాఠశాలలకు సరఫరా, పరీక్ష తరువాత జవాబుపత్రాల మూల్యాంకనం, పిల్లల మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం, పిల్లల సామర్థ్యాలపై సర్వే, మార్కులపై విశ్లేషణ వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిస్తారు.

బ్రహ్మసముద్రం ఇన్‌చార్జి ఏఓ సస్పెన్షన్

అనంతపురం కలెక్టరేట్: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన బ్రహ్మసముద్రం ఇన్‌చార్జి ఏఓ కిరణ్‌కుమార్‌రెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు. రైతులకు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీతోపాటు వ్యవసాయ పథకాలు అందించడంలో ఆయన విఫలం అయ్యారని కళ్యాణదుర్గం ఏడీఏ రవిశంకర్ జేడీఏకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు జేడీఏ శ్రీరామమూర్తి కలెక్టర్ అనుమతి మేరకు ఏఓను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కళ్యాణదుర్గం భూసార సంరక్షణకేంద్రంలో ఏఓగా పనిచేస్తున్న కిరణ్ కుమార్‌రెడ్డికి ఇటీవల బ్రహ్మసముద్రం మండల వ్యవసాయ అధికారిగా ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని స్థానిక ఏడీఏ ఫిర్యాదు చేయడంతో సస్పెండ్ చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నార్పల బ్రాంచి, అనంతపురము జిల్లా

స్వాధీనతా ప్రకటన

రూల్ 8 (1) మరియు (2) క్రింద (స్థిరాస్తి నిమిత్తం)

A/c. No.11673012077 (H.L)

2002 సంవత్సరము సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం క్రింద దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నార్పల బ్రాంచి, అనంతపురము జిల్లా** కు అధీకృత అధికారిగా ఉంటూ మరియు 2002వ సంవత్సరపు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్-**3** తో చదువుకోబడే సెక్షన్ **13(2)** క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఋణగ్రహీతలైన **శ్రీ గవ్వల మల్లికార్జున, తండ్రి : జి. పెద్దన్న, 1వ వార్డు, కురుబ వీధి, నార్పల, అనంతపురము జిల్లా మరియు గ్యారంటార్ : శ్రీ జి. భాస్కర్ రెడ్డి, తండ్రి : జి. తిరుపాల్ రెడ్డి, సుల్తాన్ పేట, నార్పల, అనంతపురము జిల్లా** వారికి నోటీసులో తెలియచేసిన బకాయి సొమ్ము తేది. **14.06.2017** నాటికి **Rs.2,70,057.00 (రూపాయలు రెండు లక్షల డెబ్బై వేల యాభై ఏడు మాత్రమే)** లతో పాటు అపై **15.06.2016** నుండి వడ్డీతో సహా పూర్తి మొత్తాన్ని ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి **60** రోజులలోగా చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ తేది.**16.06.2017** నాడు **డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్ము చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు సదరు చట్టంలోని రూల్స్ యొక్క రూల్-9తో చదువబడే సెక్షన్ **13(4)** క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **21.08.2017** నాడు లాంచనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకంగా ఋణ గ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి సదరు ఆస్తి విషయమై ఎవరు కూడా ఎవరితోనూ ఎలాంటి లావాదేవీలు జరుపరాదని, అట్లు కాదని జరిపిన యెడల **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నార్పల బ్రాంచి, అనంతపురము జిల్లా** వారి ఛార్జికి అనగా **Rs.2,70,057.00 (రూపాయలు రెండు లక్షల డెబ్బై వేల యాభై ఏడు మాత్రమే)** మరియు వడ్డీ ఇతర ఖర్చులతో సహా పూర్తి మొత్తాన్ని చెల్లించేందుకు బాధ్యులగుదురని ఇందు మూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తుల వివరం

అనంతపురము ఆర్.డి, ఎస్.ఆర్.డి శింగనమల, నార్పల గ్రామ పంచాయితీ ఏరియా లోని ఇంటి స్థలములు.

	Babu	Sy.No.	Extent
Item No.1:	G.D.	117/12	0.08 ½ cents out of 0.17 cents.

కొలతలు: తూర్పు-పడమర: ఉత్తరము వైపుగా 48 అడుగులు, తూర్పు-పడమర: (దక్షిణము వైపుగా) 44 అడుగులు, ఉత్తరము-దక్షిణము : 18 అడుగులు, సరిహద్దులు: తూర్పు : రస్తా, పడమర: జి. మల్లయ్య కు చెందిన ఇల్లు, ఉత్తరము: జి. మహేశ్వరకు చెందిన ఆస్తి, దక్షిణము: జి. ప్రసాద్ కు చెందిన ఆస్తి.

	Babu	Sy.No.	Extent
Item No.2:	G.D.	117/15	0.05 ½ cents out of 16 cents.

కొలతలు: తూర్పు – పడమర: 20 అడుగులు, ఉత్తరము-దక్షిణము: 58 అడుగులు, సరిహద్దులు: తూర్పు: జి. మహేశ్వరకు చెందిన ఆస్తి, పడమర: జి. ప్రసాద్ కు చెందిన ఆస్తి ఉత్తరము: రస్తా, దక్షిణము: కె. మద్దిలేటి దొడ్డి.

తేది:21.08.2017 — **సం/- అధీకృత అధికారి,**

స్థలము: అనంతపురము మెయిన్ బ్రాంచి — **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కంబదూరు: మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశార ు. శనివారం స్థానిక భీములకుంట రోడ్డు పక్కన స్థానిక సర్పంచ్ గాజుల శ్రీరాములు, వైస్ఎంపీపీ ఎర్రిస్వామి, వాల్మీకులు భూమిపూజ చేశారు. కొన్నేళ్ల నుంచి ఈ దేవాలయాన్ని నిర్మించాలన్న కల నెరవేరుతోందని వాల్మీకి నాయకులు తెలిపారు. వాల్మీకి కులస్థులు చందాలు వేసుకుని నిర్మాణానికి ముందడుగు వేస్తామన్నారు. అదేవిధంగా పంచాయతీ సర్పంచ్ తన ప్రత్యేక నిధుల నుంచి రూ.50వేలు ఆలయ నిర్మాణానికి ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

రాయదుర్గం సమాచారం

సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందజేత



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మంత్రి కాలవ

కణేకల్లు : మాల్యం గ్రామానికి చెందిన నాగరాజుగౌడ్‌కు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.6.50 లక్షల సొమ్మును మంత్రి కాలవ శ్రీనివాసులు శుక్రవారం అందజేశారు. నాగరాజు గౌడ్‌కు తీవ్ర అనారోగ్యం కారణంగా రూ.20 లక్షల మేర ఖర్చు చేసుకొనగా సీఎం సహాయ నిధి నుంచి సొమ్ము మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని రూ.6.50 లక్షల సొమ్మును వచ్చేలా కృషి చేశారు. శుక్రవారం రాయదుర్గంలోని మంత్రి స్వగృహంలో చెక్కును బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శరబనగౌడ్, చంద్రశేఖర్, మహేష్ గౌడ్, అశోక్, కిష్టప్ప పాల్గొన్నారు.

చంద్రన్న బీమా ప్రీమియం చెల్లింపు : మాల్యం గ్రామంలో 2200 మందికి చంద్రన్న బీమా ఇన్సురెన్స్ సొమ్మును సర్పంచ్ శోభ, ఎంపీటీసీ జ్యోతి రూ.32 వేలు సొంతనిధులను చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకానికి ఒకొక్కరికి రూ.15 చొప్పున గ్రామంలో అనేక మంది ప్రజలకు చెల్లించినట్లు వారు తెలిపారు. గ్రామంలో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన ఫకృద్దీన్ కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.5 వేలను టీడీపీ నాయకుడు ప్రభాకర్ అందజేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సర్దానప్ప, సీసీ రామాంజనేయులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి

రాయదుర్గంరూరల్ : మండలంలోని 74 ఉడేగోళం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు బసవరాజు (12) మృతి చెందినట్లు ఎస్ఐ మహానంది తెలిపారు. మూడు రోజుల క్రితం 74 ఉడేగోళం గ్రామ సమీపంలో టాటాఏస్, ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు. గాయపడిన బాలుడు బసవరాజు శుక్రవారం సాయంత్రం మృతి చెందాడన్నారు.

30న శిక్షణ తరగతులు

రాయదుర్గంరూరల్ : పట్టణంలోని కల్లీమఠం హైస్కూలు వెనకనున్న శారదాసన్నిధి ఆశ్రమంలో బుధవారం నుంచి లలితసహస్రనామస్తోత్రం, పారాయణంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు స్వామి అర్చనానంద ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 6.15 నుంచి 7.15 గంటల వరకు రెండు బ్యాచ్‌లుగా తరగతులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన కోరారు.

నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

కణేకల్లు : రెండవ విడత యోగా శిక్షణ తరగతులను ఆదివారం నుంచి ప్రారంభించనున్నట్లు యోగా గురూజీ శ్రీరాములు తెలిపారు. ఇప్పటికే మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని ఆదివారం నుంచి రెండో విడత శిక్షణ తరగతులను స్థానిక లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి ధ్యాన మందిరం ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతులను ఉచితంగా నిర్వహిస్తున్నామని ఔత్సాహికులు ఆదివారం నుంచి హాజరుకావాలని ఆయన కోరారు.

120 మంది రైతులకు విత్తనాల పంపిణీ

కణేకల్లు : ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కార్యక్రమంలో శనివారం 120 మంది రైతులకు అందజేసినట్లు వ్యవసాయాధికారి శ్రీనివాసులు తెలిపారు. మాల్యం, తుంబిగనూరు గ్రామానికి చెందిన రైతులకు విత్తన పంపిణీ జరుగగా అలసందలు 103 మంది రైతులకు 20.60 క్వింటాళ్లను, ఉలవలు 17 మంది రైతులకు 4.25 క్వింటాళ్లను అందజేశామన్నారు. 31వ తేదీ వరకు ఉచితంగా విత్తనాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈవో విజయ్‌కుమార్, ఎంపీహెచ్ఈవోలు పాల్గొన్నారు.

ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యం





వాహనదారులతో ప్రమాణం చేయిస్తున్న సీఐ - కంబదూరు రోడ్డులో రేడియం స్టిక్కర్ల డ్రమ్ములు

కళ్యాణదుర్గం టౌన్: ప్రమాదరహిత ప్రయాణమే సురక్షితమని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని సీఐ శివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సర్కిల్ కార్యాలయ ఆవరణంలో ఎస్ఐ శంకర్‌రెడ్డితో కలిసి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు పది సూత్రాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. గత రెండు రోజులుగా సర్కిల్ పరిధిలో నిబంధనలు అతిక్రమించిన వందలాది వాహనాలను ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం రికార్డులు పరిశీలించి డ్రైవిగ్ లైసెన్సు లేని వాహనదారులను మీసేవ కేంద్రానికి తీసుకెళ్లి ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్, రూరల్ ఎస్ఐ నబీరసూల్, ఏఎస్ఐ తులసి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: రోడ్డు భద్రతా నియమాలపై ఒట్టి అవగాహనలే కాకుండా ప్రమాదాలకు నిలయంగా మారిన పలు రోడ్డు మలుపుల వద్ద అడ్డుగా ఉన్న కంపచెట్లను పోలీసులు స్వచ్ఛందంగా తొలగించారు. శనివారం పట్టణ ఎస్ఐ శంకర్‌రెడ్డి, రూరల్ ఎస్ఐ నబీరసూల్‌లు తమ సిబ్బందితో కలిసి ప్రమాదాలు చోటుచేసుకుంటున్న మలుపుల వద్ద జేసీబీతో కంపచెట్లను తొలగించారు. మల్లాపురం బైపాస్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేస్తామన్నారు.

కంబదూరు: వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగిఉంటేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని ఎస్ఐ నరసింహుడు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేని 27ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

శెట్టూరు: మండలకేంద్రంలో చెక్‌పోస్టు వద్ద శనివారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎస్‌హెచ్ఓ రామాంజినేయులు, సిబ్బంది వెంకటేశులు, ముక్కన్నేశ్వరలు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.

చెత్తతో సంపద తయారీ అద్భుతం : డీఎల్‌పీఓ



కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కంబదూరు: మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన చెత్తతో సంపద తయారీ కేంద్రం అద్భుతమని ధర్మవరం డివిజన్ డీఎల్‌పీఓ జయరాములు స్థానిక సర్పంచ్ గాజుల శ్రీరాములును అభినందించారు. శనివారం డీఎల్‌పీఓతో పాటు ఎంపీడీఓ శివారెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి వెంకటేశులు, ఉపాధి హామీ ఏపీఓ హనుమంతరాయుడు, ఈఓపీఆర్డీ పద్మావతిలు కలిసి నిర్మాణాన్ని పరిశీలించారు. ఎక్కడా లేని విధంగా ఎంతో అందంగా నిర్మించారని, ఇదే స్ఫూర్తితో పనితీరు కూడా మెరుగుపర్చుకుని కంబదూరు పంచాయతీ ఆదర్శం కావాలని డీఎల్‌పీఓ స్థానిక అధికారులు, సర్పంచ్‌కు సూచించారు. వీటి నిర్వహణకు ఎంతమంది పంచాయతీ సిబ్బందిని అదనంగా తీసుకుంటున్నారు. పెద్ద పంచాయతీ కావడంతో దీని ఆధారంగానే ఆదాయ వనరుగా ఈ కేంద్రాన్ని మార్చుకునే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఈ ప్రాంతంలోనే వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మించుకోవాలన్నారు.

బెల్టుషాపులు లేని సమాజం ప్రగతికి సోపానం



కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం రూరల్: బెల్టుషాపులు లేని సమాజం ప్రగతికి సోపానమని, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టడానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎక్సైజ్ ఎస్ఐ ఫరూక్ అజామ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బోరంపల్లిలో బెల్టు షాపులు ఏర్పాటు చట్టవిరుద్ధమని పేర్కొంటూ అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ కల్తీ సారా, నాటుసారా నిర్మూలిద్దామని, బెల్టుషాపుల నిర్వహణపై ఎక్సైజ్ సిబ్బంది సమాచారం చేరవేసి గ్రామాభివృద్ధికి తోడ్పడేందుకు తమకు సహకరించాలని కోరారు. నాటుసారాతో ఆరోగ్యంతో పాటు జీవితాలు నాశనమవుతాయని, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ దత్తాత్రేయ, హెడ్ కానిస్టేబల్ మధుసూదన్ నాయుడు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూగేపల్లిలో వైద్య శిబిరం

బ్రహ్మసముద్రం: మండలంలోని సూగేపల్లిలో వైద్యాధికారి నాగస్వరూప ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. గ్రామంలో ఒళ్లునొప్పులు, జ్వరాలతో బాధపడుతున్న 44 మందికి వైద్య చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీచేశారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి నీటి తొట్టెలలోని నీటిని పారబోయించి, దోమల నివారణకు అబెట్ మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ప్రతాప్‌రెడ్డి, నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు లీలావతి, గాయత్రి, నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్త శాంతకుమారి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

శెట్టూరు: మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 208మంది రైతులకు 52క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీచేస్తున్న ఏఓ దిలీప్ కుమార్ తెలిపారు. అయితే వేరుశనగ పొందిన రైతులు కూడా ప్రత్యామ్నాయ విత్తనాల కోసం వస్తున్నారన్నారని, వేరుశెనగను పొందని రైతులకు మాత్రమే పంపిణీచేస్తామన్నారు. కేటాయించిన గ్రామాల వారీగా ఆయా తేదీల్లో అందజేస్తామన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్‌గా ప్రకాష్

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గ బహుజన పార్టీ కన్వీనర్‌గా చెర్లోపల్లికి చెందిన ఎస్ ప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషిచేస్తానన్నారు. బహుజనులు, అణగారిన వర్గాలు బీఎస్పీకి మద్దతు పలికి పార్టీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

మండల సమాఖ్య కమిటీ ఎంపిక

బ్రహ్మసముద్రం: జనని మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. వెలుగు కార్యాలయంలో గ్రామైక్య సంఘాల లీడర్లు, వెలుగు సిబ్బంది సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. కార్యవర్గ సభ్యుల సమయం ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా సుజాతమ్మ, కార్యదర్శిగా భాగ్యమ్మ, ట్రెజరర్ పార్వతమ్మ, ఉపాధ్యక్షులుగా ఆదెమ్మలతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం పట్ల మహిళా సంఘాల సభ్యులకు కృతజ్ఞతలు తెపారు. ఈ కార్యక్రమంలో డీఎంజీ ఎర్రిస్వామి, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

శెట్టూరు: మండల పరిధిలోని కనుకూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 120 విద్యార్థులకు విశ్రాంత అధ్యాపకులు సుందర్‌రాజన్ శనివారం ప్లేట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రామప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫిరోజ్‌ఖాన్, పాఠశాల కమిటీ చైర్మన్‌లు కిష్టప్ప, నాగరాజు, గ్రామస్తులు రంగప్ప చౌదరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు సేవా దృక్పతంతో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీచేసిన దాతను సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు.

రేపు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

శెట్టూరు: ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరుచేసే సబ్సిడీ రుణాలకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

మూడు గంటల్లోపు నిమజ్జనం చేపట్టాలి : ఎస్ఐ

కుందుర్పి: మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని మూడు గంటల్లోపే చేపట్టాలని ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని 13గ్రామాల్లో 69వినాయక విగ్రహాలు ఏర్పాటుచేశారని, మధ్యాహ్నం మూడు గంటల్లోపు వీటి నిమజ్జనాన్ని చేపట్టేవిధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. అలా చేపట్టని నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. విగ్రహాల ఊరేగింపుకు ఉపయోగించే వాహనాలకు అనుమతి ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు వస్తే ఉత్సవ కమిటీ వారే బాధ్యత తీసుకోవాలన్నారు.




కళ్యాణదుర్గంలో ఫారెస్ట్ ఆఫీసు వద్ద కొలువైన గణేషుడు - మారెంపల్లిలో శంఖు ఆకారంలో గణపయ్య




భవాని శంకర దేవాలయం, కన్యకా పరమేశ్వరీ ఆలయంలో కొలువైన బొజ్జ గణపయ్య

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా..

కళ్యాణదుర్గం రూరల్: వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలోను, గ్రామీణ ప్రాంతాల్లోను వినాయక సంకీర్తనలు మారు మోగాయి. శుక్రవారం పట్టణంలోని పలు చోట్ల కనుల పండువగా వినాయక విగ్రహాలను భక్తులు నియమనిష్టలతో ప్రతిష్ఠింపచేశారు. కోట వీధిలో అనిల్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వెంకటేశ్వర స్వామి రూపంలో, వాల్మీకీ విగ్రహం వద్ద రథసారధిగా వినాయకుడు భక్తాదులకు కనువిందు చేశాయి. ఇదే రీతిలో కోట ఆంజనేయస్వామి దేవాలయం వద్ద రాయల్ యూత్ అసోసియేషన్ వారు, బళ్లారి మిట్ట వద్ద, నీలకంఠేశ్వర స్వామి, మార్కండేయ స్వామి ఆలయం, శ్రీ కన్యకాపరమేశ్వరీ, మారెంపల్లి, విద్యానగర్, పట్టాభిరామస్వామి, బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కోటలోని భవాని శంకర దేవాలయం, శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయం, ఫారెస్టు ఆఫీసు వద్ద, విరక్తి మఠంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వినాయక విగ్రహాన్ని అభిమానులు ఏర్పాటు చేశారు. పట్టణంలోనే కాకుండా నారాయణపురం, దురదకుంట, ముద్దినాయనపల్లి, చాపిరి, గోళ్ల, బోరంపల్లి, తదితర చోట్ల పెద్దఎత్తున గ్రామస్థులు వినాయక విగ్రహాలను ప్రతిష్టించి తమ భక్తిని చాటుకున్నారు.


విద్యానగర్‌లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తాదులకు ఎమ్మెల్యే ఉన్నం తనయుల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

కంబదూరు: మండల కేంద్రంలో వినాయకచవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతిగ్రామంలోను యువకులు మండపాలను ప్రత్యేకంగా అలంకరించి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరింపచేస్తున్నారు.

కుందుర్పి: కుందుర్పితో పాటు తెనగల్లు, బెస్తరపల్లి, ఎనుములదొడ్డి, జంబుగుంపల, కదరంపల్లి, మలయనూరు, అపిలేపల్లి, కరిగానపల్లి, తూముకుంట, ఎర్రగుంట, నిజవళ్లి, మహంతపురం, బసాపురం, కెంచంపల్లి తదితర గ్రామాలలో వివిధ రూపాలలో ఉన్న వినాయకులను ప్రత్యేకంగా అలంకరించారు.

శెట్టూరు: మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాడవాడలా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంటపాల్లో భారీఎత్తున విగ్రహాలు కొలువుదీరాయి.

బ్రహ్మసముద్రం: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయకచవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనం చేసే వరకు విగ్రహాలకు పూజలు నిర్వహించి వినాయక మండపాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. నిమజ్జనం రోజు ఎలాంటి గొడవలకు తావివ్వరాదని పోలీసులు ముందస్తుగా హెచ్చరికలు జారీచేశారు. సమస్యాత్మక గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటుచేయకుండా నిషేధించారు.




రాయల్ యూత్ ఆధ్వర్యంలో



బళ్లారి మిట్ట వద్ద



విద్యానగర్‌లో...



కంబదూరులో...




శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కొలువైన గణపయ్య - కోట వీధిలో



విరక్తి మఠంలో...




కుందుర్పిలోని క్షత్రియుల కాలనీలో, భవన కార్మికుల ఆధ్వర్యంలో ..

వినాయక నిమజ్జనానికి నిబంధనలా..?

కుందుర్పి: మండలంలో కొలువుదీరిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి నిబంధనలు పెట్టడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఐదు నుంచి పది రోజుల వరకు చేపట్టాల్సిన ఉత్సవాలను మూడు రోజుల్లో నిమజ్జనం చేయాలని పోలీసులు ఆదేశాలు జారీచేశారు. జిల్లాలోని తాడిపత్రి, హిందూపురం నియోజకవర్గాలకు ఐదు నుంచి ఏడు రోజులకు అనుమతులు ఇచ్చారు. అయితే కుందుర్పి మండలానికి మూడు రోజులు మాత్రమే అనుమతి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కనీసం ఐదు రోజుల వరకు అయినా అనుమతి ఇవ్వాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే మండలంలో మూడు రోజుల వరకు మాత్రమే అనుమతులు ఇచ్చినట్లు కుందుర్పి ఎస్ఐ శ్రీనివాసులు వెల్లడించారు.

విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కళ్యాణదుర్గం టౌన్: మానవ సేవే మాదవ సేవ అంటూ తన జీవితాన్ని పేదల కోసం త్యాగం చేసిన మదర్‌థెరిస్సా ఆశయ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి సేవాభావాన్ని అలవర్చుకోవాలని జ్ఞానభారతి విద్యాసంస్థల అధినేత రమేష్‌బాబు పేర్కొన్నారు. మదర్‌థెరిస్సా 108వ జయంతి వేడుకలను స్థానిక లిటిల్‌రోజెస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు తమ ఉదారతను చాటుతూ రెండు కుటుంబాలకు రూ.4వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులను పంపిణీచేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీశైల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిత్యావసరాలను అందజేస్తున్న దృశ్యం

చంద్రన్న బీమా ఆర్థికసాయం

బ్రహ్మసముద్రం: మండలంలోని నాగిరెడ్డిపల్లికి చెందిన బోయ లక్ష్మన్న అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందడంతో చంద్రన్న బీమాలో భాగంగా తక్షణసాయం కింద రూ. 5వేలను అందజేశారు. శనివారం మృతుని కుటుంబ సభ్యులకు జడ్పీటీసీ గంగమ్మ చేతులమీదుగా రూ.5వేల ఆర్థికసాయాన్ని పంపిణీచేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాము, వెలుగు సీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎస్ కోనాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ కరేగౌడ్, పాఠశాల కమిటీ ఛైర్మన్ శేఖర్‌ల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రామాంజినేయులు, చెలిమేగౌడ్, సిద్దార్థలను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఓబులపతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడి సేవలు ఎనలేనివి

కంబదూరు: నాయీ బ్రాహ్మణ జల్లా అధ్యక్షుడిగా ఉంటూ ఎన్నో సేవలు చేసి నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి కృషిచేసిన సూర్యనారాయణ మృతిచెందడం తీరని లోటని స్థానిక నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శనివారం నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో నాయీ బ్రాహ్మణ సంఘాలను స్థాపించడంలో సూర్యనారాయణ విశేష కృషి చేశారన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు పుల్లన్న, కార్యదర్శులు కేశప్ప, నాగభూషణ, సుధ, ముత్యాలప్ప, తిమ్మప్పలు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

కళ్యాణదుర్గం రూరల్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పవంక గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 16 పంచాయతీల పరిధిలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్న జిల్లా అధికారులు ఆదేశించారన్నారు. గరుడాపురం పంచాయతీలో ఉప్పవంకలో 133వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయని, వీటిలో ఇప్పటికే పూర్తయిన వాటికి బిల్లులు బకాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి సకాలంలో నిర్మించుకోకపోతే రద్దు చేస్తామని హెచ్చరించారు. తహసీల్దార్‌తో పాటు వీఆర్ఓ యర్రిస్వామి, ఎంపీటీసీ రాయుడుతదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనిచేయడమే ధ్యేయంగా ఉపాధి హామీ సిబ్బంది కృషిచేయాలని తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంపీడీఓ శివారెడ్డిలు తెలిపారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో ధర్మవరం డివిజన్ డీఎల్‌పీఓ జయరాములు, తహసీల్దార్, ఎంపీడీఓ, ఉపాధి హామీ ఏపీఓ హనుమంతరాయుడులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

మేమెక్కడ మునగాలి..?

ఆంధ్రజ్యోతి, అనంతపురం: వినాయక చవితి పండుగ సంతోషంగా జరుపుకుంటాం సరే.. నిమజ్జనం ఎక్కడ చేయాలి? నిర్వాహకులందరినీ తొలుస్తున్న ప్రశ్న ఇది. చివరికి బొజ్జగణపయ్యకూ కరువు కష్టాలు తప్పలేదు. 'నిమజ్జనం రోజు మేమెక్కడ మునగాలి' అనే సందేహం వారినీ వెంటాడుతోంది. కరువంటే ఏమిటో గణేషుడికీ తెలిసి వచ్చేలా జిల్లాలో ప్రస్తుత పరిస్థితులు న్నాయి. జిల్లాలో అరకొర వర్షాలు పడినా.. నీటి నిల్వలు లేవు. ఎక్కడ చూసినా ఎండిన కుంటలు, వాగులే దర్శనమిస్తున్నాయి. చెరువులు ఒట్టిపోయాయి. తుంగ భద్ర ఎగువకాలువ (హెచ్చెల్సీ) మాత్రమే నిమజ్జనానికి దిక్కని అంద రూ భావించారు. చివరికి అందులోనూ చుక్కనీరు లేక వెక్కిరిస్తోంది. దీంతో బొజ్జగణపయ్యలపై కూడా కరువు ప్రభావం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కడో ఒక చోట ఉన్న అరకొర నీటిలోనే బొజ్జ గణపయ్యల నిమజ్జనానికి అధికారులు ప్రయత్నాలు ప్రారంభించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జిల్లాలో చెరువుల పరిస్థితి ఇదీ..

జిల్లాలో వర్షాభావ పరిస్థితుల మూలంగా చెరువులన్నీ ఎండిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని చెరువులకు మాత్రమే అరకొరగా నీరు చేరింది. అ నంతపురం డివిజన్‌లో 49 చెరువులుండగా కేవలం ఏడు చెరువుల్లో మా త్రమే అరకొర నీరుంది. అవి బూదగవి, డొనేకల్లు, హవళిగి, శింగనమల, కేకే అగ్రహారం, ముదిగుబ్బ, అరవకూరు చెరువులు. పెనుకొండ డివిజన్ పరిధిలో 950 చెరువులుండగా 81చెరువుల్లో మాత్రమే అరకొర నీరుంది. ధర్మవరంప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

శింగనమల చెరువే దిక్కాయె..!

జిల్లాలో వినాయక విగ్రహాలను వినాయక చవితి పండుగరోజు ప్రతిష్ఠించడం, ఆ తరువాత మూడు, ఐదు, ఏడు రోజులు.. ఇలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రోజు నిమజ్జనం చేయడం ఆనవాయితీ. గ్రామీణ ప్రాంతాల్లో మూడు రోజులకే నిమజ్జన ప్రక్రియ ముగుస్తుంది. అనంతపురం, కదిరి, ధర్మవరం, గుంతకల్లు, తాడిపత్రి పట్టణాల్లో ఐదవరోజు నిమజ్జనం చేస్తారు. హిందూపురం పట్టణంలో ఏడవ రోజు నిమజ్జనం చేస్తారు. ఆయా ప్రాంతాల్లో చిన్న చిన్న చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తుంటారు. ఇక ఇబ్బందంతా అనంతపురం నగరంలోని వినాయక విగ్రహాలకే. జిల్లాలో అత్యధికంగా జిల్లా కేంద్రంలోనే 800కుపైగా.. అందులోనూ పెద్దపెద్ద విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. వాటన్నింటినీ ఇదివరకు హెచ్చెల్సీలో నిమజ్జనం చేసేవారు. ప్రస్తుతం హెచ్చె ల్సీకి నీటిని విడుదల చేయకపోవడంతో శింగనమల చెరువే దిక్కయింది. ఆ చెరువులో కూడా నీటి నిల్వలు తక్కువగానే ఉన్నాయి. కేవలం రెండు అడుగుల లోతు మాత్రమే నీళ్లున్నాయి. దీంతో బొజ్జగణపయ్యలను నిమజ్జనం చేసి నా పూర్తిస్థాయిలో మునిగే పరిస్థితి లేదు. అయినప్పటికీ ప్రత్యామ్నాయం లేకపోవడంతో శింగనమల చెరువులోనే నిమజ్జనం చేసేందుకు పోలీసులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

నిర్వాహకులకు తప్పని ఆర్థిక కష్టాలు...

జిల్లా కేంద్రంలోని వినాయక మంటపాల నిర్వాహకులకు ఆర్థిక కష్టాలు తప్పేలా లేవు. హెచ్చెల్సీలో నీళ్లు లేనందున శింగనమల చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని పోలీస్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో సుమారు 800 వినాయక విగ్రహాలు కొలువు తీరనున్నాయి. విగ్రహాల కొనుగోలు, మంటపం ఏర్పాటు, విద్యుత్ అలంకరణ, సౌండ్ సిస్టమ్, ఇతరత్రా సొబగులకు లక్షలాది రూపాయలు ఖర్చవుతుంది. దీనికి తోడు భక్తులకు ప్రసాదం, అన్నదాన కార్యక్రమాలూ ఉండనే ఉంటాయి. ఇలా ఒక్కో మంటపం ఏర్పాటుకు రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు ఖర్చు వస్తుంది. ఇది చాలదన్నట్లు నిమజ్జనం రోజు ట్రాక్టర్ బాడుగ, డ్రమ్స్, ఇతరత్రావాటి కోసం రూ.30వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం శింగనమల చెరువులో నిమజ్జనం చేయాలని పోలీసులు నిర్ణయించడంతో నిర్వాహకులకు ఆర్థిక కష్టాలు మరింతగా పెరగనున్నాయి.

జిల్లా కేంద్రం నుంచి శింగనమల చెరువులో నిమజ్జనం చేసి... అక్కడి నుంచి గార్లదిన్నె మీదుగా తిరిగి అనంతపురం చేరుకోవాలంటే 50కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సిందే. దీంతో అదనంగా రూ.మరో రూ.10వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇదే ఆవేదన మంటపాల నిర్వాహకుల నుంచి వ్యక్తమవుతోంది. వరుణుడు కరుణించి ఉన్నా, అధికారులు ముందుగానే హెచ్చెల్సీకి నీటిని విడుదల చేయించి ఉన్నా ఇంతటి కష్టం ఉండేది కాదని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు.

పేదలకు మరింత చేరువగా వైద్యసేవలు

అనంతపురం వైద్యం: గ్రామీణ, పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో 12 సబ్ సెంటర్ల(రాష్ట్రంలో 138)ను పైలట్ సెంటర్లుగా గుర్తించి వాటిలో 24 గంటలూ సేవలందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'హెల్త్‌అండ్ వెల్‌నెస్' కేంద్రా లుగా వాటి పేరు మార్చి 24గంటలూ స్థానిక ప్రజలకు 13 రకాలైన వైద్యసేవలందించనున్నారు. వైద్యఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ గీతాప్రసాదిని రెండు రోజుల క్రితం జిల్లా పర్యటనలో భాగంగా.. జిల్లాలోని 586 సబ్‌సెంటర్లకు గాను 12 సబ్‌సెంటర్లను హెల్త్‌అండ్ వెల్‌నెస్ కేంద్రా లుగా మార్పు చేసేందుకు గుర్తించారు. శోదనపల్లి, కడవకల్లు, నక్కనదొడ్డి, అప్పేచెర్ల, ఉండబండ, దాడితోట, దంపెట్ల, కుర్లపల్లి, అంకంపల్లి, రామాపురం, అప్పిలేపల్లి, కోనాపురం సబ్ సెంటర్లను ఆమె గుర్తించి ఎంపిక చేశారు. వీటిలో ఇప్పటివరకు ఉదయం పూట మాత్రమే ఇద్దరు ఏఎన్ఎంలు, ఇద్దరు సపోర్ట్ సిబ్బంది పనిచేస్తుండే వారు. కానీ నూతనవిధానం ప్రకారం పీహెచ్‌సీల మాదిరిగానే 24గంటలూ గ్రామీణ ప్రజలకు వీటిలో కూడా ప్రాథమిక చికిత్స అందిలాని నిర్ణయించా రు. వీటికి ప్రభుత్వం రూ7లక్షలు చొప్పున రూ.84 లక్షలు మంజూరు చేసి ప్రత్యేక గది, తగిన సదుపాయాలు కల్పించనుంది. వాటిలో సోషల్ వర్కర్, లేదా బీఎస్సీ నర్సింగ్, ఆయుష్ శిక్షణ పొందిన సూపర్‌వైజర్ తదితర కేడర్‌లో గుర్తింపు పొందిన ఒక ప్రత్యేక వైద్యాధికారిని ఎన్‌హెచ్ఎం నిధులతో నియమించనున్నారు. ఏఎన్ఎంలు ఇద్దరూ క్షేత్రస్థాయిలో పర్యటించి మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు తగిన వైద్యసలహాలు, సూచనలు చేస్తూ అవసరమైతే ప్రభుత్వాస్పత్రికి తరలిస్తారు. నూతన వైద్యాధికారి మాత్రం 24గంటలూ సబ్‌సెంటర్‌కు అందుబాటులో ఉంటూ స్థానికంగా తలెత్తే వివిధ జబ్బులతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన 13రకాల జబ్బులతో వచ్చే బాధితులకు అత్యవసర చికిత్స చేస్తారు. హైరిస్క్ కేసులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి, లేదా సమీపంలోని పీహెచ్‌సీ, సీహెచ్‌సీలకు రెఫరల్ రూపంలో తరలిస్తారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించి కంటి, గైనిక్, కేన్సర్, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, డెంగీ, మలేరియా తదితర సీజనల్ వ్యా ధులకు ఈ సబ్‌సెంటర్లలో ప్రథమ చికిత్స అందించనున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా అడిషనల్ డైరెక్టర్ గీతా ప్రసాదిని జిల్లాలో గుర్తించిన 12 సబ్ సెంటర్ల వివరాలు త్వరలోనే పంపించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులను అదేశించారు. వీటిలో త్వరలోనే నిర్మాణపనులతో పాటు సంబంధిత ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు.

పేదలకు ఎంతగానో ఉపయోగకరం

ప్రభుత్వం ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం. ఈ సెంటర్లలో స్థానికంగానే 13రకాల అత్యవసర వైద్యసేవలందడం పేద ప్రజలకు వరం. పైలెట్ సబ్‌సెంటర్లుగా జిల్లాలో 12 'హెల్త్ అండ్ వెల్‌నెస్' కింద ఎంపిక కావడం సంతోషకరం. ప్రభుత్వ ఆశయాలకు ఏమాత్రం తీసిపోకుండా తగిన చర్యలు చేపట్టి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూస్తాం.

- వెంకటరమణ, డీఎంహెచ్ఓ

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: అర్జున్‌రెడ్డి
గౌరి	: ఫిదా
గాయత్రి	: వీఐపీ-2
గౌతమి	: లై
త్రివేణి	: వివేకం
తరంగిణి	: ఆనందో బ్రహ్మ
తేజస్విణి	: ఏ జెంటిల్‌మెన్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: అర్జున్‌రెడ్డి
స్వప్న	: లయన్స్ గేట్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకీ నాయక
నీలిమా	: అమీ తుమీ



సర్వర్ సతాయింపు!

(మొదటిపేజీ తరువాయి)

చేయదోననే అనుమానంతో పలు మండలాల్లో శనివారం విత్తన పంపిణీ వాయిదా వేసుకున్నారు. ఇదివరకు శనివారం కేటాయించిన గ్రామాల రైతులకు మరో తేదీ నిర్ణయించారు. అనంతపురం మండలంలో ప్రత్యామ్నాయ విత్తనపంపిణీ పూ ర్తి చేశారు. మిగిలిన 59 మండలాలకు గాను కేవలం 30 మండలాల్లోనే పం పిణీ కొనసాగింది. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 11 మండలాల్లో ప్రత్యామ్నా య విత్తన పంపిణీ మొదలు పెట్టనే లేదు. మడకశిర డివిజన్‌లోని ఐదు మండలాలతోపాటు యల్లనూరు, యాడికి, ధర్మవరం, పుట్లూరు, అమడగూ రు, ఎన్‌పీకుంట ప్రాంతాల్లో విత్తన పంపిణీ ప్రారంభానికి నోచుకోలేదు. ఆయా మండలాల్లో తగినంత విత్తనాలు స్టాక్ లేకపోవడం వల్లే ప్రారంభించలేదని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. అరకొర విత్తనాలతో ఏదో రకంగా నెట్టుకొస్తున్న అధికారులకు సర్వర్ సమస్య గుదిబండగా మారింది. జిల్లాకు ఈ ఏడాది 1.12 లక్షల క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు కేవలం 27వేల క్వింటాళ్లే జిల్లాకు సరఫరా చేశారు. వీటిలో శనివారం 1787 మంది రైతులకు 269.95 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 13,986 మంది రైతులకు 2,493.11 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేశారు. సర్వర్ సమస్యతో విత్తన పంపిణీ ముందుకు సాగడం లేదని, అందుకే విత్తనాలు ఎన్ని తెప్పించాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఏపీసీడ్స్ అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు ఏపీసీడ్స్‌కు సరైన సమాచారం అందించి జిల్లాలోని రైతులకు అవసరమైన విత్తనాలు తెప్పించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలున్నాయి. కాగా, సర్వర్ సమస్యపై కలెక్టర్ వీరపాండ్యన్ రాష్ట్రస్థాయి వ్యవసాయ అధికారులతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడిన తర్వాత కొంత సమయం బాగానే పనిచేసిన సర్వర్ తరువాత యథావిధిగా మొరాయించడం గమనార్హం. సర్వర్ సమస్యను పరిష్కరిస్తేనే సకాలంలో రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందే పరిస్థితి ఉంటుంది. లేదంటే మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంటుందని ఆ శాఖ అధికారులే అభిప్రాయపడుతున్నారు. దీనిపై పాలకులు, జిల్లా యంత్రాంగం మరింత శ్రద్ధ చూపి సకాలంలో రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

రైతులు అడిగినన్ని ప్రత్యామ్నాయ విత్తనాలూ ఇస్తాం


బుక్కరాయసముద్రం: రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారడిగినన్ని విత్తనాలూ పంపిణీ చేస్తామని కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. బుక్కరాయసముద్రంలోని ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ కేం ద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ విత్తనాలు ఎలా ఇస్తున్నారు..? వచ్చినన్నీ ఇస్తున్నారా? లేదా..? ఒక్కో రైతుకు ఎన్నేసి కేజీలు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్వర్ సమస్య వల్ల చాలా సమయం పడుతోందని పలువురు రైతులు కలెక్టర్‌కు వివరించారు. రైతులకు ఎందుకు తక్కువ విత్తనాలిస్తున్నారని, వారడిగినన్నీ ఇవ్వాలని ఏఓ చిన్నమ్మ, జేడీఏ శ్రీరామమూర్తిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఏఓ కార్యాలయంలోకి వెళ్లి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎంతమంది రైతులకు ఇచ్చారు?, ఇప్పటివరకూ ఎన్ని పంపిణీ చేశారనే వివరాలు సక్రమంగా లేవన్నారు. బయట నోటీస్‌బోర్డులో స్టాక్ వివరాలు ఎందుకు రాయలేదని ఎంపీఏఈఓలను ప్రశ్నించారు. ఏఓ కార్యాలయం ఇరుకుగా ఉండడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారని కలెక్టర్ పేర్కొనగా.. గోడౌన్ నిర్మాణపనులు జరుగుతున్నందున వేరే భవనాలు ఖాళీగా లేక ఇక్కడే పంపిణీ చేస్తున్నామని ఏఓ చిన్నమ్మ సమాధానం ఇచ్చారు. సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు ఇబ్బందిలేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణయ్య, ఎంపీడీఓ ప్రదీప్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇక పేరు బదలాయింపులూ ఆన్‌లైన్‌లోనే..

అనంతపురం టౌన్: రవాణాశాఖ అధ్యాయంలో మరో మార్పు చోటు చేసుకుంది. ఇప్పటికే కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకు డీలర్ వద్దనే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునేలా వెసులుబాటు కల్పించిన ఆ శాఖ శనివారం నుంచి వాహన యజమాని పేరు బదలాయింపులు కూ డా ఆన్‌లైన్‌లోనే చేసుకునేలా అవకాశం కల్పించింది. గతంలో వాహన యజమాని పేరు బదలాయింపుకోసం ఆర్టీఓ కార్యాలయానికే వచ్చేవారు. తాజాగా శాఖలోని కార్యకలాపాలన్నింటినీ ఆన్‌లైన్ చేయడంలో భాగంగా శనివారం అనంతపురం, హిందూపురం రవాణా కార్యాలయాల్లో ఇన్‌చార్జి ఆర్టీఓ మల్లికార్జున నేతృత్వంలో ఆన్‌లైన్‌లో పేర్ల బదలాయింపులను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా తొలిరోజు 7 నాన్‌ట్రాన్స్‌పోర్ట్ వా హనాలకు టీఓ(ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్షిప్)లను విజయవంతంగా చేసినట్లు ఆ శాఖ సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ ఇక్బాల్, శాంతకుమారి, జ్యోతి, ప్రశాంతి, డీబీఐలు, సి బ్బంది పాల్గొన్నారు.

ఐసీడబ్ల్యూఏలో 36వ ర్యాంకు సాధించిన ధర్మవరం విద్యార్థి



ధర్మవరం: పట్టణంలోని గీతానగర్‌కు చెందిన వెంకటాచలమయ్య కుమారుడు కాటా నారాయణస్వామి ఐసీడబ్ల్యూఏ(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్&వర్క్స్ అకౌంట్స్)లో జాతీయస్థాయిలో 36వ ర్యాంకు సాధించారు. ఈనెల 23న విడుదలైన ఈ ఫలితాల్లో 36వ ర్యాంకు సాధించిన ఘనత నారాయణస్వామికి దక్కింది. ఐసీడబ్ల్యూఏలో మూడు స్టేజిలు ఉంటాయన్నారు. వీటన్నింటిలోనూ ప్రతిభ చాటి 36వ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, మిత్రులు అభినందనలు తెలిపారు.




సీజ్ చేసిన వాహనాలు, కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ, సీఐ

తనిఖీల్లో 60 ద్విచక్ర వాహనాల సీజ్

బుక్కరాయసముద్రం :స్థానికంగా శనివారం అనంతపురం డీఎస్పీ మల్లిఖార్జునవర్మ అధ్వర్యంలో ఆకస్మికంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతపురం-తాడిపత్రి రహదారిలో వెళ్లే పలు వాహనాలను డీఎస్పీతో పాటు ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు రికార్డులు, లైసెన్సు లేని వాహనాలను సీజ్ చేసి ఆర్టీఓ కార్యాలయానికి వంపుతున్నట్లు తెలిపారు. ఒకే రోజు 60 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే జరిమానాతో పాటు కేసు నమోదు చేస్తామని డీఎస్పీ తెలిపారు. కార్లు నడిపే వారు లైసెన్స్‌తో పాటు సీటుబెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారిని కౌన్సెలింగ్ ఇచ్చారు. లైసెన్స్ లేని వారికి పోలీసులే స్వయంగా ఎల్ఎల్ఆర్, లైసెన్స్‌కు దరఖాస్తు చేయించారు.

డెంగీ లక్షణాలతో చిన్నారి మృతి

రాయదుర్గం రూరల్ : మండలంలోని 74 ఉడేగోళం గ్రామానికి చెందిన నింగప్ప, రత్నమ్మల కుమార్తె త్రిష (7) డెంగీ లక్షణాలతో శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారం రోజులుగా జ్వరం రావడంతో కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆస్పత్రిలో చికిత్స చేయించినట్లు తెలిపారు. అనంతరం బత్తలపల్లికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వృద్ధురాలు...

గుంతకల్లు టౌన్: స్థానిక రైల్వేస్టేషన్‌లోని రెండవ నెంబర్ ప్లాట్‌ఫారంలో శుక్రవారం 75 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందినట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు. వృద్ధురాలు రైల్వే స్టేషన్‌లో యాచిస్తుండేదన్నారు. అనారోగ్యంతో మృతి చెంది ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

తాడిపత్రి రూరల్ : మండలంలోని బోడాయిపల్లి సమీపంలోని తోటలో శ్రీకాకుళం జిల్లా మెలియపుట్టి మండలం హంస గ్రామానికి చెందిన నక్కా సంజీవరావు ఉరి వేసుకున్నట్లు శనివారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాలివి. సంఘటనా స్థలంలో ఆధార్, ఏటీఎం, ఐడీ కార్డు, మొబైల్‌ను గుర్తించారు. వీటి ఆధారంగా మృతుడి ఆచూకీ లభ్యమైంది. కుటుంబీకులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు.

బేతాపల్లిలో మరో వృద్ధురాలు...

గుత్తి రూరల్: మండలంలోని బేతాపల్లికి చెందిన వృద్ధురాలు రామలక్ష్మమ్మ(60) విషద్రావకం తాగి శనివారం ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు, పోలీసులు తెలిపారు. కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయలో ఈ అఘాయిత్యానికి పాల్పడింది. బాధితురాలిని కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెర్లోపల్లిలో యువకుడు...

శెట్టూరు : మండలంలోని చెర్లోపల్లికి చెందిన యువకుడు హనుమంతరాయుడు (30) కడుపునొప్పి తాళలేక శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలివి. కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఉరి వేసుకున్నాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కుళ్లాయప్ప తెలిపారు.

విద్యుత్ తీగల ఏర్పాటుపై ఘర్షణ

భార్యాభర్తలపై కొడవళ్లతో దాడి - భర్త మృతి



రామేశ్వరయ్య (ఫైల్ ఫొటో)

యల్లనూరు : పొలానికి విద్యుత్ తీగలు ఏర్పాటు చేసే విషయంలో ఇద్దరు రైతుల మధ్య ఏర్పడ్డ ఘర్షణ హత్యకు దారితీసింది.ఈ సంఘటనలో మండలంలోని దుగ్గుపల్లికి చెందిన రామేశ్వరయ్య(55) మృతి చెందాడు. భార్య సులోచన(50) తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతోంది. దుగ్గుపల్లికి చెందిన రామేశ్వయ్య, కల్లూరు గ్రామానికి చెందిన శివరామిరెడ్డి మధ్య పొలం వద్ద విద్యుత్ తీగలు ఏర్పాటుపై గతం నుంచి తగాదా జరుగుతోంది. ఈ విషయంలో శుక్రవారం ఉదయం ఇద్దరు మరోసారి గొడవపడ్డారు. సాయంత్రం రామేశ్వరయ్య తోట వద్ద ఇంటిలో ఉండగా శివరామిరెడ్డి, మరో ఐదుగురు కలిసి కొడవళ్లతో దాడిచేశారు. దాడిలో రామేశ్వరయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. భర్తపై దాడి జరుగుతుండడంతో భార్య సులోచన అడ్డుపడింది. దీంతో ఆమె తలకు, చేతికి గాయాలయ్యాయి. బంధువులు క్షతగాత్రులను తాడిపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. రామేశ్వరయ్యను అక్కడి నుంచి కర్నూలుకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతిచెందాడు. సులోచనమ్మ ఫిర్యాదు మేరకు శివరామిరెడ్డితో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. హత్య నేపథ్యంలో కల్లూరు గ్రామంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

విషాదం నింపిన గణేష్ ఉత్సవం

- మండపం వద్ద విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి - కందుకూరులో ఘటన
- ఒక్కగానొక్క కొడుకు మృతితో కన్నీరుమున్నీరు




విద్యార్థి నిఖిల్ మృతదేహం, రోదిస్తున్న తల్లి

ఆంధ్రజ్యోతి,అనంతపురం : వినాయక చవితి వేడుకలు ఆ కుటుంబంలో విషాదాన్ని నింపాయి. అల్లారుముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కుమారుడు అర్ధంతరంగా తనువు చాలించడంతో కన్నీరుమున్నీరయ్యారు. ఈ సంఘటన అనంతపురం రూరల్ మండలం కందుకూరులో శనివారం రాత్రి జరిగింది. గణేష్ ఉత్సవాల్లో భాగంగా కందుకూరు మెయిన్ రోడ్డులోని వాల్మీకి విగ్రహం వద్ద మంటపాన్ని ఏర్పాటుచేసి గణనాథున్ని కొలువుదీర్చారు. అదే గ్రామానికి చెందిన తలారి నారాయణస్వామి, శాంతమ్మల ఏకైక కుమారుడు నిఖిల్ (13) ఉత్సవాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. బాలుడు స్థానికంగా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. తోటి స్నేహితులతో కలసి సాయంత్రం 6 గంటల సమయంలో వినాయక మంటపానికి చేరుకున్నాడు. అప్పటికే మంటపం వద్ద పాటలు పెట్టారు. పిల్లలంతా ఉత్సాహంగా కేకలు వేస్తూ డ్యాన్స్‌లు చేయసాగారు. వారితో నిఖిల్ చేరిపోయి డ్యాన్స్ చేయసాగాడు. ఈ క్రమంలోనే మంటపానికి విద్యుద్దీపకాంతుల కోసం ఏర్పాటు చేసిన అర్త్ వైర్‌ను తొక్కాడు. దీంతో విద్యుత్ షాక్‌కు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఈ హఠాత్ పరిణామానికి అక్కడున్నవారందరూ నిర్ఘాంతపోయారు. విద్యుత్ షాక్ కావడంతో బాలుడి వద్దకు ఎవరూ వెళ్లలేకపోయారు. స్థానికంగా ఉన్న గ్రామస్థులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కిందపడిపోయిన నిఖిల్‌ను లేపేందుకు ప్రయత్నించారు. బాలుడిలో ఎలాంటి స్పందన లేకపోవడంతో వెంటనే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదిలా ఉండగా సంఘటన తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ప్రభుత్వాసుపత్రికి చేరుకుని గుండెలవిసేలా రోదించారు. నిఖిల్ మృతితో పండుగ వేళ కందుకూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. గణేష్ మంటపాల నిర్వాహకులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు పదే పదే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఈ సంఘటన చోటుచేసుకోవడం విచారకరం. బాలుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.ఇటుకలపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాలు.. ముగ్గురి మృతి




సందీప్ కుమార్, ప్రతాప్ మృతదేహాలు

మడకశిర టౌన్: స్థానిక వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సందీప్ కుమార్(18) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలివి. 108 వాహనంలో పైలెట్‌గా పనిచేస్తున్న ప్రకాష్ కుమారుడు సందీప్ కుమార్ పాలిటెక్నిక్ కళాశాలలో వినాయక చవితి వేడుకల్లో స్నేహితులతో కలిసి పాల్గొన్నాడు. అనంతరం ద్విచక్ర వాహనంలో ఇంటికి బయలుదేరాడు. కళాశాల సమీపంలోనే పావగడ నుంచి తుమకూరుకు వెళ్తున్న కేఎస్ ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకుంది. తీవ్రంగా గాయపడిన సందీప్‌ను మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చెల్లెలు బ్లెస్సి అన్న చనిపోయాడన్న బాధను తట్టుకోలేకపోయింది. ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను ఆసుపత్రికి తరలించారు. బ్లెస్సి మడకశిర అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. కాసేపటి వరకు తమతో ఉల్లాసంగా గడిపిన స్నేహితుడు మృతి చెందాడన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కొట్లపల్లిలో మరో యువకుడు

పుట్టపర్తి రూరల్: మండలంలోని కొట్లపల్లి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి గ్రామానికి చెందిన యువకుడు ప్రతాప్(25) శుక్రవారం మృతి చెందాడు. ప్రతాప్ పనిమీద బుగ్గపల్లికి బయలుదేరాడు. కొట్లపల్లి దాటగానే మలుపు వద్ద వాహనం అదుపుతప్పి బండరాయిని ఢీకొన్నాడు. ప్రమాదంలో ప్రతాప్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వినాయక చవితి రోజే కొడుకును పోగొట్టుకున్న తల్లిదండ్రుల ఆక్రందనలు కలచివేశాయి. పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. శవాన్ని పెనుకొండ ఆస్పత్రికి తరలించారు.

రైలు ఢీకొని వృద్ధుడు

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని పైతోట సమీపంలో శుక్రవారం సాయంత్రం రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడికి దాదాపు 80 సంవత్సరాల వయసు ఉంటుందన్నారు. తెల్ల పంచె, తెల్ల చొక్కాతో పాటు చేతి కర్ర ఉన్నట్లు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బూదేడులో ఘర్షణ - మహిళపై వేట కొడవలితో దాడి



దాడిలో గాయపడిన ఈశ్వరమ్మ

గార్లదిన్నె: స్థల వివాదంలో ఓ మహిళపై వేటకొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండలంలోని బూదేడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలివి. గ్రామంలో నాగేంద్ర, వెంకటేసు ఇద్దరూ గత కొంతకాలంగా తరుచూ గొడవపడుతుండేవారు. అందులో భాగంగానే శుక్రవారం నాగేంద్ర కుమారుడు సంగప్ప, వెంకటేసు గొడవపడ్డారు. ఇద్దరి మధ్య మాటామటా పెరిగి ఘర్షణకు దారితీసింది. వెంకటేసు కోడలు ఈశ్వరమ్మ విడిపించేందుకు వెళ్లింది. అయితే నాగేంద్ర భార్య నాగేశ్వరమ్మ, కుమారుడు సంగప్ప వేటకొడవలితో ఈశ్వరమ్మపై దాడి చేశారు. సంఘటనలో ఈశ్వరమ్మ మెడపై తీవ్రంగా గాయపరిచాడు. వెంకటేసులుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనం ద్వారా అనంతపురం ప్రభుత్వ ఆసుత్రికి తరలించారు. ఎస్ఐ ప్రదీప్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఘర్షణకు కారణాలపై విచారణ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నాగేశ్వరమ్మ, కుమారుడు సంగప్పపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కుమారుడి చెంతకు జీవచ్ఛవంలా మారిన తల్లి

- చేరదీసిన ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు
- 27 రోజులుగా ఆస్పత్రిలో వృద్ధురాలికి చికిత్స
- కర్నూలు జిల్లాలో కుటుంబికులను గుర్తించి అప్పగింత



కుటుంబ సభ్యులతో వివరాలు ఆరా తీస్తున్న స్టాఫ్‌నర్సు, పోలీసులు

అనంతపురం వైద్యం : అందరూ ఉన్నా... ఊరు కాని ఊళ్లో అనాథగా జీవచ్ఛవంలా పడి ఉన్న ఓ వృద్ధురాలిని స్థానిక పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది చేరదీశారు. వైద్యమందించి ఆమెను శనివారం కుటుంబీకులకు అప్పగించారు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాలివి. కర్నూలు జిల్లా సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన చెందిన వృద్ధురాలు ఓబుళమ్మ ఇటీవల కుటుంబీకులు తమ బంధువుల పెళ్లి పనుల్లో ఉండగా తప్పిపోయింది. ఈ నేపథ్యంలో అనాథగా ఎన్నో ఒడిదుడుకులు, అవస్థలు పడి అనంతపురం చేరుకుంది. అనారోగ్యంతో జీవచ్ఛవంలా మారింది. 108 సిబ్బంది ఆమెను గత నెల 30వ తేదీన వైద్య చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. వైద్యులు అడ్మిట్ చేసుకుని సర్జికల్ వార్డుల్లో చికిత్స అందిస్తున్నారు. ఆమె గురించి వివరాలు అడిగితే ఎలాంటి సమాధానం చెప్ప లేదు. వృద్ధురాలి వద్ద ఉన్న ఆధార్ కార్డు వివరాలు నమోదు చేసుకున్నారు. బంధువులు ఎవరూ రాకపోవడం, వృద్ధురాలు వివరాలు సక్రమంగా చెప్పకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది విషయాన్ని సూపరింటెండెంట్ జగన్నాథ్, ఆర్ఎంఓ లలిత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు అవుట్‌పోస్ట్ పోలీసులు త్రిలోక్‌నాథ్, రాము, హోంగార్డు మల్లికార్జునకు సమస్యను వివరించారు. ఆధార్ కార్డు ఆధారంగా అవుట్ పోస్ట్ పోలీసులు ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా సంజామల పోలీస్‌స్టేషన్‌కు సమాచారం చేరవేశారు. ఆక్కడి పోలీసులు సంబంధిత గ్రామంలోకి వెళ్లి విచారించారు. కుమారుడు శ్రీనివాసులు ఉన్నట్లు గుర్తించారు. తల్లి విషయం చెప్పగానే గుర్తించారు.బంధువుల పెళ్లి పనుల్లో ఉండగా తప్పిపోయిందని వివరించారు. దీంతో ఈనెల 24న అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రికి కుమారుడు శ్రీనివాసులు, బంధువులు వచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్, డిప్యూటీ ఆర్ఎంఓ విజయమ్మ చర్చించారు. వృద్ధురాలి వద్ద ఉన్న రూ.4500 నగదును వారికి అప్పగించారు. తల్లిని ఇలా వదిలేస్తే ఎలా అంటూ మందలించారు. ఇక నుంచి తల్లిని జాగ్రత్తగా చూసుకోవాలని కుమారుడు, బంధువులకు కౌన్సెలింగ్ ఇచి వృద్ధురాలిని అప్పగించారు. ఆసుపత్రి సిబ్బంది, అవుట్‌పోస్టు పోలీసులు బాధ్యతాయుతంగా... ఓ తల్లి బాధను అర్థం చేసుకుని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడంతో పలువురు అభినందించారు. కుటుంబసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి కేసులను ఛేదించి కుటుంబసభ్యుల చెంతకు చేర్చామని పోలీసులు, ఆసుపత్రి అధికారులు తెలిపారు.

గణనాథా.. శరణు.. శరణు..

జిల్లా వ్యాప్తంగా గణనాథుడి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మంటపాల్లో వివిధ రూపాల్లో బొజ్జ గణపయ్యలను కొలువుదీర్చి ఆరాదించారు. అనంతపురం నగరంలో ఏ వీధి చూసినా వినాయక సందడి కోలాహలంగా మారింది. శనివారం భక్తులు స్వామివారి దర్శనానికి క్యూకట్టారు. ఉండ్రాళ్లయ్య రూపాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.

అనంతపురం వైద్యం



అనంతపురం సప్తగిరి సర్కిల్ వినాయకచౌక్‌లో గంగా గౌరీ కథ తెలిపే విగ్రహాలు



నాయక్‌నగర్‌లో బటర్‌పై వినాయకుడు



పహిల్వాన్ సూరి కాలనీలో చెట్టు రూపంలో...



రాజ్ టవర్స్ వద్ద పంచముఖ ఆంజనేయస్వామిపై త్రిముఖ గణపతి



గుంతకల్లులో కమ్మ సేవాసంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు



పాతవూరి అమ్మవారిశాలలో భక్తులను దీవించే గణపతి...



మహాత్మాగాంధీ కాలనీలో ఉయ్యాలపై



2వ రోడ్డు ఓవర్‌బ్రిడ్జి వద్ద యాంగ్రీబర్డ్స్ రూపంలో



కోర్టు రోడ్డులో శివలింగంలో...



బోయవీధి పెద్దమ్మగుడి వద్ద నెమలిపై... 2వ రోడ్డు 7వ క్రాస్‌లో మూషికంపై... వడ్డేవీధిలో కొలువుదీరిన కృష్ణుల నడుమ భారీ వినాయకుడు



శ్రీనివాసనగర్‌లో.. శంకు రూపంలో



మైత్రీ ఆస్పత్రి వద్ద.. హరిదాస రూపంలో



తారకరామ కొట్టాలలో అరచేతిలో...



గౌసుల్‌వారి వీధిలో ఆంజనేయస్వామి రూపంలో



రాణీనగర్ రామాలయం వద్ద... అధర్మంపై యుద్ధం చేస్తూ...



సప్తగిరి సర్కిల్లో విద్యుత్ వెలుగులు



అంబారపువీధిలో అయ్యప్పస్వామి రూపంలో



రెవెన్యూకాలనీలో కృష్ణరథంపై..




మారుతీనగర్ 80 అడుగుల రోడ్డులో ఏనుగుతొండంపై...



3వ రోడ్డు వడ్డే వీధిలో ముఖ ద్వారం







ఉమానగర్‌యూత్ ఆధ్వర్యంలో..



విద్యుత్ నగర్‌లో ఏర్పాటుచేసిన సిట్ అండ్ స్టాండ్ వినాయకుడు

ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి నివాసం వద్ద బాహుబలి రూపంలో





1వ రోడ్డు గాయ్రతీచౌక్‌లో కొలువుదీరిన తులసీదేవి వృత్తాంతం తెలిపే విగ్రహాలు...

సప్తగిరి సర్కిల్లో ఉత్సవమూర్తి



శాంతి థియేటర్‌లో... శివ రూపంలో...




కొవ్వూర్‌నగర్ విద్యారణ్య స్కూలు వద్ద పైనాపిల్స్‌తో...



నవోదయ కాలనీ వెంకటేశ్వరుని రూపంలో



సున్నపుగేరి రాముడి దేవాలయం వద్ద..



3వ రోడ్డు వడ్డే వీధిలో విద్యుత్ వెలుగులు




3వ రోడ్డులో మార్స్ గ్రహంలో...



1వ రోడ్డు శివాలయం వద్ద.. బోరుబావి గురించి తెలుపుతూ..



అరవింద్‌నగర్‌లో శ్రీగంధం చెక్కలతో వినాయక విగ్రహం



కొత్తూరు అమ్మవారిశాలలో..



రిలయన్స్ మార్ట్‌లో గణనాథుడు



ఆర్‌ఎఫ్ రోడ్డు వెంకటేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా... జీఎస్‌టీ గణపతి...



కమలా నగర్ రాజు స్టిక్కర్‌లైన్ రోడ్డు వద్ద...



ఉమానగర్‌లో ఏనుగుతొండంపై...



3వ రోడ్డు ఎంట్రెన్స్‌లో బాహుబలి వినాయకుడు...

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్ర వేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.



లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీ ప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 ̥ 244 సెం.మీ)

పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE




B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) x = y or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1-\frac{10}{100}\right)^3 - 1000\left(1+\frac{10}{100}\right)^2 - 1000\left(1+\frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10+25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156+175+20a} \times b - 37440$
and $\frac{175}{156+175+20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32+1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x-4) - 3(x-4) = 0$
$\Rightarrow (2x-3)(x-4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y-1) - 3(2y-1) = 0$
$\Rightarrow (2y-3)(2y-1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151

ఎస్ 5 గ్రేడ్ పోస్టులు

ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి

జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి

జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు

అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్

అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి

వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

తెలుగు తేజానికి ఘన స్వాగతం



ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...

వినాయక నిమజ్జనానికి సహకరించండి


రాయదుర్గంటౌన్ : వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా ఉత్సవ కమిటీల నిర్వాహకులు సహకరించాలని సీఐ చలపతిరావు కోరారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలోని సమావేశ భవనంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణ, తహసీల్దార్ నాగరాజు, ఎస్ఐ మహానంది, సీఐ చలపతిరావులు పాల్గొన్నారు. ప్రమాదరహిత వినాయక నిమజ్జనానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా 5వ రోజు ఉదయం 10 గంటల నుంచే నిమజ్జనానికి విగ్రహాలను తరలించాలని కోరారు. ప్రతి వినాయక ఉత్సవ కమిటీకి నెంబర్లు కేటాయిస్తామన్నారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదివారం బళ్లారిలో ఉంటారు. తుంగభద్ర జలాశయాన్ని సందర్శించి బోర్డు అధికారులతో చర్చిస్తారు.



రాయదుర్గం : **మధు :** వివేకం
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్వీ సినిమాక్స్ : లై
కణేకల్లు – **శ్రీ చిక్కణ్ణేశ్వర :** ఫిదా
ఉద్దేహాళ్ : **తాజ్ :** జయ జానకి నాయక

మాంసం ధరలు

మాంసం (కిలో) : రూ. 340, **చికెన్ (కిలో) :** రూ. 150, **చేపలు (కిలో):** రూ. 150, **కోడిగ్రుడ్లు(100) :** రూ. 370

ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

డీ హీరేహాళ్ : మండలంలోని మురడీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం, పన్నీరాభిషేకం తదితర పూజలు చేశారు. అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఆకు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయుడు, లక్ష్మీనరసింహస్వామి

రాయదుర్గంరూరల్‌లో : మండలంలోని మల్లాపురం లక్ష్మీనరసింహస్వామి, వడ్రవన్నూరు గ్రామ సమీపంలో వెలసిన అపులాపురం ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో ఉదయాన్నే స్వామివారికి గంగపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకు పూజలు, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆయా ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయండి

రాయదుర్గంరూరల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన హనుమంతు (32) బంధువులు శుక్రవారం మధ్యాహ్నం మృతదేహాన్ని ఉంచి నిరసన వ్యక్తం చేశారు. కోతిగుట్ట వద్ద ఉంటున్న టాటాఏస్ యజమాని ప్రసాద్ ఇంటి ముందు మృతుడి బంధువులు వంద మంది మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని భీష్మించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హనుమంతు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ద్విచక్రవాహనాన్ని టాటాఏస్ ఢీకొనడంతోనే మృతి చెందినట్లు వారు ఆరోపించారు. విషయం తెలుసుకున్న సీఐ చలపతిరావు, ఎస్ఐ మహానంది సంఘటనా స్థలానికి వచ్చి మృతుడి బంధువులను సముదాయించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగివెళ్లారు.



ఇంటి ముందు శవంతో ధర్నా చేస్తున్న బంధువులు

గ్రంథాలయ చైర్మన్‌ను నియమించండి

రాయదుర్గంటౌన్ : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని రాష్ట్ర రచయితల సంఘం కార్యదర్శి కెరె జగదీష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా రాష్ట్ర గ్రంథాలయాలలో రచయితల నుంచి పుస్తకాలు కొనుగోలు చేసే ప్రక్రియ ఆగిపోయిందన్నారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి రచయితలు తమ రచనలు సొంత ఖర్చులతో ప్రచురించుకునే పుస్తకాలు ప్రజలకు చేరువ కాలేక వృధాగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి చైర్మన్‌ను నియమించాలన్నారు.



కణేకల్లులో కొలువుదీరిన గణపయ్యలు, ఉడేగోళం, ఉంతకల్లు, రాయదుర్గం పట్టణంలో ఏర్పాటుచేసిన వినాయకుడు, పూజలు చేస్తున్న భక్తులు

కొలువుదీరిన గణనాథులు

రాయదుర్గంటౌన్ : వినాయక చవితి వేడుకలను శుక్రవారం పట్టణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రజలు వినాయకునికి పూజలు నిర్వహించారు. వినాయకునికి ఇష్టమైన కుడాలు చేసి స్వామికి నైవేద్యం సమర్పించారు. పట్టణంలోని వివిధ ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీధుల్లో వినాయకుని ప్రతిమలను ప్రతిష్ఠించారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. వినాయక సర్కిల్, గంగమ్మ బావి, లక్ష్మీబజార్, నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, మార్కేండేయ స్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల సమీపంలో తదితర ప్రాంతాల్లో వందకుపైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. వినాయక సర్కిల్‌లో ప్రతిష్టించే వినాయక విగ్రహాన్ని దశభుజగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రతిష్టించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం రససిద్ధి వినాయక భక్త మండలి అధ్యక్షుడు దబ్బడి మల్లికార్జున ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎమ్మెల్సీ గుణపాటి దీపక్‌రెడ్డికొలువుదీరిన వినాయకులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : మండలంలోని ఉడేగోళం, కెంచానపల్లి, బీఎన్‌హళ్లి, టీ వీరాపురం, కొంతానపల్లి, రాయంపల్లి, తదితర గ్రామాల్లో వివిధ ఆకృతుల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో వారి వారి ఇళ్లల్లో ప్రత్యేకంగా గణనాథులను ప్రతిష్ఠించి పూజలు చేశారు.

కణేకల్లులో : మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. కణేకల్లుతో పాటు యర్రగుంట, మాల్యం, బ్రహ్మసముద్రం, కణేకల్లు క్రాసింగ్, ఆదిగానెపల్లి తదితర గ్రామాల్లో గణనాథులను కొలువుదీర్చారు. చిక్కణ్ణేశ్వర స్వామి దేవాలయం, ఉరవకొండరోడ్డు, కాణిపాకం వినాయకుడు, స్వయంభేశ్వరస్వామి దేవాలయం వద్ద, సిద్ధప్ప గుడి వద్ద, నేసేపేట, దిగువగేరి, హరిజనవాడ, రామ్‌నగర్, కొత్తకొట్టాలలో కొలువుదీరిన వినాయక విగ్రహాలు భక్తాదులను ఎంతగానో ఆకర్షించాయి.

డీ హీరేహాళ్‌లో : మండలంలో వినాయక చవితి పండగను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. గ్రామపురవీధుల్లో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. డీ హీరేహాళ్, జాజురకల్లు, ఓబుళాపురం, హిర్దేహాళ్, మడేనహళ్లి, లింగమనహళ్లి, మల్పనగుడి, సిద్ధాపురం తండా, సిద్ధాపురం మల్లికేతి, నాగలాపురం, చెర్లోపల్లి తదితర గ్రామాల్లో వినాయకుడిని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించి పూజలు చేశారు.

గుమ్మఘట్టలో : వివిధ గ్రామాల్లో శుక్ర, శనివారాలు వినాయక చవితి వేడుకలను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కలుగోడు, గుమ్మఘట్ట తాళ్లకెర, భూపసముద్రం, పూలకుంట, 75 వీరాపురం, తదితర గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో నిలువెత్తు బొజ్జగణపయ్యలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

బొమ్మనహాళ్‌లో : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విఘ్న వినాయకులు కొలువుదీరారు. శుక్రవారం నుంచి అందంగా అలంకరించిన వేదికలలోను, దేవాలయాలు, ప్రముఖ కూడళ్ల వద్దను పందిళ్లు, రంగుల డేరాలు ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయండి

గుమ్మఘట్ట : ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్ సూచించారు. శనివారం మండలంలోని మారెంపల్లి, దేవరెడ్డిపల్లి, భూపసముద్రం గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తోందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత సంతరించుకోవాలని విద్యార్థుల్లో అవగాహన కల్పించి ర్యాలీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి కొండయ్య, ఏపీవో వెంకటేశ్వరనాయక్, పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయండి : ఎమ్మెల్సీ

రాయదుర్గంటౌన్ : అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్సీ గుణపాటి దీపక్ రెడ్డి కోరారు. పురపాలక సంఘం కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో శనివారం మున్సిపల్ అధికారులతో శాఖల వారిగా సమీక్షించారు. అంతకుముందు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తాము అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల్లోకి వెళ్లలేక పోతున్నామని కొంతమంది కౌన్సిలర్లు ఆవేదన వెళ్లగక్కారు. హెచ్చెల్సీ తాగునీటి పథకం అమలుకు విద్యుత్ బిల్లు నెలకు రూ.33 లక్షలు మున్సిపాలిటీ భరిస్తున్నట్లు అధికారులు వివరించారు. పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ ఆస్థుల వివరాలు, పన్నుల కలెక్షన్, అద్దెకిచ్చిన మున్సిపల్ భవనాల వివరాల జాబితాను తనకు అందజేయాలన్నారు. పాలకవర్గం అనుమతి లేకుండా నలుగురు కాంట్రాక్ట్ వర్కర్లను మార్చేశారు. ఎలా చేశారని మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణను ప్రశ్నించారు. తన దృష్టికి రాలేదని ఆయన సమాధానమిచ్చారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఎం జ్యోతి, వైస్ చైర్మణ నల్లపూల వెంకటేశులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ డీఈ సురేష్, ఏఈ వీరేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్యామ్, టీపీఆర్వో వెంకటరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : అధికారులు, ప్రజాప్రతినిధులు ఇద్దరూ కలసి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యలను కార్యకర్తల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం కొంతమంది నాయకులు మాట్లాడుతూ హౌసింగ్ నిర్మాణం పూర్తయినప్పటికీ బిల్లులు రాలేదన్నారు. మల్లాపురం పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే మండల పర్యటన చేపట్టినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో సరోజమ్మ, ఏపీడీ పరంధామ య్య, ఏవో విజయ్‌జ్యోత్‌కుమార్, ఇరిగేషన్ ఏఈ గీతాలక్ష్మీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, చైర్‌పర్సన్ తదితరులు

చట్టంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

రాయదుర్గంరూరల్ : ప్రతి విద్యార్థి చట్టంపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అప్పలస్వామి పేర్కొన్నారు. శనివారం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తిరుమలేష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సివిల్ జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్‌ను నిరోధించాలన్నారు. హక్కులు, విధులు, బాధ్యతల గురించి తెలుసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించుకోకుండా ఉండాలన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనన్నారు. బాలికలు 18 సంవత్సరాలు నిండిన తరువాత వివాహం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, లక్ష్యంతో ముందుకెళ్లి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, విధులు, ర్యాగింగ్‌పై పోటీ పరీక్షలు నిర్వహించారు. గెలుపొందిన కీర్తి, గీత, రేఖలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు హరికృష్ణ, లోకానంద, రవిచంద్ర, పీడీ నరసింహాచారి, అధ్యాపకుడు రామలింగప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణకు సమష్టి కృషి చేయాలి

బొమ్మనహాళ్ : దోమల నివారణకు సమష్టిగా కృషి చేయాలని హెల్త్ సూపర్‌వైజర్ బాబురాజు, ఈవోఆర్డీ కొండయ్య అన్నారు. శనివారం బొమ్మనహాళ్‌లో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. దోమలపై దండయాత్ర, దోమల నివారణ, మలేరియా వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. స్థానిక పీహెచ్‌సీ కేంద్రం వద్ద నుంచి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రనారాయణ, హెల్త్ అసిస్టెంట్లు జైనబ్బీ, విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదరహిత నిమజ్జనమే ధ్యేయం

- అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకండి
- పకడ్బందీ చర్యలు తీసుకోండి
- సీసీ కెమెరాలు వినియోగించుకోండి
- పోలీసు అధికారులు, ఉత్సవ కమిటీలకు ఎస్పీ ఆదేశం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: ప్రమాదరహిత వినాయక నిమజ్జనమే తమ ధ్యే యమని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం నిర్వహించే ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని ప్రధాన పట్టణాల్లో సీసీ కెమెరాలు వినియోగించుకోవాలన్నారు. ఈ మేరకు శనివారం ఆయన తన కార్యాలయం నుంచి పోలీసు అధికారులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో వినాయక చవితి పర్వదినం ఏవిధంగా అయితే ప్రశాంతంగా జరుపుకున్నామో.. అదేవిధంగా నిమజ్జనం వేడుకలు కూడా జరుపుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ క్రమంలో ఉత్సవ కమిటీలు బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహ కరించాలన్నారు. గణేష్ ఊరేగింపునకు ఉపయోగించే ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు తదితర వాహనాలు కండిషన్‌లో ఉండేలా సరిచూసుకోవాలన్నారు. ఊరేగింపుసమయంలో వాహనాల నుంచి భారీ ప్రతిమలు కింద పడకుండా గట్టి తాళ్లు, వైర్లతో కట్టుకోవాలన్నారు. సంబంధిత సబ్ డివిజన్ పోలీసు అధికారి(డీఎస్పీ) చేత జారీ చేసిన సీరియల్ నెంబర్ ఊరేగింపు వాహనానికి కనిపించేవిధంగా అతికించుకోవాలన్నారు. వాటిలో పిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిమితికి మించి వాహనాల్లో ఎక్కకూడదన్నారు. ఊరేగింపుగా వెళ్లే సమయంలో ఎత్తయిన ప్రతిమలు విద్యుత్ తీగలకు తగిలే ప్రమాదం ఉందని, వాటిని గమనించి.. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ లౌడ్ స్పీకర్లు అమర్చుకుని కర్ణభేరి పగిలేలా రణగొణ ధ్వనులు చేయకూడదన్నారు. ఊరేగింపు యావత్తు భక్తి భావంతో కొనసాగాలన్నారు. రాజకీయ ప్రసంగాలు,నినాదాలకు తావివ్వకూడదన్నారు. టపాసులు,



తదితర పేలుడుపదార్థాలు కాల్చకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఊరేగింపు కొనసాగాలన్నారు. త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవిం చి వాహనాలు నడపడం మూలంగా ప్రమాదాలు జరిగే ఆ స్కారం ఉన్నందున నిర్వాహకులు మరింత జాగ్రత్తలు తీసుకుని వాటికి దూరంగా ఉండేలా చూడాలన్నారు. నిమజ్జనంచేసే సమయంలో మూర్ఛవ్యాధిగ్రస్తులు, పిల్లలు, వృద్ధులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈత వచ్చిన వారు మాత్రమే నిమజ్జనంలో పాల్గొనాలన్నారు. రహదారుల అభివృద్ధి పనుల కోసం చెరువులు, కుంటలు, వాగుల్లో ఇసుక, మట్టిని తరలించడం మూలంగా గుంతలు ఏర్పడి ఉంటాయన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ఆ గుంతల్లో నీరు చేరినందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో భారీ ప్రతిమలు మీద పడే అవకాశాలున్నందున ఆ విషయం గమనించాలన్నారు. మంటపాల దగ్గరి నుంచి నిమజ్జనం పూర్తయి ఇంటికి చేరేవరకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీలైనంతవరకు వెలుతురులోనే నిమజ్జనం కార్యక్రమం ముగిసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నేటి నిమజ్జనానికి బందోబస్తు

జిల్లాలో పుట్టపర్తి, గుంతకల్లు, ధర్మవరం, కళ్యాణదుర్గం తదితర పట్టణాల్లో మూడో రోజు ఆదివారం గణే ష్ నిమజ్జనం జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు చేపట్టనున్నారు. అలాగే ఐదో రోజు మంగళవారం జిల్లాలోని అనంతపురం, కదిరి, తాడిపత్రి పట్టణాల్లో నిమజ్జనం వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనూ పటిష్ట పోలీసు బందోబస్తుకు జిల్లా ఎస్పీ చర్యలు తీసుకుంటున్నారు. చివరగా ఏడో రోజు గురువారం హిందూపురంలో నిమజ్జనం నిర్వహిస్తారు. అక్క డా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పక్కా ప్రణాళికతో పోలీసులు బందోబస్తు చర్యలకు ఉపక్రమించారు. కాగా.. ఎక్కడైనా గణేష్‌నిమజ్జన ం ఊరేగింపు వేడుకల్లో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా.. రోడ్డు ప్రమాదాలు జరిగినా.. ఏదైనా ఇబ్బందులు తలెత్తినా వెంటనే డయల్ 100 లేదా 9989 819191 కు సమాచారం అందించాలని సూచించారు.

నేడు, రేపు ఎంటెక్ కౌన్సెలింగ్

జేఎన్‌టీయూ: అనంతపురం జేఎన్‌టీయూ పరిపాలన భవనంలోని అడ్మిషన్స్ కార్యాలయంలో, ఆది, సోమవారాల్లో రెండు రోజుల పాటు ఎం టెక్, ఎంఫార్మ్ కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య విజయ్‌కుమార్ తెలిపారు. గేట్, జీప్యాట్ అర్హత సాధించిన విద్యార్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఆ రెండురోజుల్లో హాజరుకావాలన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. అలాగే సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకూ ఏపీ పీజీసెట్-2017లో అర్హత సాధించిన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు www.sche.ap.gov.in/pgecet/gate వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ఊరిస్తూ.. ఉసూరుమనిపిస్తూ..!

- పదోన్నతుల కోసం రెవెన్యూ ఉద్యోగుల నిరీక్షణ
- అటెండర్ నుంచి సీనియర్ అసిస్టెంట్ స్థాయి వరకు సీనియారిటీ జాబితా రెడీ
- పదోన్నతుల కల్పనలో జాప్యం
- కలెక్టర్ నిర్ణయంతోనే సమస్య కొలిక్కి

అనంతపురం కలెక్టరేట్: రెవెన్యూశాఖలో పదోన్నతుల కోసం ఉద్యోగులు కొన్నేళ్లుగా నిరీక్షిస్తున్నారు. అటెండర్ నుంచి సీనియర్ అసిస్టెంట్ స్థాయివరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలోనే పదోన్నతులు కల్పించాల్సి ఉంది. అయితే కొన్నేళ్లుగా పదోన్నతులివ్వకుండా నిర్లక్ష్యం చేస్తూవచ్చారు. ఈ నేపథ్యంలో ఆరునెలల క్రితం పదోన్నతులు కల్పించేందుకు సీనియారిటీ జాబితా తయారుచేశారు. ఇందులో భాగంగా అభ్యంతరాలు కూడా స్వీకరించి తుది సీనియారిటీ జాబితా సిద్ధం చేశారు. ఆ జాబితా తయారీ వరకు రెవెన్యూ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవచూపారు. దీంతో ఇక తమకు పదోన్నతులు ఖాయమని ఆయా కేడర్లలోని ఉద్యోగులు ఆశించారు. అయితే చివరికి వారికి నిరాశే మిగిలింది. రెండు నెలలుగా పదోన్నతుల ప్రక్రియ ఊరించి..ఉస్సూరుమనిపిస్తోం ది. ఇదిగో.. అదిగో అంటూనే నెలలు గడిచిపోయాయి. అయితే ఇప్పటివరకు పదోన్నతుల విషయం ఓ కొలిక్కి రాలేదు. రెవెన్యూశాఖలో జిల్లావ్యాప్తంగా అటెండర్, వీఆర్‌ఓల స్థాయి లో ఆరుగురు చొప్పున, జూనియర్ అసిస్టెంట్లు 40మంది, సీనియర్ అసిస్టెంట్లు 15 మందికిపైగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే జిల్లా ఉన్నతాధికారులు సీనియారిటీ జాబితా తయారు చేసినా పదోన్నతులు కల్పించడంలో జాప్యం జరుగుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపు రెవెన్యూఉద్యోగ సంఘం నాయకులు గతంలో పలుమార్లు కలెక్టర్, జేసీ, డీఆర్‌ఓలతో సంప్రదించి రెవెన్యూ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని విన్నవించారు. ఈ క్రమంలో అటెండర్ నుంచి సీనియర్ అసిస్టెంట్ వరకు పదోన్నతులు కల్పిస్తామని ఉన్నతాధికారులు హామీ ఇస్తున్నా ఇప్పటి వరకు ఆ హామీ నెరవేర్చలేదు. దీనిపై కలెక్టర్ జోక్యం చేసుకుంటేనే పదోన్నతుల ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లేదంటే మరింతకాలం నిరీక్షణ తప్పదనే వాదనలు కలెక్టరేట్ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. మరి ఏ మేరకు జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తుందో తెలియాలంటే వేచిచూడాల్సిందే.

గ్రామనౌకర్ల పదోన్నతులకు మార్గం సుగమం

- సీనియారిటీ జాబితా రెడీ... డివిజన్లకు పంపిన జిల్లా యంత్రాంగం
- ఖాళీపోస్టుల్లో 10 శాతం వర్తించేలా నిర్ణయం

అనంతపురం కలెక్టరేట్ : రెవెన్యూశాఖ పరిధిలో పనిచేస్తున్న గ్రామ నౌకర్లకు పదోన్నతులు కల్పించేందుకు మార్గం సుగమమైంది. ఈమేరకు జిల్లా యంత్రాం గం గ్రామ నౌకర్ల సీనియారిటీ జాబితా తయారుచేసి ఆయా డివిజన్లకు పంపారు. వాటిలో ఖాళీగా ఉన్న నాలుగోతరగతి ఉద్యోగ ఖాళీల జాబితా తయారు చేయాలని జిల్లా యంత్రాంగం ఆదేశించింది. ఆ పోస్టు ల్లో 10 శాతం పదోన్నతుల జాబితాలో సీనియారిటీ ఆ ధారంగా అర్హులై న వారికి వర్తింపజేయాలని నిర్ణయించారు. జిల్లావ్యా ప్తంగా 2వేల మంది వరకు గ్రామ నౌకర్లు పనిచేస్తున్నా రు. ప్రభుత్వం అందించే గౌరవవేతనంతో వారు పని చే స్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి పదోన్నతులు క ల్పించేందుకు సీనియారిటీ జాబితా తయారు చేయాలని రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయరామప్ప, నీలకంఠారెడ్డి, ఇతర నాయకులు జిల్లా యంత్రాంగానికి విన్నవించారు.వారి విజ్ఞప్తి మేరకు జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపకదిన గ్రామనౌకర్ల సీనియారిటీ జాబితా తయారీ ప్రక్రియ పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇతర జిల్లాల్లో ఎక్కడా లేనివిధంగా జిల్లాలో వారి సీనియారిటీ జాబితా తయారు చేయడంపై ఆ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఇదేక్రమంలో డివిజన్‌స్థాయి అధికారులు వారి పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల పోస్టులను గుర్తించి అర్హులైన గ్రామనౌకర్లకు పదోన్నతులు కల్పించేలా చొరవ తీసుకోవాల్సి ఉంది. జాబితా తయారీ తరహాలోనే పదోన్నతుల ప్రక్రియ కూడా వేగవంతంగా పూర్తి చేసేలా యంత్రాంగం చొరవ చూపాలని సీనియర్ గ్రామ నౌకర్లు కోరుతున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



రంగులు వేయండి

టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket
brook
cloak
cottage
grandma
hood
hungry
lunch
nightgown
wolf
woods
woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం

చెప్పగలరా? : పాలన





తొలి వివాహ పత్రికను సీఎంకు అందజేస్తున్న మంత్రి సునీత, పెళ్లి కుమారుడు శ్రీరామ్, తమ్ముడు సిద్ధార్థ్, రవీంద్ర ఆశీస్సులు పొందుతున్న దృశ్యం, తిరుపతి వెంకన్న సన్నిధిలో వివాహపత్రికలు చూపుతున్న మంత్రి

సీఎం చంద్రబాబుకు శ్రీరామ్ వివాహ తొలి ఆహ్వాన పత్రిక

వెంకన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

అనంతపురం అర్బన్/రామగిరి: పరిటాల శ్రీరామ్ వివాహవేడుకలకు సంబంధించి ఆహ్వాన పత్రికల పంపిణీ కార్యక్రమం ప్రారంభమయింది. తొలి ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేశా రు. నార్పల మండలం బొందలేడు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ ఆ లం వెంకటరమణ కుమార్తె జ్ఞానతో శ్రీరామ్ పెళ్లి నిశ్చితార్థమైన వి షయం విదితమే. అక్టోబర్ 1న వెంటాపురంలో లక్షలాది జనసందోహం మధ్య అత్యంత వైభవంగా శ్రీరాం వివాహం చేయాలని మంత్రి పరిటా ల సునీత నిర్ణయించారు. ఈ నేపథ్యంలో నెలరోజుల ముందు నుంచే ఆ కుటుంబంలో వివాహసందడి మొదలైంది. శుక్రవారం మంత్రి సు నీత కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు వెళ్లి వెంకన్న పాదాల ముందు పెళ్లిపత్రికలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల రవీంద్ర సమాధిపై ఆహ్వాన పత్రిక ఉంచి ఆయన ఆశీస్సులు పొందారు. శనివారం అమరావతిలోని ఉండవల్లిలో గల ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి మంత్రి సు నీత, పెళ్లికుమారుడు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ్ వెళ్లి శ్రీరామ్ తొలి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి పెళ్లికి ఆహ్వానించారు. పరిటాల రవీంద్ర, సునీతమ్మ కుటుంబంలో తొలి వివాహం ఇదే. ఈ నేపథ్యంలో అదే స్థాయిలోనే తన కుమారుడి పెళ్లి నిర్వహించడానికి మంత్రి సునీత, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ కుటుంబం మొత్తం నెల రోజుల ముందు నుంచే పెళ్లి పనుల్లో నిమగ్నమయింది.

నేటి యువత మారిపోయింది..!

దేవుడిపై భక్తి సెల్లిపోయింది..!

వినాయక చవితి సందర్భంగా గణనాథుడిని దర్శించుకోవడం కంటే సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడం, సెల్ఫీలు తీసుకోవడం ఫ్యాషనైపోయింది.. భక్తిభావంతో దేవుడిని దర్శించుకోడానికి వెళ్లే భక్తులకు సెల్‌ఫోన్లో ఫొటోలు, సె ల్ఫీలు తీసుకునేవారితో పెద్ద అడ్డంకిగా మారుతోంది. అ నంతపురం నగరంలోని ఓ వినాయక మండపంలో యువకులంతా సెల్‌ఫోన్లు చేతపట్టుకుని ఇలా చిత్రీక రిస్తూ కనిపించారు.



ముంచుకొస్తున్న నీటిగండం..

ధర్మవరం: జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలను తాగునీటి సమస్య వెంటాడుతోంది. వర్షాకాలంలోనూ ఈ స మస్య ఇంత తీవ్రంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వే సవికాలంలో తాగునీటి సమస్య తలెత్తడం సాధారణం. అ లాంటిది వర్షాకాలంలోనూ తాగునీటికి ఇక్కట్లు ఏర్పడ డం ఇదే తొలిసారి కాబోలు. మరో పదిరోజులు దాటితే ధర్మవరం, కదిరి, పుట్టపర్తి పట్టణాల పరిస్థితి మరింత దారు ణంగా ఉండనుంది. మనుషులకే తాగునీరు లభించనప్పు డు ఇక జంతువుల పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్న అందరినీ తొలుస్తోంది.

ధర్మవరం పట్టణంలో రెండు నెలల ముందువరకు రోజుమార్చిరోజు నీరు సమృద్ధిగా వచ్చేవి. చిత్రావతి బ్యాలెన్సిం గ్ రిజర్వాయర్(సీబీఆర్) నుంచి ధర్మవరం, కదిరిపట్టణాలతోపాటు పులివెందుల యురేనియం ఫ్యాక్టరీకి, ముదిగుబ్బ సత్యసాయి వాటర్ ప్రాజెక్టు ద్వారా పలు గ్రామాల కూ తాగునీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రావతిలో కేవ లం నాలుగు రోజులకు సరిపడా నీరుంది. ఈ నీరు కూ డా సత్యసాయి ప్రాజెక్టుకు కొంతమేరకు అందుతుండగా ధర్మవరం పంప్‌హౌస్‌కు నీరు తక్కువగా అందుతోంది. సీబీఆర్ సా మర్థ్యం 9.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 0.1 4 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ధర్మవరం పంప్ హౌస్ కొ ద్దిగా మిట్టప్రాంతంలో ఉండడంతో ఫిల్టర్‌కు నీరందక మ ల్లాగుల్లాలు పడే పరిస్థితి ఏర్పడింది. మరో పదిరోజులు దాటితే నీటి గండం ఏర్పడనుంది. తుంగభద్ర నుంచి ఎగువకాలువ (హెచ్చెల్సీ)ద్వారా సీబీఆర్‌కు నీరు చేరాలంటే కనీసం పదిరోజులు పడుతుంది. ఇప్పటివరకు హెచ్చెల్సీకి నీరు విడుదలపైనే ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో తలెత్త బోయే నీటి ఎద్దడిపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోజూ ఎంత నీరు కావాలంటే..

ప్రతిరోజూ చిత్రావతి కింద 600 గ్రామాలకు, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, పులివెందుల ప్రాంతాలకు కలిపి 75 ఎం ఎల్‌డీ నీటిని విడుదల చేస్తున్నారు. ఇందులో 43 ఎంఎల్‌డీ రూరల్ తదితర ప్రాంతాలకు, 32 ఎంఎల్‌డీ ధర్మవరం పట్టణానికి విడుదల చేస్తున్నారు. ఈ ప్రకారం మరో పదిరోజులు దాటితే పూర్తిగా అడుగంటిపోయే పరిస్థితి ఉం టుంది. చిత్రావతి నీటిపైనే ఆధారపడ్డ ధర్మవరం, కదిరి ప్రాంతాలకు తాగునీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితి ఉంది. సత్యసాయి ప్రాజెక్టుకు కూడా నీరు తక్కువగా అం దుతుండడం వల్ల గ్రామాలకు కూడా తాగునీటి సమస్య ఏర్పడనుంది.

ధర్మవరం పట్టణానికి ఎరుపునీరే..

సీబీఆర్‌లో పూర్తిగా నీరు అడుగంటి పోవడంతో మున్సిపల్ యంత్రాంగం జేసీబీలను ఏర్పాటుచేసి పూడికతీత ద్వారా ఫిల్టర్లకు నీరందిస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో నీరంతా బురదగా మారుతోంది. వాటిని ఫిల్టర్ చేసి పట్టణానికి స రఫరా చేస్తున్నారు. అయినా ఎర్రటిరంగు నీరే పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరో పది రోజుల్లో సీబీఆర్ డ్యాం పూర్తిగా ఎండిపోనుండడంతో నీటి సమస్య దయనీయంగా మారనుంది.

తుంగభద్రనీటి తరలింపుపై చర్యలేవీ..

సీబీఆర్‌లో కేవలం నాలుగు రోజులకు మాత్రమే సరిపడా నీరుందని అధికారులే చెబుతున్నారు. నాలుగు రోజుల త రువాత తాగునీటి పరిస్థితి ఏమిటంటూ పలువురిలో ఆం దోళన వ్యక్తమవుతోంది. తుంగభద్ర నీటి విడుదలపై ఇప్పటికీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇప్పుడు నీరు విడుదల చేసినా సీబీఆర్ డ్యాంకు చేరుకోవడానికి పది రోజుల సమయం పడుతుంది. తుంగభద్ర నుంచి సీబీఆర్‌కు సు మారు 150 కిలోమీటర్ల దూరం ఉంది. ఇంత దూరం దా టుకుని నీరు రావాల్సి ఉంది. మధ్యలో రైతులు నీటి చౌర్యానికి పాల్పడే అవకాశముంటుంది. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటనే విషయమై మున్సిపల్ యంత్రాంగం మల్లాగుల్లాలు పడుతోంది.

ధర్మవరానికి ఐదురోజులకొకసారే..

నీటి మట్టం పూర్తిగా పడిపోవడంతో ఉన్ననీటినే పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ చైర్మన్, అధికారులు పట్ట ణవాసులకు సూచనలు ఇస్తున్నా రు. ఐదు రోజులకొకసారి నీరు విడుదల చేసినప్పటికీ అవికూడా ఎరుపు రంగులో ఉండడం వల్ల వాటి ని ఉపయోగించుకోవడానికి పట్టణవా సులు ఆసక్తి చూపడం లేదు. కొన్ని పనులకు మాత్రమే ఆ నీటిని ఉపయోగించి మరికొన్నింటికి కొనుగోలు చేస్తున్నారు.

వర్షాకాలంలో నీటి ఎద్దడిపై విస్మయం

సాధారణంగా వేసవి కాలంలో నీటిసమస్య తలెత్తడం మా మూలే. అలాంటిది వర్షాకాలంలో నీటి ఎద్దడి ఏర్పడిదంటే వ చ్చే వేసవికి పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాకాలంలో ఏ చెరువులు, డ్యాంలు చూసినా నీరు సమృద్ధి గా ఉండేది. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం చుక్కనీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది.

పల్లెల పరిస్థితి మరింత అధ్వానం

పట్టణాల పరిస్థితి అలా ఉంటే ఇక పల్లెల పర్థిశి మరింత దారుణంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో చుక్కనీరు కూడా దొరక్కపోవడం, అంతో ఇంతో దొరికినా ఆ నీటిలో కూడా ఫ్లోరైడ్‌శాతం ఎక్కువగా ఉండడంతో వాటిని వినియోగించలేని పరిస్థితి ఉంది. దీంతో అక్కడ కూడా తాగునీరు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలోని పలు గ్రామాలకు సత్యసాయి నీరే దిక్కవుతోంది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా కూడా నీరు ఆశించిన స్థాయిలో రాక గ్రా మీణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

అధైర్య పడకండి..

పుష్కలంగా నీరందిస్తాం

ఎమ్మెల్యే గోనుగుంట్ల భరోసా



సీబీఆర్‌లో నీటిమట్టాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు గోనుగుంట్ల, చాంద్‌బాషా

తాడిమర్రి: ధర్మవరం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు నీటి స మస్య రాకుండా చూసుకుంటామని ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(సీబీఆర్)ను, సత్యసాయి నీటి సరఫరా విభాగం పంప్‌హౌస్‌లను కదిరి ఎమ్మెల్యే అత్తర్ చాంద్‌బాషాతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ముందుగా సీబీఆర్ వద్దకు చేరుకుని డ్యాంలో నీటి లభ్యత గురించి అక్కడి అధికారులనడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత సత్యసాయి నీటి సరఫరా పంప్‌హౌస్ వద్దకు వెళ్లి ధర్మవరం, నియోజకవర్గంలోని పల్లెలకు నీరందించే పంప్‌హౌస్‌లకు ఎన్నిరోజుల పాటు నీరందుతుంది, డ్యాంలో ఇంకా నీటి నిల్వ ఎంత ఉందనే అంశాల గురించి ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈని అడిగి తెలుసుకున్నారు. నీటి మట్టాన్ని పరిశీలించి పంపుల పనితీరు గురించి ఇరువురు ఎమ్మెల్యేలూ ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాలకు నీరందించే పంపు మరొకటి ఏర్పా టు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తరువాత విలేకరులతో మాట్లాడుతూ...సీబీఆర్‌లో 0.14 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ఈ నీరు మరో 25-30 రోజులకు సరిపోచ్చునన్నారు. ఆ లోగానే హెచ్ఎల్‌సీ ద్వారా సీబీఆర్‌కు నీరందిస్తామని, ఈ మేరకు సీఎం చంద్రబాబు కూడా ఆదేశాలిచ్చారని తెలిపారు. ఈ ఏడాది గండికోట రిజర్వాయర్ నుంచి గొడ్డుమర్రికి, గొడ్డుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా సీబీఆర్‌కు నీటిని తరలించి డ్యాంలో ఏడున్నర టీఎంసీలు నిల్వ ఉంచుతామన్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో చర్చలు జరిపి సజావుగా నీరు సరఫరా చేయించే బాధ్యత తనదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఇరువురు ఎమ్మెల్యేలతో పాటు ధర్మవరం మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కాటమయ్య, ధర్మవరం ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, తాడిమర్రి వైస్‌ఎంపీపీ శేఖర్, అధికారులు రాజ్‌కుమార్, మోహన్‌దాస్, ఎంఈ నాగమోహన్, టీడీపీ మండల కన్వీనర్ సాయి, ధర్మవరం రూరల్ సీఐ శివరాముడు, జొన్నగడ్డల బాబు, ధనుంజయనాయుడు, రాము, నాగేంద్ర, భూషణ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ వీసీ పదవి ఎస్టీలకు అవకాశం ఇవ్వాలి

అనంతపురం కలెక్టరేట్: అనంతపురం జేఎన్‌టీయూ వీసీగా ఎస్టీ కులానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించా లని ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరేరామనాయక్, రవిశంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వారు పేర్కొన్నారు.

ఎనిమిదో రోజుకు చేరిన గోపాలమిత్రల ధర్నా

అనంతపురం కలెక్టరేట్: పశుసంవర్ధక శాఖ కార్యాల యం ఎదుట గోపాల మిత్రలు చేపట్టిన ధర్నా కార్యక్రమం శనివారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. సీఐటీయూ నాయ కులు వెంకటేష్, వెంకటనారాయణలు వీరి ధర్నాకు మద్దతు నిచ్చారు. కాగా శుక్రవారం వినాయక చవితి పండుగ రోజూ గోపాల మిత్రలు ధర్నాను నిర్వహించడం గమనార్హం. పం డుగ పూట కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపా ల్సిన వారు ధర్నా శిబిరంలోనూ ఉండిపోయి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సంఘం నాయ కులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ చెస్ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థి సత్తా

అనంతపురం అర్బన్: జాతీయస్థాయి చెస్ చాంపియ న్‌షిప్ పోటీలలో శ్రీచైతన్య విద్యార్థి సత్తా చూపించాడు. న గరంలోని కమ్మభవన్ సమీపంలో గల శ్రీచైతన్య సీ బ్యాచ్ విద్యార్థి యశ్వంత్‌సాయి ఈ నెల 12న గుజరాత్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొన్నాడు. అక్కడ ప్రతిభ చూపి మె డల్ సాధించాడు. విద్యార్థిని శనివారం ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్, డీన్ నాగార్జున, వైస్ ప్రిన్సిపాల్ ఖ లందర్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

డెంగీపై నేడు ప్రత్యేక వైద్యశిబిరం

అనంతపురం వైద్యం: ప్రస్తుత నెలకున్న వాతావరణ, తదితర సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అతి ప్రమాదకరమై న డెంగీపై ప్రత్యేక వైద్యశిబిరం ఆదివారం ఉదయం 8 గం టలకు స్థానిక కమలానగర్‌లోని శ్రీరాజ్యలక్ష్మమ్మ ఆశ్రమం లో జాతీయ ఆయూష్ వైద్యుల సంఘం(నామా) ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఆసంఘం రాష్ట్ర నాయకులు నల్లపాటి తిరుపతినాయుడు, కుమారయ్య పేర్కొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అనంతపురం కార్పొరేషన్: వినాయక చవితి పండుగ ను పురస్కరించుకుని 50 మంది విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంత వెంకట్రామిరెడ్డి యూత్ కమిటీ ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లో నిర్వహించిన వినాయక విగ్రహపూజకు మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి శుక్ర వారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆ యన వినాయకపూజలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాండురంగయ్య శెట్టి గణేష్ ఉత్సవ సమితికి బియ్యం వితరణగా అందించారు.

29న జాబ్‌మేళా

అనంతపురం ప్రెస్‌క్లబ్: బెంగళూరు నగరంలోని ప్ర ముఖ పర్‌టీస్ హాస్పటల్స్‌లో స్టాఫ్‌నర్సు ఉద్యోగాల కొరకు ఈ నెల 29న మంగళవారం జిల్లా ఉపాధి కల్పన కార్యాల యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధి కారి కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల నిరు ద్యోగ యువకులు తమ విద్యార్హత తెలిపే బయోడేటా, సర్టి ఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరుకావాలని అధికారి కళ్యాణి తెలిపారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

అనంతపురం ప్రెస్‌క్లబ్: అనంతపురంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో మొదటి, రెండవ విడత అడ్మిషన్ కౌన్సి లింగ్‌లో భర్తీకానీ, డిశ్చార్జ్ అయిన సీట్ల భర్తీకై అర్హత కలి గిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలి పారు. దరఖాస్తులు 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సమర్పించుకోవాలన్నారు.

నేడు డీఎస్సీ హిందీ పరీక్షపై అవగాహన సదస్సు

అనంతపురం కలెక్టరేట్ : హిందీ సేవా సదన్ ఆధ్వ ర్యంలో ఆదివారం డీఎస్సీ హిందీ పరీక్షపై ఉచిత అవగా హన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు గైబువల్లి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం సాయి నగర్ మొదటి క్రాస్‌లోని కార్యాలయంలో సదస్సు నిర్వహిం చడం జరుగుతుందన్నారు.

'నూతన వార్డులలో తగిన వసతులు కల్పించాలి'

అనంతపురం వైద్యం: ప్రభుత్వాస్పత్రిలో త్వరలో నూత నంగా నిర్మించిన మూడవ అంతస్తులోని ఏర్పాటు చేసిన వార్డులకు తగిన వసతులు, సౌకర్యాలు కల్పించాలని పలు వురు అనస్థీషియా విభాగం వైద్యులు సూపరింటెండెంట్ జ గన్నాథ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఆస్పత్రిలోని త మ సూపరింటెండెంట్ జగన్నాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంఓ విజ యమ్మ, అనస్థీషియా విభాగం హెచ్ఓడీ డాక్టర్ నవీన్‌కు మార్, తదితర వైద్యులు పాల్గొన్నారు.

పనిచేస్తుంటే...రోడ్లపై చెత్త ఎందుకుంటుంది...?

- శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు మెమోలు ఇవ్వండి: కమిషనర్ మూర్తి

అనంతపురం కార్పొరేషన్: అందరూ పనిచే స్తున్నాం అంటున్నారు..! మరి రోడ్లపై చెత్త ఎందుకు టుంది. ఇంతకు పనిచేస్తున్నారా...షో చేస్తున్నారా అం టూ కమిషనర్ శానిటేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందిని సక్రమంగా పనిచేయించ డంలో విఫలం అవుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు మె మోలు జారీ చేయాలని ఆయన అధికారులను ఆదే శించారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ శానిటేషన్ పరిశీలించారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మూర్తి

అయితే క్లాక్ టవర్ ప్రాంతంలో చెత్త తరలిం చకపోవడంతోపాటు, ముగ్గురు వర్కర్లు పనిచేయ కుండా కనిపించడంతో క మిషనర్ అసహనం వ్యక్తం చేశారు. వేతనాలు తీసుకుని పనిచేయకుంటే ఎలా గంటూ ఆయన మండిపడ్డారు. రేపటి నుంచి మీ విధులకు రావాల్సిన అవస రం లేదని హెచ్చరిం చారు. అదేవిధంగా వర్కర్లతో స క్రమంగా పనులు చేయించడంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నిర్లక్ష్యం చూపు తున్నారని, వాటికి వెంటనే మె మో లు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

బిల్లులివ్వకుంటే కాంట్రాక్టర్లు ఊరికే ఉంటారా..?

సాయంత్రం కమిషనర్ మూర్తి ఈఈలు, డీఈలు, ఏఈలతో తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంట్రాక్టర్లతో పనులు చేయించుకుని బిల్లులు ఇవ్వకుంటే ఎలాగంటూ ఆ యన అధికారులపై మండిపడ్డారు. ముఖ్యంగా ఇటీ వల కాంట్రాక్టర్ ఇస్మాయిల్‌తో పని చేయించుకుని బిల్లు చేయమంటే...ఫైల్ కనిపించలేదనడంపై ఆయన మండిపడ్డారు. ఫైల్ ఎందుకు మిస్ అవుతుందంటూ ఏఈ మహదేవప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు ఫైల్ విషయంలో అలసత్వం ప్రదర్శించిన ఏఈకి మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశిం చారు. పాత బిల్లులపై ఎందుకు నిర్లక్ష్యం చూపుతు న్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా 2017-18 ఏడాదికి సంబంధించిన 14వ ఆర్థిక సంఘం పనుల ప్రతిపాదనలను ఫైనల్ చేసిన వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈలు రామ్మోహన్‌రెడ్డి, నారాయ ణ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వాల గండి

- 9న ఆర్పీఎస్ భారీ ఆవిర్భావ సభ: బీసీ నాయకులు

అనంతపురం కార్పొరేషన్: రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్ల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గండికొడుతున్నాయని, విశ్వవిద్యాల యాల నుంచి పాఠశాల వరకూ అన్నిటా కార్పొరేట్, ప్రైవేట్ శక్తుల ప్రమేయంతో వాటి అమలు నీరు గారు దోందని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి నాయకులు ధ్వజ మెత్తారు. శనివారం రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవ స్థాపకుడు బీసీ నాగరాజు ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ ఎస్టీ, కుల సంఘాల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, వ్యవస్థాపకు లతో కలిసి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాగరాజు మా ట్లాడుతూ.... సెప్టెంబర్ 9న జిల్లా పరిషత్ హాల్‌లో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఆవిర్భావ సభను తెలం గాణ, ఏపీ జిల్లాలకు చెందిన పలువురు నాయకులు, మేధావులతో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం ఆవిర్భావ సభ కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీసీ జనసభ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, గిరిజన విద్యార్థి సం క్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లిఖా ర్జున, ఇతర సంఘాల నాయకులు నిసార్ అహమ్మద్, బాబా పక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, ఎస్ఆర్ తీర్థ, చామ లూరు రాజగోపాల్, నిమ్మల నాగరాజు, చంద్రశేఖర్, పోతుల శివానంద, పసలూరు ఓబులేసు, జాకీర్ హూ స్సేన్, మల్లికార్జున, రామకృష్ణ, ఐఎంఎం బాషా, మల్లెల రాంప్రసాద్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపమే మదర్ థెరిసా: ఎస్పీ

అనంతపురం టౌన్: సేవకు ప్రతి రూపం మదర్‌థెరిసా అని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. మదర్‌థె రిసా జయంతిని పురస్కరించుకుని శని వారం సాయంత్రం అమ్మ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లేడీస్‌క్లబ్‌లో వృద్ధులకు నూతన వస్త్రాలు, చిన్నారులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వృద్ధులకు చీర లు, చిన్నారులకు నగదు ప్రోత్సాహకాలను ఎస్పీ అంద జేశారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి, లేడీస్ క్లబ్ కార్యదర్శి పరిటాల శైలజ, ఆదరణ శైలజ, అమ్మ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమ ణారెడ్డి, ప్రమీలమ్మ, భవాని రవికుమార్, ఇన్నర్‌వీల్ ప్రతిమ, డాక్టర్ బాలకుమారి, ఆశ్రయ అనాథాశ్రమం నిర్వాహకుడు క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

అనంతపురం సప్తగిరిసర్కిల్: విశ్వమాత మద ర్‌థెరిస్సా జయంతిని నవయువ భారత్ చారిటబుల్ ట్రస్ట్, స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్‌రోడ్డు, సప్తగిరిస ర్కిల్ చర్చి సమీపంలో ఉన్న మదర్‌థెరిసా విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సంద ర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు చంద్రమోహన్ మాట్లా డుతూ.... ప్రపంచానికి నిస్వార్థమైన ప్రేమ, సేవలను ఆచరించి చూపించిన విశ్వమాత మదర్‌థెరిసా అన్నా రు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు విశ్వనాథ్, శేషా నంద, రాజేంద్ర, విశాల్, సురేష్ పాల్గొన్నారు.

ఫార్మసీ రంగంలో పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలి: వీసీ

ఎస్కేయూ: ఫార్మసీ రంగంలో సంభవించే మార్పులకు అనుగుణంగా ఫార్మాసిస్టులు అప్‌డేట్ కావాలని, విద్యార్థు లు నూతన పరిశోధనలపై దృష్టి సారించాలని ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. ఎస్కేయూ పూలే భవనంలో శనివారం ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో ఎమ ర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఫార్మాసూటికల్ అండ్ లైఫ్ సైన్స్ అను అంశం మీద రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాజగోపాల్ మాట్లాడుతూ.... ఫార్మసీ విద్యార్థులు గ్రామాలను సందర్శించి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సుధాక ర్‌బాబు, ఫార్మసీ విభాగ ప్రిన్సిపాల్ రఘు, సిబ్బంది, విద్యా ర్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగు మందుల దుకాణాల తనిఖీ

అనంతపురం కలెక్టరేట్: అనంతపురం నగరంలోని పలు పురుగుమందుల దుకాణాల్లో శనివారం అనంతపు రం వ్యవసాయ అధికారి వాసుప్రకాష్ తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీరామ ఫర్టిలైజర్స్, లక్ష్మీ వెం కటేశ్వర, ధరణి పెస్టిసైడ్స్, బాలాజి అగ్రి ఇన్‌పుట్స్ పురుగు మందుల దుకాణాల్లో ఏఓ తనిఖీలు నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆయా షాపుల నుంచి ఐదు రకాల పురుగుమందుల శాంపుల్స్ సేకరించారు. వాటిని పరీక్ష నిమిత్తం గుంటూరు ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు.

29న కళ్యాణదుర్గం డిపో ఎదుట మహాధర్నా

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఎంప్లాయిస్ యూని యన్ ఆధ్వర్యంలో ఈనెల 29న కళ్యాణదుర్గం డిపో ఎదుట మహాధర్నా చేపట్టినట్లు యూనియన్ రీజనల్ కార్యదర్శి పీఎస్ ఖాన్ తెలిపారు. జిల్లాలోని రీజనల్ నాయకులు, జో నల్ నాయకులు తదితరులు పెద్దఎత్తున ధర్నాకు తరలిరా వాలన్నారు.

కంటి అద్దాలు, మందుల పంపిణీ

అనంతపురం వైద్యం: ఇటీవల రోటరీస్కూల్ నిర్వహిం చిన వైద్యశిబిరంలో గుర్తించిన 54మందికి శుక్రవారం స్థాని క అక్బర్ ఐ ఆస్పత్రిలో కంటి ఆపరేషన్లు చేసి తగిన మం దులను, అద్దాలను డీఎస్పీ నరసింగప్ప అందజేశారు. కార్య క్రమంలో డాక్టర్లు అక్బర్ సాహెబ్, భానుమూర్తి, అల్తాఫ్ అక్బర్ పాల్గొన్నారు.

విజయసాయికి మదర్ థెరిసా నేషనల్ ఫెలోషిప్

అనంతపురం టౌన్: సాయిసంస్థ అధ్యక్షుడు విజయసా యికుమార్‌ను మదర్‌థెరిసా నేషనల్ ఫెలోషిప్ వరించింది. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఏపీ క్రియేటివిటీ, కల్చరల్ కమిషన్ ఈ ఏడాది నూతనంగా మదర్ థెరిసా నేషనల్ ఫెలోషిప్ అవార్డును ప్రవేశపెట్టింది. 2017 ఏడాదికి సంబం ధించి అనంతపురం నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు విజయసాయికుమార్ సేవాకార్యక్రమా ల విభాగంలో ఈ అవార్డుకు ఎంపికయ్యాడు. మదర్‌థెరిసా జయంతిని పురస్కరించుకుని శనివారం విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో పలువురు ప్రముఖులు పాల్గొని అవార్డు ప్రదానం చేశారు.

సనాతన ధార్మిక పరీక్షల విజేతలకు ప్రోత్సాహకాల పంపిణీ

అనంతపురం టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన సనాతన ధార్మిక పరీక్షల విజేత లకు ప్రోత్సాహకాలు అందజేశారు. 34వ సనాతన ధార్మిక పరీక్షల్లో భాగంగా గతేడాది నవంబర్ నెలలో జిల్లావ్యా ప్తంగా ధర్మప్రవేశిక, ధర్మపరిచయ విభాగాలుగా పరీక్షలు నిర్వహించారు. ఇందులో విజేతలకు శనివారం సాయంత్రం టీటీడీ కళ్యాణమండపంలో నగదు ప్రోత్సాహకాలు, ప్రశం సాపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి టీటీడీ ధర్మప్రచార పరిషత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపాద వేణు, కార్యదర్శి నాగేశ్వరి, ముఖ్య అతిథులుగా హాజర య్యారు.

30న నేత్రదానంపై అవగాహన సదస్సు

అనంతపురం వైద్యం: నేత్రదానం పక్షోత్సవాల్లో భాగంగా ఈనెల 30వ తేదిన మధ్యాహ్నం 1గంటలకు ఆ స్పత్రిలోని లెక్చరర్ గ్యాలరీలో నేత్రదానం-ఆవశ్యకతపై అవ గాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరిం టెండెంట్ జగన్నాథ్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి అనంతపురం
ఆదివారం 27, ఆగస్టు 2017

ఘనంగా వినాయక చవితి వేడుకలు

అనంతపురం టౌన్ : వినాయక చవితి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వీధివీధినా రకరకాల రూపాల్లో గణనాథులు కొలువుదీరారు. మండపాలను సైతం భారీ సెట్టింగులు, డెకరేషన్లతో అందంగా తీర్చిదిద్ది, గణనాథుల ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం సప్తగిరి సర్కిల్‌లో గణేష ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద నగరపాలక సంస్థ మేయర్ మదమంచి స్వరూప ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం గోపూజ, గణనాథునికి అభిషేకాలు, పూజలు గావించారు.

నిమజ్జనానికి ఇక్కట్లు... చవితిరోజున తమ తమ ఇళ్లల్లో గణనాథులను ప్రతిష్టించి పూజలు గావించిన ప్రజలు ఆ విగ్రహాల నిమజ్జనానికి ఇక్కట్లు ఎదుర్కోవడం కనిపించింది. ఇళ్లల్లో గణనాథుని ప్రతిమను ఉంచి పూజలు నిర్వహించినతర్వాత కొందరు ఒకరోజుకే ఆ విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటారు. గతంలో ప్రతి వినాయక చవితికి నిమజ్జనం కోసం హెచ్చెల్సీ కెనాల్‌లో నీరు వుండేది. అయితే ఈసారి కెనాల్‌లో కాకుండా శింగనమల చెరువులో నిమజ్జనం చేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ఇళ్లల్లో విగ్రహాలను వుంచి పూజలు చేసినవారు నిమజ్జనానికి కెనాల్‌లో నీరు లేని కారణంగా అటు శింగనమలకు పోలేక తడకలేరు వద్ద మురుగునీరు ప్రవహిస్తున్న వంకలోనే నిమజ్జనం చేశారు.

ఏపీఎస్పీ బెటాలియన్ ఆధ్వర్యంలో...

ఆంధ్రజ్యోతి, అనంతపురం: ఏపీఎస్పీ 14వ బెటాలియన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పీటీసీలోని బెటాలియన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి కమాండెంట్ జగదీష్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. శనివారం బెటాలియన్ కార్యాలయం ఆవరణలో పలు సంస్థల్లో ఆశ్రయం పొందుతున్న మానసిక, బుద్ధిమాంద్య, బధిర పిల్లలకు అన్నదానం చేశారు.

బొజ్జ గణపయ్య.. కొలువు తీరేనయ్య..


సప్తగిరి సర్కిల్లో ప్రత్యేక అలంకరణలు


రహమత్‌నగర్‌లో..


కమలానగర్ శ్రీసాయి డిగ్రీ కళాశాల వద్ద...


రవితేజ నర్సింగ్ హోం వద్ద బహుహస్త వినాయకుడు


రెడ్డివీధిలో మొక్కజొన్నలో వినాయకుడు


సూర్యానగర్ సర్కిల్లో నాగేంద్రుడి నీడలో..


రాజా, రమణ, రమేష్ థియేటర్ రోడ్డులో..


నీరుగంటివీధిలో..


మాజీ ఎంపీ అనంత నివాసం వద్ద..


బంగారువీధిలో...


మహాత్మాగాంధీకాలనీలో రైతురూపంలో..


మంగళవారికాలనీలో..


భక్తిపారవశ్యంలో..


వాన కురిసింది.. అమ్మాయి మురిసింది..


నేతాజీ నగర్‌లో పంచముఖ వినాయకుడు


నవోదయ కాలనీలో..


విమలాఫరూక్ నగర్‌లో..



అన్నదాన కార్యక్రమంలో కమాండెంట్ జగదీష్ కుమార్


పూజలు నిర్వహిస్తున్న మేయర్ స్వరూప


హౌసింగ్‌బోర్డులో చాక్లెట్ వినాయకుడు


శారదానగర్‌లో..


అశోక్‌నగర్‌లో...


గుల్జార్ పేటలో...


5వ రోడ్డు ఎక్స్‌టెన్షన్‌లో..

రేపు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

ధర్మవరంఅర్బన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 29న మంగళవారం నిర్వహించాల్సిన ఇంటర్వ్యూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 28న సోమవారం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ గుర్రంరవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపుకార్పొరేషన్ కింద సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అదే విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు తప్పక హాజరుకావాలన్నారు. ఎస్సీ కింద 127 యూనిట్లు, ఎస్టీలకు 16 యూనిట్లు, బీసీలకు 50యూనిట్లు, మైనార్టీలకు 67, క్రిష్టియన్ మైనార్టీలకు 06 యూనిట్లు, కాపులకు 75 యూనిట్లు, బీసీలకు 8 యూనిట్లు ఉన్నాయన్నారు.

హామీలన్నీ నెరవేర్చాకే ఓట్లు అడుగుతా

పెద్దకోట్ల గ్రామస్థులతో ఎమ్మెల్యే గోనుగుంట్ల

తాడిమర్రి: గతంలో మీ గ్రామానికి వచ్చినప్పుడు మీ గ్రామానికి తారురోడ్డు వేయిస్తానని, గ్రామంలో సీసీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చాను, ఆ హామీలను నెరవేర్చనిదే మళ్లీ మీ వద్దకు వచ్చి ఓట్లు అడగనని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అన్నారు. సీబీఆర్‌లో నీటిమట్టాన్ని పరిశీలించిన అనంతరం తిరిగి వెళ్తున్న ఎమ్మెల్యేను పెద్దకోట్ల దిగువకాలనీకి చెందిన మహిళలు ఆయన్ని కలిశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మహిళల్ని చూసి ఎమ్మెల్యే పలుకరించారు. సమస్యలున్నాయా అని ఆరా తీశారు. నీటి సరఫరా సరిగా లేదని తెలుపడంతో ఒక పంపు రిపేరి ఉందని, రెండు రోజుల్లోపు రిపేరి చేయించి సక్రమంగా నీటిని సరఫరా చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయించాలని వారు కోరగా, ఈ హామీని ముందుగానే మీకు ఇచ్చానని, దానిని నెరవేర్చే మళ్లీ మీ వద్దకు వచ్చి ఓట్లు అడుగుతానన్నారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద పూజలు చేశారు. గ్రామానికి చెందిన సూరయ్య అనే వృద్ధుడికి ఆరోగ్యం సరిగా లేదని తెలియడంతో రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కుడు బాసినేని రమణ, స్థానిక ఎస్ఐ రాంభూపాల్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదివారం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** గౌతమ్‌నందా, **లక్ష్మీచక్రవర్తి:** జయజానకీనాయక్, **వరలక్ష్మి:** వీఐపీ-2, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, రంగా సెంట్రల్: నిన్నుకోరి, అర్జున్‌రెడ్డి,వివేకం, ఆనందోబ్రహ్మ

దోమలపై దండయాత్ర ర్యాలీ

బత్తలపల్లి: పరిసరాల పరిశుభ్రతతోనే దోమలను నిర్మూలించవచ్చని, దీంతో వ్యాధులు దరిచేరవని వైద్యాధికారి డాక్టర్ రవికాంత్ తెలిపారు. బత్తలపల్లిలో శనివారం దోమలపై దండయాత్ర ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నృసింహ ఆలయంలో పూజలు

ధర్మవరంఅర్బన్: స్థానిక నరసింహస్వామి దేవాలయంలో శనివారం ముఖ్యమంత్రి తనయుడు మంత్రి నారాలోకేశ్ పెళ్లిరోజు సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌చౌదరి ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేకపూజలు చేయించారు. కార్యక్రమంలో విజయ్‌చౌదరి, హరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లు తీసుకోండి : ఎంఈఓ

ముదిగుబ్బ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆయా ప్రధానోపాధ్యాయులే గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని ఎంఈఓ సుధాకర్‌నాయక్ తెలిపారు. శనివారం ఎమ్మార్సీలో ఆయన మాట్లాడుతూ 50 శాతం మంది ప్రధానోపాధ్యాయులు గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని, పెండింగ్‌లో ఉన్న పాఠశాలల్లో కూడా వెంటనే తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాక్టో పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళం

ముదిగుబ్బ: మండలంలోని ఎస్. బ్రాహ్మణపల్లి గ్రామంలో విగ్రహం ఏర్పాటుకు టీడీపీ నాయకులు గణపర్తి నారాయణప్ప(ద్వారక) రూ.10 వేల విరాళం అందించారు. వినాయక చవితి సంబరాలు చేసుకోవాలని ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల ప్రకారం వీరికి రూ.10 వేల విరాళం అందించినట్టు ద్వారక తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దేవేంద్రనాథ్‌రెడ్డి, సంకేపల్లి సర్పంచ్ రమేశ్ నాయుడు, జయకృష్ణ, ప్రభాకర్‌నాయుడు, కురుబ నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందిస్తున్న దాత ద్వారక

కన్నుల పండువగా శ్రీనివాసుడి కల్యాణోత్సవం

ధర్మవరంఅర్బన్: స్థానిక శ్రీనివాసనగర్‌లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని ప్రధాన అర్చకులు రాజేశ్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏడు శనివారాల వ్రతం ముగింపులో భాగంగా శ్రీనివాసుడి కల్యాణోత్సవాన్ని నిర్వహించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారికి పూలమాలలతో పాటు పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం శ్రీదేవి. భూదేవి, వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని వేదమంత్రోచ్చారణలమధ్య వేద పండితులు కన్నులపండువగా నిర్వహించారు.అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీవారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ధర్మవరం: రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో రూ.24 లక్షలతో నిర్మించిన వ్యవసాయ గిడ్డంగిని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్లు బీరే గోపాలకృష్ణ, కాటమయ్య, జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, బ్రాహ్మణ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ శ్యామరావు, కౌన్సిలర్లు అంబటి బద్రి, ఇనయతుల్లా, కేహెచ్.ప్రకాశ్, నాయకులు తలారి చంద్రమోహన్‌బాబు, దేవరకొండ రామకృష్ణ, పురుషోత్తంగౌడ్, అత్తర్‌జిలాన్‌బాషా, అన్నం శీనా, టైలర్ సాకే కుళ్లాయప్ప, మార్కెట్‌రహీం, రాంపురం శీనా, ఏజెంటు శివ, రాళ్లపల్లి బాబు, ఖాదర్‌వలి, వీరన్న, బొట్టు శీనా, బొట్టు కిష్ట తదితరులు పాల్గొన్నారు.

దోమలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుదాం

ధర్మవరంఅర్బన్: దోమలను పారదోలి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుదామని మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి, డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్‌లు పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రి నుంచి ఏర్పాటు చేసిన దోమలపై దండయాత్ర ర్యాలీని వారు ప్రారంభించారు. ఈ ర్యాలీ కళాజ్యోతి, ఎన్టీఆర్, గాంధీసర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి సూచించా రు. అదేవిధంగా ప్రజలు కూడా తమవంతు బాధ్య తగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని రోగాలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు.

ప్రధానంగా దోమతెరలు, వేపాకు పొగ వేసుకోవాలన్నారు. అప్పుడే దోమలు నశిస్తాయన్నారు. రోడ్లపై మురికినీటి వేయ రాదని, దాని వల్ల దోమలు వృద్ధి చెంది రోగాలకు దారి తీస్తున్నాయన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశావర్క ర్లకు, ఏఎన్ఎంలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి జయరాంనాయక్, వైద్యాధికారి ఉమమహేశ్వరి, టీపీఓ చిన్నబాబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మ, సీఓలు వేణుగోపాల్, అన్న లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, మహిళా సంఘాల సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ తదితరులు

శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోండి : ఎస్ఐ

ధర్మవరంరూరల్: మండలంలోని 18 పంచాయితీలకు చెందిన గ్రామాల్లో వినాయక నిమజ్జనోత్సవంలో ప్రజలు జాగ్రత్తలు వహించి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని ఎస్ఐ యతేంద్ర కోరారు. ఏ చిన్న పొరపాటుగా జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయకచవితిని పురస్కరించుకొని శనివారం ఏలుక్కుంట్ల, రావులచెరువు, నేలకోటతండా, తిప్పేపల్లితో పాటు పలు గ్రామాల్లో పర్యటించారు. నిమజ్జనం చేసే వారు ఆదివారము సాయంత్రం 5 గంటల్లోపు కార్యక్రమం ముగించాలన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు


ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్థులు, ఎక్సైజ్ పోలీసులు

ధర్మవరంరూరల్: గ్రామాల్లో ఎవరైన బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్ఐ మోహన్‌బాబు హెచ్చరించారు. మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో ధర్మవరం ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభను నిర్వహించి బెల్టుషాపుల నిర్వహించరాదంటూ ఎస్ఐతోపాటు సిబ్బంది గ్రామస్థులు ర్యాలీ నిర్వహించారు. బెల్టుషాపులు నిర్వహిస్తే వెంటనే 9440902562 నెంబర్‌కు ఫోన్‌చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలీసులు నరసింహులు, శంకరనారాయణ, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలో శనివారం ఎక్సైజ్ పోలీసులు బెల్టుషాపు నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మోహన్‌బాబు మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు బెల్టుషాపులు ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి ఎస్ఐ హరున్‌బాషా, జమేదార్లు నరసింహులు, చక్కెరయ్య తదితరులు పాల్గొన్నారు.

10 మద్యం బాటిళ్ల స్వాధీనం : ఒకరి అరెస్టు


ముదిగుబ్బ: మండల పరిధిలోని జేకే పల్లితండాలో శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్టుషాపులు నిర్వహిస్తున్న శంకర్‌నాయక్‌ను అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ధర్మవరం ఎక్సైజ్ సీఐ నర్సానాయుడు తెలిపారు. బెల్టుషాపులను ప్రభుత్వం రద్దు చేసిందని, అయినా వాటిని నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటుసారాను తయారు చేస్తున్నట్టు తెలిస్తే 9440902562 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బంది రామాంజులు, సుధాకర్‌రెడ్డి, నరసింహానాయక్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



లింగిశెట్టి పాళెంలో సిద్ధి సమేతంగా వినాయకుడు



ధర్మవరంలోని ఓ కాలనీలో దర్శనమిస్తున్న భారీ గణేశుడు





స్టార్ ఆకారంలో వినాయకుడు - ధర్మవరం పట్టణంలో వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న వినాయక విగ్రహాలు



వినాయకుడికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల



ముదిగుబ్బలో కొలువైన భారీ వినాయకుడు



బత్తలపల్లిలో...

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా...

ధర్మవరంఅర్బన్: ధర్మవరం పట్టణంలో అడుగడుగునా వినాయక ప్రతిమలు వెలిశాయి. పట్టణవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేకపూజలు చేశారు. పలు ప్రాంతాల్లో కొలువైన విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. శాంతినగర్, శివానగర్, దిగువగేరి, లక్ష్మీచెన్న కేశవపురం, దుర్గానగర్, యాదవవీధి, లోనికోట, నేసేపేట, సాయినగర్, చంద్రబాబునగర్, తేరుబజార్, ఆర్యవైశ్య కొత్తసత్రం, యాదవ వీధి, కొత్తపేట, గాందీనగర్, శివానగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వినాయకులను చూడటానికి ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ఆయా ఉత్సవ కమిటీలు భక్తులకు తీర్థప్రసాదాలు అందిస్తున్నాయి. అదే విధంగా రాత్రి టీచర్స్ కాలనీలో వినాయక విగ్రహం ఎదుట అన్నమయ్య సేవా మండలి సభ్యులు పౌరాళ్ల బృందం ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనలు గావించారు.

వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ పీఆర్‌టీ వీధిలో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమకు ఆయన హారుతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్‌లు బీరేగోపాలక్రిష్ణ, కమతంకాటమయ్య, జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పలమల్లికార్జున, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్యామరావు, నాయకులు ఇనయ్‌తుల్లా, ముల్లాషెక్షావలి, రాంపురంశీన, రాంనాథ్, బాబుఖాన్, జాస్తీప్రకాశ్,మరుసహరి,బొట్టు కిష్ట, కేహెచ్‌ప్రకాశ్, అన్నంశీన, గరుగు తేజ తదితరులు ఉన్నారు.

ధర్మవరంరూరల్: వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా వినాయకచవితిని ప్రజలు కన్నుల పండువగా చేసుకున్నారు. వినాయక విగ్రహాల వద్దకు వచ్చే భక్తులకు యువకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అదే విధంగా చిగిచెర్ల, గొట్లూరు గ్రామాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి గ్రామపెద్దలు బహుమతులు అందించారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



తాడిమర్రిలో...

ముదిగుబ్బ: వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడలా వినాయకుడి విగ్రహాలు కొలువుదీరాయి. ముదిగుబ్బ పట్టణంలోనే కాకుండా గ్రామగ్రామాన విగ్రహాలు వెలిశాయి. పోటాపోటీగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. మంటపాల్లో ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. వినాయక మంటపాల వద్ద భక్తిపాటలే పెట్టుకోవాలని ఏఎస్‌ఐ సూచించారు. అలాగే నిమజ్జనం రోజు చిన్నారులు, వృద్ధులను తీసుకెళ్లకుండా నిర్వాహకులు జాగ్రత్త పాటించాలన్నారు.

బత్తలపల్లి: మండల వ్యాప్తంగా శుక్రవారం వినాయకచవితి పండుగను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా పందిళ్లు వేసి, అందంగా అలంకరించి గణనాథులకు విశేషపూజలు చేశారు. విగ్రహాలను చూడటానికి భక్తులు అధికంగా తరలివచ్చి తీర్థప్రసాదాలు పొందారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ, పురుషోత్తంచౌదరి, వెంకటేశ్వర చౌదరి, జక్కంపూటి వేణుగోపాల్, రామాంజినేయులు, నాగభూషణం, రంగానాయుడు, భాస్కర్, అజయ్, నెట్టెం వెంకట రమణ, లింగామాచారి పాల్గొన్నారు.



లింగిశెట్టిపాలెం వీధిలో అన్నదానం

తాడిమర్రి: వినాయకచవితి పర్వదినాన్ని పురష్కరించుకుని తాడిమర్రి మండలంలో వాడవాడలా వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి వీధిలో వినాయక విగ్రహాన్ని కొలువుదీర్చి భక్తిశ్రద్ధల నడుమ పూజలు చేశారు.

ధర్మవరం: పట్టణంలోని లింగిశెట్టిపాలెం వీధిలో వినాయక చవితి సందర్భంగా సిద్ధి సమేత గరుడవాహన వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని శుక్రవారం ఉదయం 9 గంటలకు పురోహితుల వేదమంత్రాల మధ్య ప్రతిష్ఠించారు. వరసిద్ధి వినాయక ఫ్రెండ్స్ వారు ఈ విగ్రహాన్ని పూణే నుంచి కొనుగోలు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా కొలువు దీరిన వినాయకుడి వద్ద శనివారం అన్నదానం నిర్వహించారు. దాదాపు 1000 మందికి పైగా భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. రూ.100 చొప్పున విరాళం ఇచ్చిన దాతల పేర్లతో 27న లక్కీడ్రా తీస్తామని, అందులో ఎంపికైన వారికి స్వామివారి చేతిలో ఉన్న లడ్డు ప్రసాదాన్ని అప్పగిస్తామని నిర్వాహకులు తెలిపారు. స్థానిక కౌన్సిలర్ గరుగు పద్మావతి, స్వామిని దర్శించుకున్నారు.

పట్టణంలోని కోటకురుబ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం పలువురిని విశేషంగా ఆకట్టుకుంటోంది. గొర్రెల కాపరి వినాయకుడిని ఇక్కడ ఏర్పాటు చేశారు. స్వామిని చూడటానికి పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చారు. నిర్వాహకులు రఘు, శివ, సాకే కుళ్లాయప్ప, అరవింద్, మురళి, రాఘవ, రాము, పెద్దన్న, రంగ తదితరులు విగ్రహాన్ని ఏర్పాటు చేయ డంలో ప్రత్యేక కృషి చేశారు. ఈ విగ్రహాన్ని ఉరవకొండ ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తయారు చేయించి తీసుకొచ్చినట్టు నిర్వాహ కులు తెలిపారు.





ధర్మవరంలో వివిధ రూపాల్లో కొలువైన బొజ్జ గణపయ్య విగ్రహాలు



ధర్మవరంలోని యాదవ వీధిలో గొర్రెల కాపరి రూపంలో వినాయకుడు

'రైతు సదస్సును జయప్రదం చేయండి'

గుంతకల్లురూరల్: రైతు సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగభద్ర నుంచి గుత్తి, గుం తకల్లు మండలాల్లో 16 వేల ఎకరాలకు నీటి కేటాయింపు ఉన్నపప్పటికీ నాలుగేళ్ల నుంచి చుక్కనీరు రావడం లేదన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా వెళ్తున్న కృష్ణా జలాలను గుంతకల్లు మండలాలకు కేటాయించాలన్నారు. మండలంలోని దోనిముక్కల, పులిగుట్టపల్లి, నల్లదాసరిపల్లి, తదితర గ్రామాలకు హంద్రీనీవా నీటిని మళ్లించడానికి రాగులపాడు వద్ద రూ. 42 కోట్లతో పనులు చేయడానికి అధికారులకు ప్రజా ప్రతినిధులు ఆదేశాలు జారీ చేసినా ఇప్పటి వరకు ప్రారంభం కాలేదన్నారు. వీటిపై రైతులతో చర్చించడానికి ఈ నెల 29వ తేదీన పట్టణంలోని బీరప్ప దేవాలయ వద్ద కల్యాణమండపంలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

పేదలకు ఇళ్లు సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ

గుత్తి: పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని గుం తకల్లు రోడ్డులో సర్వే నెంబరు 706లో ఆరు ఎకరాల విస్తీర్ణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ స్వగృహ పథకం కింద ఇళ్ల నిర్మాణాలకు శనివారం భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎంపీ, ఎమ్మెలతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ తులశమ్మ, మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీం సాబ్, డిప్యూటీ తహసీల్దారు మునివేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలోని ఇళ్లలేని వారందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నా లక్ష్యంతో ఉందన్నారు. గృహాలు నిర్మించే చోట అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా లబ్ధిదారులు రూ. 50 వేలు, రూ. 1 లక్ష డిపాజిట్ చేయాలన్నారు. 390 మంది లబ్ధిదారులకు ఇక్కడ గృహాలను నిర్మించి ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దిల్‌కా శీన, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, కార్యదర్శి భాస్కర్‌స్వామి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మోహన్‌రాజ్, నాయకులు కుళ్లాయప్ప, కుమార్, చెన్నకేశవులు, సూరి, కౌన్సిలర్ గోవిందు, టైలర్ బాష, ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ డీఈ శేఖర్, ఏఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ రామాంజినేయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి



భూమిపూజ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

సభకు దూరంగా టీడీపీ నాయకులు

కాగా భూమిపూజ కార్యక్రమంలో సభ వేదికపైకి ఎంపీపీ వీరభద్రయ్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాసయాదవ్, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్‌లను పిలవకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తూ సభా వేదికకు దూరంగా వెళ్లారు. వీరిని బుజ్జగించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగారెడ్డి ప్రయత్నించినప్పటికీ వారు అలక వీడలేదు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ నివాసంలో ఆదివారం ఉదయం 9 గంటలకు అల్పాహార విందులో ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు జరగే వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొంటారు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 30, మిరప రూ. 20, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 20, క్యారెట్ రూ. 50, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి : జయ జానకి నాయక
చైతన్య : అర్జున్‌రెడ్డి
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి

గుత్తి

అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి

మంజు: నేనే రాజు నేనే మంత్రి
హనుమాన్ : జయ జానకి నాయక

చంద్రబాబుతోనే సొంతింటి కల సాకారం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా

పామిడి : సామాన్యుల సొంతింటి కల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాకారమవుతుందని మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పీఎంఏవై - ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పక్కా ఇళ్ల నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌస్‌పీరా మాట్లాడుతూ నగర పంచాయతీకి 2589 పక్కా గృహాలు మంజూరయ్యాయన్నారు. గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీరాజు, మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్, వైస్ చైర్‌పర్సన్ బొల్లుశ్యామలాదేవి, కౌన్సిలర్లు వైయూ రామాంజనేయులు, టీటీ రమణారావు, మారుతి, కోఆప్షన్ సభ్యులు రంగస్వామి, టీడీపీ జిల్లా కార్యదర్శి సంజీవకుమార్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మా మోహన్‌కృష్ణ, శ్రీరాములు, నాయకులు గుర్రంనారాయణస్వామి, రాజేష్‌నాయక్, టైలర్‌భాస్కర్, జాఫర్, హుసేన్‌పీరా, రఫి, వెంకటరమణ, రంగముని, టపాల్, తాజ్, తిమ్మప్ప పాల్గొన్నారు.

29న కసాపురం ఆలయ హుండీ లెక్కింపు

గుంతకల్లురూరల్: కసాపురం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఈఓ ముత్యాలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీన నిర్వహించాల్సిన హుండీలెక్కింపు కార్యక్రమాన్ని బ్యాంకుల బంద్‌ల కారణంగా వాయిదా వేశామన్నారు. దేవదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన హుండీలెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు.

రేపు రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

పామిడి : పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం రాయితీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాసీర్ హుసేన్ శనివారం ఉదయం ఓ ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరం రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం బీసీ, కాపు, మైనార్టీలకు, మధ్యాహ్నం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అభ్యర్థులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 3 ఫొటోలతో హాజరవ్వాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

గుత్తిరూరల్: మండలంలోని నాగసముద్రం క్రాస్ వద్ద శనివారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని పెద్దొడ్డి గ్రామానికి చెందిన నరేంద్రగౌడ్ అనే యువకుడు గ్రామం నుంచి గుత్తికి వెళ్తుండగా నాగసముద్రం క్రాస్ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి గాయపడిన నరేంద్రగౌడ్‌ను గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మానవత్వానికి ప్రతిరూపం మదర్ థెరిసా

గుంతకల్లుటౌన్: మానవత్వానికి ప్రతిరూపం మదర్ థెరిసా అని రూరల్ సీఐ గురున్నాథ్‌బాబు పేర్కొన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గుత్తిరోడ్డులోని మదర్ థెరిసా విగ్రహం వద్ద 108 జయంతి వేడుకలను నిర్వహించారు. మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, వ్యవస్థాపక సభ్యులు గంగరాజు, సాంస్కృతిక అధ్యక్షుడు పంపయ్య, సభ్యులు రఘు, బాష, శ్రీనివాసులు, హుసేనప్ప, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: స్థానిక సుమేధా ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం మదర్‌థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు స్థానిక అనురాగ వృద్ధాశ్రమానికి వెళ్లి వృద్ధులకు దుస్తులు, పండ్లు, పాలు, బ్రెడ్‌ను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మస్తానయ్య మాట్లాడుతూ విద్యార్థులు మదర్‌థెరిసా అడుగుజాడల్లో నడవాలన్నారు. నాగరాజు, మురళి, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక బోర్డింగ్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మదర్ థెరిసా 108వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక నాయకలు మాట్లాడుతూ మదర్ థెరిసా ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిన మార్గదర్శకురాలు అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బెంజిమెన్, జయన్న, మాల మాహానాడు నాయకులు బాలరామాంజినేయులు, సుంకన్న, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక నాయకులు నరసింహులు, రామాంజినేయులు, జేవీవీ విద్యార్థి సంఘం నాయకులు మల్లికార్జున, పాఠశాల హెచ్ఎం దత్తాత్రేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ గురున్నాథ్‌బాబు, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి

నిరుద్యోగులకు రుణాల కోసం ఇంటర్వ్యూలు

బెళుగుప్ప : మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సబ్సిడీ రుణాల మంజూర్కుకై సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జయరాములు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.మండలానికి 121 యూనిట్లు మంజూరుకాగా వీటిలో బీసీలకు 70, ఎస్సీలకు 34, ఎస్టీలకు 12, మైనార్టీలకు 5, కాపులకు 60యూనిట్లకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

ఉరవకొండ: సత్యసాయి జ్ఞానమండలి ఆధ్వర్యంలో ఆదివారం నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జ్ఞాన, వైద్య యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు వెంకట్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యోగా శిక్షణను గవిమఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి ప్రారంభిస్తారన్నారు. ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు గవిమఠంలో, 10 గంటల నుంచి 12 గంటల వరకు బ్రహ్మాకుమారీ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తామన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

బెళుగుప్ప : వ్యక్తిగత పరిశుభ్రతతోనే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారులు విద్యార్థినులకు సూచించారు. శనివారం స్థానిక కేజీబీవీలో పరిసరాలలు, వ్యక్తిగత పరిశుభ్రత, దోమలతో ప్రబలే వ్యాధుల గురించి విదార్థినులకు అవగా హన కల్పించారు. ప్రతి విద్యార్థిని చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలంటూ ఆరోగ్య సూత్రాలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ఎంపీహెచ్ఈఓలు గురుప్రసాద్, పద్మావతి, ఎస్ఓ నాగరత్నాబాయి, సూపర్‌వైజర్లు వెంకటరమణ, శాంతకుమారి, ఏఎన్ఎంలు భాగ్యమ్మ, కాంతాబాయి పాల్గొన్నారు.



కేజీబీవీ విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

రైల్వే స్టేషన్‌లో డీఆర్ఎం తనిఖీలు


గుంతకల్లు: స్వఛ్ పక్వాడా (పక్షోత్సవాలు) సందర్భంగా శనివారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్‌లోని పలు విభా గాలను డీఆర్ఎం విజయ్ ప్రతాప్ సింగ్ తనిఖీచేశారు. స్టేషన్ లోని 5-6 ప్లాట్‌ఫాంలపై ఉన్న క్యాంటీన్లు, సేల్స్ కౌంటర్లు, ఇతర రైల్వే విభాగాలలో పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. క్యాంటీన్లలో వాడుతున్న ఆహార పదార్థాల నాణ్యతను, వాటిని తయారుచేయడానికి వినియోగిస్తున్న నూనెలు, పిండి, ఇతర సామగ్రిని తయారుచేసే కంపెనీల పేర్లను అడిగి తెలుసుకన్నారు. పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సీనియర్ డీసీఎం సీహెచ్ రాకేశ్, ఎస్ఎంఆర్, మెడికల్, హెల్త్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రిలో శనివారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ చైర్మన్ యేళ్ల శంకరప్ప ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో రూ. 1.20 లక్షల తో చేపట్టనున్న పనులకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపా రు. మైక్రోస్కోప్, ల్యాబ్‌కు సంబంధించిన పరికరాలు, అత్యవసర మందుల కొనుగోలు కోసం ఆమోదించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అతడిపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ, వైద్యులు వెంకటస్వామి చౌదరి, కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, రాజకుమార్ పాల్గొన్నారు.

కసాపురంలో గణపతి హోమం

గుంతకల్లురూరల్: వినాయక చవితి సందర్భంగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలను చేశారు. ఆలయంలోని యాగశాలలో గణపతి హోమాన్ని వేదపండితులు నిర్వహించారు. తరువాత ఆలయంలో వినాయకుడి విగ్రహాన్ని కొలువుదీర్చారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ముత్యాలరావు, ఏఈఓ మధు, సూపరింటెండెంటు వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ వేమన్న, ట్రస్టు బోర్డు ఛైర్మన్ సుగుణమ్మ, సభ్యులు మహేశ్వర్, తలారి రామలింగ, ఆంజినేయులు, నారాయణస్వామి, ప్రసాద్‌రెడ్డి, జగదీశ్‌ప్రసాద్, చెల్లూరి నరసింహులు, సతీష్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.


గుంతకల్లులో శ్రీరామ వినాయకుడు


గుంతకల్లు సోఫియా వీధిలో కొలువుదీరిన మట్టి వినాయకుడు


గుంతకల్లులో సరస్వతీ ఆకారంలో...


గుంతకల్లులో గడ్డి వినాయకుడు


గుత్తిఆర్‌ఎస్‌లో శంఖు ఆకారంలో వినాయకుడు


గుంతకల్లు ఆచారమ్మ కొట్టాలలో కొలువు దీరిన గణనాథుడు

జై గణేశా !

గుంతకల్లుటౌన్: వినాయక చవితి పండుగను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో పలు కాలనీల్లో వినాయకులను కొలువుదీర్చారు. రైల్వే క్రీడా మైదానం, వీవీ నగర్, ప్రభుత్వాసుపత్రి, గుత్తి రోడ్డులోని వినాయ క దేవాలయల్లో ఉదయం స్వామివారిక పంచామృతాభిషేకం, విశేష అలకంరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రూపాల వినాయకులను పలు కాలనీల్లో కొలువుదీర్చారు. మండపాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. రీగల్ థియేటర్ ఆవరణలో కమ్మ సేవా సంఘం ఆధ్వర్వంలో 12 అడుగుల శ్రీముఖ వినాయకుడు, ఎస్‌ఎల్‌వీ టాకిస్ రోడ్డులో అహల్యా శాప విమోచన శ్రీరామ వినాయకుడు, గుత్తి రోడ్డులోని వినాయక దేవాలయంలో శ్రీకృష్ణ వినాయకుడు, తిలక్‌నగర్‌లో సరస్వతీ వినాయకుడు, చైతన్య టాకీస్ వద్ద గడ్డి వినాయకుడు, కటిక వీధిలో తబళా వినాయకుడు, 60 అడుగుల రోడ్డులో ఏడుకొండల వినాయకుడు, సోఫియా వీధి, మిల్లు కాలనీ, పాతగుంతకల్లులో వినాయకులతో పాటు పలు కాలనీల్లో వినాయక విగ్రహాలను కొలువుదీర్చారు. కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీముఖ వినాయకున్ని జడ్పీ జిల్లా మాజీ చైర్మన్ కేసీ నారాయణ, డీస్పీ శ్రీధర్‌రావులు దర్శించుకున్నారు.

గుంతకల్లురూరల్: మండలంలోని కసాపురం, దోసలుడికి, గుండాల, కొంగనపల్లి, వైటీ చెరువు, పాతకొత్తచెరువు, దంచర్ల, తిమ్మాపురం, నక్కనదొడ్డి, నెలగొండ, పులగుట్టపల్లి, నాగసముద్రం, ఎన్ వెంకటాంపల్లి, జీకొట్టాల, తదితర పంచాయతీల్లో వినాయక చవితి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో కూడా వినాయక విగ్రహాలను కొలువుదీర్చి పూజలు చేశారు. జీ కొట్టాలలో స్వామివార్ల చేతిలో ఉంచిన లడ్డు ప్రసాదం వేలం పాట పోటాపోటీగా జరిగింది. గ్రామానికి చెందిన రామాంజినేయులు రూ. 30 వేలకు, పెద్దన్న రూ. 37 వేలకు దక్కించుకున్నారు.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్‌ఎస్ పట్టణాల్లో, చెట్నేపల్లి, సూరసింగనపల్లిలో శుక్రవారం వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలువీధుల్లో వినాయక విగ్రహాల మండపాలను ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని బండగేరిలో వేంకటేశ్వరస్వామి ఆలంకరణలో వినాయక విగ్రహాన్ని మండపంలో కొలువుదీర్చారు. గుత్తి ఆర్‌ఎస్‌లో హోరబ్ చర్చి ఏరియాలో శంఖు ఆకారంతో వినాయక విగ్రహాన్ని మండపంలో కొలువుదీర్చారు. విగ్రహాలు భక్తులను ఎంతో ఆకర్షించాయి. రైల్వే స్టేషన్‌వద్ద వినాయక విగ్రహాన్ని మండపంలో కొలువుదీర్చారు. మండపాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

గుత్తిరూరల్: మండలంలోని పెద్దొడ్డి, రజాపురం, కరిడికొండ, బ్రాహ్మణపల్లి, అబ్బేదొడ్డి, మాముడూరు, కొత్తపేట, ధర్మాపురం, జక్కలచెరువు, తొండపాడు, ఇసురాళ్లపల్లి, గొందిపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వీధుల్లో వినాయకుని మండపాపలల్లో కొలువుదీర్చి పూజించారు.

పామిడి: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం బొజ్జ గణపయ్యల సందడి నెలకొంది. పట్టణంలోని ప్రధాన వీధుల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం వినాయక విగ్రహాలు ఎక్కువగా కొలువుదీరాయి. పట్టణంలోని తగ్గుదేవాలయంలో జై గణేష్ ప్రభుత్వ వైద్యశాలలో వివిధ వైద్య సేవలందిస్తున్నట్లుగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ఎంతో ఆకట్టుకున్నాయి. టీచర్స్‌కాలనీలో మంజూ థియేటర్ వద్ద చేతిగాజులతో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన వేంకటేశ్వరస్వామి రూపంలో వినాయకుడు కొలువుదీరారు. బెస్తగేరులో కైలాస శివునిగా భగీరథుని తపస్సుకు గంగను విడుస్తున్న వినాయకుడు ఎంతగానో ఆకట్టుకున్నాడు.


గుంతకల్లు వినాయక దేవాలయంలో శ్రీకృష్ణుడి ఆకారం వినాయక విగ్రహం వద్ద భక్తులు



వైద్యసేవలందిస్తున్న వినాయకుడు(పామిడి)


గుంతకల్లులో రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన గణపతి


బండగేరిలో వేంకటేశ్వర స్వామి ఆకారంలో ...


గొందిపల్లిలో ప్రత్యేక అలంకరణలో వినాయకుడు


జక్కలచెరువులో పంచముఖి వినాయకుడిని కొలువుదీర్చిన దృశ్యం


గాజులతో తయారు చేసిన వినాయకుడు(పామిడి)


కలప రూపంలో వినాయకుడు(పామిడి)

వెండి వినాయకుడికి ప్రత్యేక పూజలు

గుంతకల్లు: పట్టణలోని శ్రీ కన్యకా పరమేశ్వరాదేవి ఆలయంలో కొలువైన వెండి వినాయకుడికి వినాయక చవితి సందర్భంగా ప్ర త్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం పదిన్నరకు వెండి వినాయకుడిని శాస్త్రోకంగా పూజలుచేసి చర ప్రతిష్ఠ చేశారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ అర్చనలు, సాయంత్రం అ భిషేకాలు, పూజలను చేశారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గం టల వరకూ ఆవోపా వినాయక ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, కుం కుమార్చనలు చేశారు. సాయంత్రం నుంచి రాత్రి వరకూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ఉదయం ఏడున్నరకు శ్రీ గణపతి, రుద్ర, వాస్తు పురష, నవగ్రహ, సర్వతోభద్రమండల దేవతా, శాంతి హోమాలను నిర్వహించి పూర్ణాహుతిచేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ పూజలను నిర్వహించారు. స్వామివారి ప్రసాదాన్ని వేలంవేశారు. మధ్యాహ్నం ఊరి విందు కార్యక్రమాన్ని చేపట్టారు. సా యంత్రం నుంచి రాత్రిదాకా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిచాయి. చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడికి కూడా పూజలను నిర్వహించారు. పండుగ సందర్భంగా కన్యకా అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకారాలుచేసి పూజలుచేశారు.


వెండి వినాయకుడి, మట్టి వినాయకుడికి పూజలు చేస్తున్న దృశ్యం ←

నేడు సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

హిందూపురం టౌన్ : ఉప్పర సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు ఉప్పర(సగర) సంఘం నాయకులు తెలిపారు. గత యేడాది పరీక్ష ఫలితాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు భగీరథ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సప్తగిరి కళాశాలలో ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని వారు తెలిపారు. ఉప్పర కులస్థులు అందరూ హాజరుకావాలని కోరారు.

'ప్రేమమూర్తి అడుగుజాడల్లో నడుద్దాం'



మున్సిపల్ కార్యాలయం ఎదుట నివాళి అర్పిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: విశ్వశాంతి కోసం ప్రేమ మూర్తి మదర్ థెరిస్సా అడుగుజాడల్లో నడుద్దామని సీడీపీఓ నాగమల్లీశ్వరి, ఎంజీఎం హెచ్ఎం జీవరత్నమ్మ పేర్కొన్నారు. స్థానిక మోతుకపల్లిలోని అంగన్ వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆధ్వర్యంలో శుక్రవారం మదర్‌థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంజీఎం హెచ్ఎం జీవరత్నమ్మ అలాగే మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న థెరిస్సా విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ శ్రీలత, సూపర్ వైజర్ దస్తగిరమ్మ, హెచ్ ఎం మల్లికార్జున, ముద్దుక్రిష్ణ, చిరంజీవి ఫ్యాన్స్ అమర్‌నాథ్, సుబ్రహ్మణ్యం, లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఉదయ్ కుమార్, ఇందాద్, బండ్లపల్లి జబీ, ముస్లిం నగారా అధ్యక్షుడు ఉమర్‌ఫరూక్, విద్యార్థి సంఘనాయకులు తదితరులు ఉన్నారు.

కిటకిటలాడిన చిన్న పిల్లల వార్డు





చిన్నారులను పరిశీలిస్తున్న డాక్టర్ కేశవులు, రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రి

హిందూపురం అర్బన్: నియోజక వర్గవ్యాప్తంగా జ్వరాలతో చిన్నారులు విలవిలలాడుతున్నారు. పట్టణం, పల్లెల్లో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం, పట్టణంలో ఫాగింగ్ చేపట్టక పోవడంతో దోమల తీవ్రత ఎక్కువై రోగాలు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పందుల సంచారం అధికమైందంటున్నారు. శనివారం ఒక్క రోజే 26 మంది చిన్నారులు జ్వరాలతో ఆసుపత్రిలో చేరారు. వీరిలో ఇద్దరికి డెంగీ ఉన్నట్లు నిర్ధారణ అయింది. చిన్నపిల్లల వార్డులో 30 మంచాలు ఉండగా ఒక్కో మంచానికి ముగ్గురు చిన్నారులు చొప్పున ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ వార్డులోనే 96 మంది జ్వరాలతో చికిత్సలు పొందుతున్నారు.

జాగ్రత్తలు పాటించకపోతే ఇబ్బంది తప్పదు

ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే ఇబ్బందులు తప్పవు. మంచినీటి పాత్రలపై సైతం మూతలు ఉంచాలి. డెంగీ దోమలు మంచినీటిలోనే వృద్ధి చెందుతాయి. అలాగే పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిలువ ఉండకుండా చేడాలి. పడుకునే సమయంలో దోమతెరలు, దోమల చుట్టలు వాడాలి.

- కేశవులు, సూపరింటెండెంట్

నవోదయలో బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం





విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న రంగనాయకులు, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

లేపాక్షి : చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో ముఖ్యమని బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు పేర్కొన్నారు. జవహర్ నవోదయ పాఠశాలలో శనివారం రీజనల్ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఐదు రాష్ట్రాల నుంచి ఎనిమిది క్లస్టర్లకు సంబంధించి 350మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు క్రీడా జ్యోతి వెలిగించి వాటిని ప్రారంభించారు. అనంతరం రంగనాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ప్రస్తుత తరుణంలో ఉద్యోగాలు పొందాలంటే క్రీడా సర్టిఫికెట్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రిన్సిపాల్ భాస్కర్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్నే కాకుండా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందిస్తాయన్నారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్ మాట్లాడారు. మొదట హాసన్, ఎర్నాకులం, కొప్పాళ్, మెదక్, కరేకల్, క్యాడికట్, చిత్రదుర్గ, తూర్పుగోదావరి, లేపాక్షి తదితర పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ముందుగా బాస్కెట్ బాల్‌లో చిత్రదుర్గ, తూర్పుగోదావరి జట్లు తలబడ్డాయి. మూడురోజులపాటు కొనసాగే ఈ క్రీడ ల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్పీ అశోక్‌కుమార్ చేతులమీదుగా బహుమతుల ప్రదానం చేయనున్నారు. అలాగే జాతీయస్థాయికి ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఎంఈఓ నాగరాజునాయక్, ఉపాధ్యాయ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే
కఠిన చర్యలు : ఎక్సైజ్ సీఐ

హిందూపురం టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. శనివారం గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించరాదంటూ ఎక్సైజ్ పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బెల్ట్‌షాపు లేని సమాజం ప్రగతికి సోపానమన్నారు. అక్రమ మద్యం విక్రయాలను ఆపేయాలని షాపుల యజమానులకు హెచ్చరించారు. నాటుసారా విక్రయిస్తే కేసులు నమోదుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జిలాన్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

పాంచజన్యలో గులాబీ రంగు దినోత్సవం

హిందూపురం అర్బన్: శాంతికి చిహ్నం గులాబీ రంగు అని పాంచజ న్య పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గులాబీ కలర్ దుస్తులు ధరించారు. తిను బండారాలను కూడా గులాబీ రంగులోనే తయారు చేసి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నందకుమార్, ఏఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, ఏహెచ్ఎం విజయేంద్ర, శశికళ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పరిగి : ఇటీవల బదిలీ అయిన మండ లంలోని విట్టా పల్లి, ఊటకూరు ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపా ధ్యాయులను శనివారం ఆయా పాఠశాలల్లో ఘనంగా సన్మానించారు. విట్టాపల్లిలో ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీదేవి, ఊటకూరులో శివన్న ను సన్మానించారు. హెచ్ఎం సుబ్రహ్మణ్యం, యూటీఎఫ్ కార్యదర్శి మహం తేశ్, హనుమంతరాయుడు, నరసింహమూర్తి తదిత రులు పాల్గొన్నారు.

హిందూపురం రూరల్ : ఇటీవల బదిలీ అయిన మండలంలోని పూలకుంట ప్రాథమిక, ఉన్నత పాఠశాలల బదిలీ ఉపాధ్యాయులు విశ్వేశ్వరయ్య, విజయరాణి, సునీత, విజయలక్ష్మిని శనివారం గ్రామ సర్పంచ్ హనుమంతరాయప్ప, పాఠశాల విద్యాక మిటీ చైర్మన్ రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జ్ ఎంఈఓ సురేష్ బాబు, హెచ్ఎంలు విజయ భాస్కర్, చంద్రమౌళి గుప్త తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : ఏడీజే

పరిగి : ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయం పొందేందుకు అవకాశం ఉంటుందని హిందూపురం ఏడీజే రామచంద్రమూర్తి పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరిగి, కొడిగెనహళ్లి గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీజే మాట్లాడుతూ... చిన్న చిన్న సమస్యలపై కోర్టుద్వారా న్యాయం పొందేందుకు వచ్చినవారు అవగాహన పెంచుకుని రాజీమార్గంలో వెళితే శ్రేయస్కరంగా ఉంటుందన్నారు. అందుకు ప్రత్యేక లోక్‌అదాలత్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక మెజిస్ట్రేట్ ఆనందతీర్థ, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి శారదారెడ్డి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజారెడ్డి, ఏపీపీ రాజశేఖర్, తహసీల్దార్ సుబ్బారెడ్డి, సీనియర్ న్యాయవాదులు రాచమం ద్రారెడ్డి, శ్రీరామిరెడ్డి, సిద్దు, సర్పంచ్ కిష్టప్ప, ఆర్ఐ హరతి, వీఆర్ఓ గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



పరిగిలో న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న న్యాయమూర్తులు

9న మెగా లోక్‌అదాలత్

దీర్ఘకాలంగా కోర్టుల్లో పరిష్కారం కాని కేసులు పరిష్కరించుకునేందుకు హిందూపురం కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 9న మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏడీజే తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో కక్షిదారులు రాజీపడి తమకేసులను సత్వరం పరిష్కారం చేసుకోవాలన్నారు.

లోకల్ గైడ్
localguide

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బఠాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.262.00, (బైవోల్టిన్) 346.00, గరిష్ఠం(సీబీ)425.00, (బైవోల్టిన్) 527.00, సగటు (సీబీ) 367.00, (బైవోల్టిన్)461.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి -2, **విష్ణు** - వివేకం, **గురునాథ్**- జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం, **లక్ష్మి** - అర్జున్‌రెడ్డి, **బాలాజీ** - ఆనందో బ్రహ్మ

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోండి

ఏర్పాట్లు పరిశీలించిన డీఎస్పీ

హిందూపురం టౌన్: పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ కరీముల్లాషరీఫ్ సూచించారు. ఆయన శనివారం రాత్రి పలు వినాయక విగ్రహాల వద్ద ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. ఆదివిధంగా నిమజ్జనం ముగిసేవరకు పట్టణంలో ప్రత్యేక నిఘా ఉంచాలని సీఐలకు ఆదేశించారు. రాత్రి సమయంలో విగ్రహాల వద్ద కమిటీ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. అంతేకాకుండా ప్రత్యేక పోలీస్ సిబ్బందిని ఇక్కడికి రప్పించామని తెలిపారు. ఆయన వెంట సీఐ మధుభూషణ్, ఈదుర్‌బాషా ఉన్నారు.

నిబంధనల మేరకు వాటర్ క్యాన్స్ విక్రయించాలి

- హిందూపురం ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ శంకర్

అనంతపపురం కార్పొరేషన్ : హిందూపురంలో నిబంధనల మేరకు వాటర్‌క్యాన్స్ ఇతర తాగునీటి బాటిళ్లు, ప్యాకెట్లను విక్రయించాలని తూనికలు కొలతలశాఖ హిందూపురం ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ శంకర పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ....హిందూపురంలో నిబంధనలకు విరుద్ధంగా వాటర్‌క్యాన్స్ బాటిళ్ల విక్రయిస్తున్నార న్నారు. క్యాన్స్ బాటిళ్లపై తయారీదారుడి పేరు, చిరునామా, ధరలు, తయారీ తేదీ, కంప్లైంట్ ఫోన్ నెంబర్లు వేయకుండా విక్రయిస్తున్నారన్నారు. ఇది తూనికలు కొలతలశాఖ నిబంధనలకు విరుద్ధమన్నారు. నిబంధనలు ఉల్లంఘించి వాటర్ క్యాన్స్, బాటిళ్ల విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిపై కేసు నమోదు చేయాలి : ఎంఎస్ రాజు

చిలమత్తూరు : ఇటీవల దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్‌రాజు డిమాండ్ చేశారు. చిలమత్తూరు మండలంలోని కొడికొండ చెక్‌పోస్టులోని పర్యాటక రెస్టారెంట్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితుల పట్ల మంత్రి అనుచిత వ్యాఖ్యలపై అభ్యంతరం వ్య క్తంచేశారు. పోలీసులు మంత్రిపై కేసు నమోదు చేయకపోతే ఈనెల 5న అనంతపురంలో బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గంలో ఈనెల 31న అంబేద్కర్ విగ్రహావిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కుంటిమద్ది ఓబులేసు, జిల్లా కార్యదర్శి బండి నరసింహులు, స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు కదిరప్ప, గోవిందు, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్ గడువు పొడగింపు

హిందూపురం అర్బన్: అంబేద్కర్ ఓపన్ యూనివర్శిటీ అడ్మిషన్ తేదీ గడువును పొడగిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బోజప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీకి సంబంధించి మొదట సంవత్సరం అడ్మిషన్‌ను సెప్టెంబర్ 7వ తేదీ వరుకు పొడింగించినట్లు తెలిపారు. అభ్యర్థులు గమనంచి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతు సేవలో రెవెన్యూశాఖ

లేపాక్షి : మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామంలో శనివారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల నుంచి పాసుపుస్తకాల కోసం ఐదు అర్జీలు అందినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఎనిమిది మంది రైతులకు కొత్త పాసుపుస్తకాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


సూరప్పకట్ట వద్ద 20 అడుగుల భారీ మహాగణాధిపతి


లేపాక్షి రోడ్డులో గరుక్మంతునిపై ..


జాంబవంతుడిపై..


చిలమత్తూరులో...


సాధుచెట్టి సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన 20 అడుగుల భారీ విగ్రహం

వాడవాడలా వెలసిన గణనాథుడు


వాసవీసేవా సమితి గణపతి

హిందూపురం అర్బన్: ప్రథమ పూజ అందుకునే విఘ్న రాజా.. మా విఘ్నాలు తొలగించు.. అంటూ భక్తులు గణనాథుడిని వేడుకున్నారు. పట్టణంలో శుక్రవారం దాదాపు 160 కి పైగా వినాయక ప్రతిమలు ప్రతిష్టించారు. ఉదయాన్నే మండపాల వద్దకు పిల్లలు, పెద్దలు భారీగా తరలివచ్చి స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో గణనాథుడికి గరిక, పత్రి, పూలు, పండ్లు సమర్పించారు. సూరప్ప కట్ట వద్ద ఏర్పాటు చేసిన 20 అడుగుల మహా గణాధిపతికి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు అంబికా లక్ష్మీనారాయణ, వాల్మీకి సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ, విగ్రహ నిర్వాహకులు వైటీపీ శ్రీనివాసులు, నాగరాజు, వైటీపీ వెంకటరమణ రెడ్డి, డీఈ రమేష్, నింకంపల్లి రామాంజి, తిమ్మారెడ్డి తదితరులు పూజలు చేశారు. అలాగే సాధుచెట్టి సంఘం ఆధ్వర్యంలో 20 అడుగుల భారీ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఆ సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి, శివకుమార్, నర్సోజీ, బాచి, లక్ష్మీనారాయణ, వెంకటేష్, త్రిమూర్తి, వేణు తదితరులు ప్రతిష్ఠించారు. త్యాగరాజనగర్‌లో విష్వక్సేన వినాయక సేవాస మితి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లేపాక్షి రోడ్డు లో వల్లభ గణపతికి సునీల్‌శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఆకట్టుకున్న ఐక్యత వినాయకుడు

పట్టణ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు ఐక్యతతో విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్వ మతాలకు దేవుడు ఒక్కడే అని చాటారు. ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ చమన్ హజరయ్యారు. ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు కలిసికట్టుగా ప్రతి పండుగను జరుపుకోవాలని సూచించారు.

హిందూపురం రూరల్‌లో...

హిందూపురం మండలంలోని 14పంచాయతీ పరిధిలో పల్లెపల్లెన గణనాథుడు కొలువుదీరి విశేష పూజలు అందుకుంటున్నాడు. మండల వ్యాప్తంగా చలివెందుల, బాలంపల్లి, ఎంబీరేపల్లి, మణేసముద్రం, మలుగూరు, కగ్గల్లు, పూలకుంట, కొటిపి, గోళ్లాపురం, కిరికెర, మిట్టమీదపల్లి, బేవనహళ్లి, సంతేబిదునూరు, తూమకుంట, చౌళూరు, పంచాయతీ పరిధిలో 128గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. మణేసముద్రం పంచాయతీ గ్రామాల్లో శనివారం గణేష్ నిమజ్జనం నిర్వహించగా మిగిలిన గ్రామాల్లో ఆది, సోమవారాల్లో నిమజ్జనం చేయనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు తెలిపారు.

నిమజనాన్ని ప్రశాంతంగా జరుపుకోండి

మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని రూరల్ ఎస్ఐ ఆంజనేయులు కోరారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటివ్వకుండా చూడాల సర్పంచులకు సూచించారు. నిమజ్జన కార్యక్రమం సాయంత్రం 7గంటలలోపే ముగియాలని ప్రజలకు సూచించారు.

చిలమత్తూరులో...


మండలంలోని ప్రజలు వినాయక చవితి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వాడవాడలా యువత వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. మండలంలోని చాగలేరు, సోమఘట్ట, పలగలపల్లి, నేసేవాండ్లపల్లి, మరుసలపల్లి, కొడికొండ తదితర గ్రామాల్లో శనివారం గణేష్ నిమజ్జనం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా నీరు అందుబాటులో లేకపోవడంతో ట్యాంకర్లు, వ్యవసాయబోర్ల ద్వారా గుంతల్లో నీరు వదిలి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

లేపాక్షి : వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వివిధ రూపాల్లో బొజ్జ గణపయ్యలు కొలువుదీరారు. ముఖ్యంగా యువత గణపయ్యలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.


ఆంజనేయ స్వామి ఆకారములో కొలువుదీరిన ఘణనాథుడు


విష్వక్సేన వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో


మిట్టమీద పల్లిలో వెలసిన గణనాథుడు




ముద్దిరెడ్డిపల్లి ఐక్యత గణనాథుడు


శ్రీకంఠపురం మూషికవాహనుడు


మేళాపురంలో...


ముద్దిరెడ్డిపల్లిలో పులివాహనుడిగా...

మొరాయించిన సర్వర్.. ఇబ్బందులు పడ్డ రైతులు

తనకల్లు : కరువు రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శనివారం మండల కేంద్రమైన తనకల్లులోని వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు గుమికూడారు. సర్వర్ మొరాయించడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల దాకా వేచి ఉన్న రైతులు సర్వర్ పనిచేయక పోవడంతో ఉసూరుమంటూ వెను దిరిగి వెళ్లిపోయారు.

మొక్కలు నాటిన రిటైర్డ్ ఉద్యోగులు



కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు

కదిరిఫీచర్స్ : పర్యావరణ పరిరక్షణకు విశ్రాంత ఉద్యోగుల నడుం బిగించారు. కదిరిలోని బంగారులక్ష్మణ్ కాలనీలో నివాసముంటున్న ఆర్టీసీ, టెలిఫోన్ శాఖలో పని చేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులు శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వారంతా 70 సంవత్సరాలు సమీపిస్తున్న వారే. అటవీశాఖ నుంచి తెచ్చిన దాదాపు 200 మొక్కలను వినాయక చవితి పండుగ పురస్కరించుకుని శుక్ర, శనివారాల్లో కాలనీ సమీపంలోని గుట్ట ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గుంపు గోపాలక్రిష్ణ, వెంకటరమణ, నాయుడు, బాష, ఎం శంకరప్ప, టెలిఫోన్ శాఖ రిటైర్డ్ ఉద్యోగి కామన్న పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించండి

తనకల్లు : పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు వేయించుకోవాలని తనకల్లు పశువైద్య సంచాలకుఢి డాక్టర్ శివప్రసాద్‌రాజు తెలిపారు. మండలంలోని రాచువారిపల్లిలో గాలికుంటువ్యాధి 24వ తేదీ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 38 పాడి పశువులకు టీకాలు వేశారు. సెప్టెంబర్ నెల 25వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జ్వరాల బారిన జనం

ఆస్పత్రిలో వేధిస్తున్న సిబ్బంది కొరత




కొక్కంటి ఆసుపత్రిలో వైద్యం నిర్వహిస్తున్న దృశ్యం,తనకల్లు 30 పడకల ఆసుపత్రిలో జ్వరపీడితులకు వైద్యం

తనకల్లు : మండల పరిధిలో ప్రజలు తీవ్ర జ్వరాల బారిన పడి అల్లాడి పోతున్నారు. ఈ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ప్రాథమిక వైద్యశాల పేద ప్రజలకు ఉపయోగపడక పోగా.. వైద్యం కోసం దూర ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఇందువల్ల వైద్యం చేయించుకోవడానికి అప్పులు చేయాల్సిన పరిస్థితి ప్రజలకు ఏర్పడుతోంది. మండలంలోని వివిధ గ్రామాలలో నెల రోజులుగా మండలంలో జ్వరాలు తీవ్రంగా ప్రబలుతున్నాయి. ఏ గ్రామంలో చూసినా జ్వరపీడితులు కనపడుతున్నారు. ఇటీవల చిరుజల్లులు పడుతుండటంతో గ్రామ పంచాయతీలు సరైన మురికి కాలువలు ఏర్పాటు చేయక పోవడం వల్ల ఎక్కడ నీళ్ళు అక్కడే ఆగిపోయి దోమలు పెరిగి రోగాలకు కారణమవుతున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జ్వరాలు పెరిగి ప్రతి రోజూ ఆసుపత్రులకు వందల సంఖ్యలో రోగులు వస్తున్నా రు. ప్రభుత్వ ఆసుపత్రి రోగులతో కిటకిటలాడి పోతున్నాయి. కొందరు రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళితే సరిగ్గా వైద్యం చేయరన్న కారణంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా.. కేవలం కాంట్రాక్ట్ ఒక డాక్టర్ ఒకరితోనే నెట్టుకొను న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆసుపత్రికి ప్రతి రోజూ 150 నుంచి 200 మంది జ్వరపీడిత బాధితులు తరలివస్తున్నారు. వీరికి రక్తపరీక్షలు చేసే టెన్నీషియన్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తనమూనాలు సేకరించి మండల కేంద్రమైన తనకల్లులోని 30 పడకల ఆసుపత్రికి పంపుతున్నారు. అక్కడ కూడా ప్రతి రోజూ 350 నుంచి 400 పైన జ్వరబాధితులు తరలిరావడంతో ఎవరికి రక్తపరీక్ష చేయాలో తెలియని అయోమయ పరిస్థితి అక్కడి వైద్యులకు నెలకొంది. ప్రస్తుతం పెరుగుతున్న రోగుల సంఖ్యను బట్టి ఉన్నత వైద్యాధికారులు తగు ఏర్పాట్లను చేయాల్సి ఉంది.

సిబ్బంది కొరత ఉంది



మండలంలో జ్వరాలు ప్రబలడం, ఆసుపత్రికి అధిక సంఖ్యలో రోగులు వస్తున్న మాట వాస్తవమే. అయితే ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉంది ఈ పరిస్థితుల్లో మాకు కూడా ఏమి చేయాలో పాలుపోకుండా ఉంది. ముఖ్యంగా రక్తపరీక్షలు చేసి, జ్వర నిర్ధారణకు టెక్నీషియన్ అత్యంత ముఖ్యమే. అయినా ఆ పోస్టు ఖాళీగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయ.

- డాక్టర్ వెంకటరమణ, పీహెచ్‌సీ, కొక్కంటి

లోకల్ గైడ్

localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.22, టమోటా 45, బెండ 30, బీరకాయ 30, కాకరకాయ 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 65, ముల్లంగి 40, పచ్చిమిర్చి 30, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - వివేకం, రాధిక - వీఐపీ-2
వేమల - అర్జున్‌రెడ్డి , మౌనిక - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి టౌన్ : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా ఆదివారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

నల్లచెరువు సింగిల్ విండో అధ్యక్షుడిగా రాయల్ వేణు


రాయల్ వేణును అభినందిస్తున్న టీడీపీ నాయకులు

నల్లచెరువు : నల్లచెరువు సింగిల్ విండో అధ్యక్షుడిగా కల్లిపల్లికి చెందిన రాయల్ వేణు శనివారం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. జిల్లా కోఆపరేటివ్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫీసర్, ఎన్నికల అధికారి మధుసూదన్‌రెడ్డి, వన్నూరుస్వామి రాయల్‌వేణు చేత సొసైటీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సొసైటీ అధ్యక్షుడిగా గతంలో తెలుగుదేశం పార్టీకి చెందిన అంజనప్ప నాలుగేళ్లు కొనసాగారు. ఎన్నికల సమయంలో చేసుకున్న ఒప్పందం మేరకు మే 25న రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఉపాధ్యక్షుడిగా ఉన్న వేణు ఇన్‌చార్జ్ అధ్యక్షుడిగా కొనసాగుతూ వచ్చారు. అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలకా వేణును సభ్యుటు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను మండలంలోని టీడీపీ నాయకులు, ఎంపీపీ తాటిచర్ల మాబూసాబ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు బషీర్ అహమ్మద్, మండల కన్వీనర్ దాదెం శివారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అబ్దుల్‌ఖాదర్, నాగభూషణం నాయుడు, అశ్వత్థనాయుడు, అంజనప్ప, కొండ వెంకటరమణ, మణికంఠనాయుడు, బేకరీ నాగరాజు, ఆదెప్ప, జక్కా లక్ష్మీనారాయణ తదితరులు ఆయనను ప్రత్యేకంగా కలసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వెంకటరమణ, శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పదవిలో ఉన్నంత కాలం ఉచితంగా బియ్యం పంపిణీ'

నల్లచెరువు : పదవిలో ఉన్నంత కాలం సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహించే చౌకధాన్యపు డిపో నుంచి లబ్ధి పొందే ప్రతి వ్యక్తికి ఉచితంగా బియ్యం పంపిణీ చేయనున్నట్లు రాయల్‌వేణు ప్రకటించారు. శనివారం అధ్యక్షు డిగా ఎన్నికైన అనంతరం మాట్లాడుతూ తమ సొసైటీ పరిధిలో నిర్వహించే చౌకధాన్యపు డిపో నుంచి 540 బియ్యం కార్డులకు తన వంతు సాయంగా ఉచితంగా బియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. తాను పదవిలో ఉన్నంత కాలం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతానన్నారు. సొసైటీ పరిధిలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కృషి చేస్తానన్నారు. కొత్త పంట రుణాలు మంజూరుకు ప్రయత్నిస్తానని తెలిపారు. కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, మంత్రి పరిటాల సునీత సహకారంతో పాలక వర్గ సభ్యులను కలుపుకుని సొసైటీ అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శంకర, దేవలం వేణు, ప్రసాద్, చలపతి, తలమర్లవాండ్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

తనకల్లు : స్థానిక ఎక్సైజ్ పోలీసుస్టేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. నాటుసారా తయారీని వెంటనే ఆపివేయాలన్నారు. బెల్టుషాపులు నిషేధం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా నాటుసారా, బెల్టుషాపులు నిర్వాహకులు ఉన్నట్లు అయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆశాఖ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్లు అయితే 9440903070 నెంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఊడిన పాఠశాల పైకప్పు పెచ్చులు, తీర్లు

నంబులపూలకుంట : మండల కేంద్రంలోని మెయిన్ స్కూల్ లో ఇటీవల కురిసిన వర్షానికి పాఠశాల పైకప్పు పెచ్చులు, తీర్లు ఊడిపోయాయి. గతంలో 'భయం భయంగా' అంటూ పాఠశాల దుస్థితిపై ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. శనివారం ఉపాధ్యాయులు ఉదయం పాఠశాల తలుపులు తెరువగా పెచ్చులు, తీర్లు ఊడి కింద పడిన విషయం గమనించారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం దాపురిస్తుందోనని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. నూతన భవనం నిర్మించక పోతే పాఠశాలే కూలిపోయే పరిస్థితి ఉందన్నారు. ఇలాగే ఉంటే విద్యార్థులకు విద్యను ఎక్కడ బోధించాలో తెలియడం లేదన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడా సరైన ప్రదేశం లేదన్నారు. అధికారులు స్పందించి వెంటనే నూతన భవనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలన్నారు.

కుర్చీలు మీద పడి వ్యక్తికి గాయాలు

కదిరిటౌన్ : కదిరి వెలుగు కార్యాలయం సమీపంలో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న నరసింహులుపై కుర్చీలు పడి తీవ్రంగా గాయపడ్డాడు. కొండమనాయునిపాలెం నుంచి కదిరికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ముందు వెళ్తున్న ఆటోలోని కుర్చీ బండెల్ ద్విచక్ర వాహనంలో వస్తున్న నరసింహులుపై పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

నేటి నుంచి ఆర్టీసీలో కార్గో సేవలు : డీఎం

కదిరిఅర్బన్ : కదిరి ఆర్టీసీ డిపోలో ఆదివారం నుంచి కార్గో సేవలు ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ డీఎం సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ కార్మికులతో డీఎం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఆర్టీసీలో కొనసాగుతున్న పార్శిల్ రవాణా సంస్థ ఏఎన్ఎల్ సంస్థ గడువు శనివారంతో ముగిసిందన్నారు. కావున ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా అంకిత భావంతో ఈ కార్గో సేవలను ప్రయాణికులకు చేరువగా తీసుకెళ్లాలన్నారు. కార్గో సేవల సమాచారం కోసం నెంబర్లు 7382862200, 965278 8939కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హరిమోహన్, నారాయణ స్వామి, వేమారెడ్డి, హంపన్న, కార్గో సిబ్బంది ఉమాదేవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

తనకల్లు : మండల పరిధిలోని కోటూరుకు చెందిన వివాహిత మహిళ భవానీ (24) ఈ నెల 18 న ఇంటిలో కిరోసిన్ దీపం వెలిగిస్తూ గాయపడింది. ఆమెను 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సల కోసం కదిరి నుంచి తిరుపతికి తరలించారు. ఈ విషయంపై తనకల్లు పోలీసులు కేసు నమోదు చేశారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. కాగా మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం భవానీ మృతదేహానికి తిరుపతిలో పోస్టుమార్టం నిర్వహించి అనంతరం కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వృథాగా ప్రవహిస్తున్న తాగునీరు

నంబులపూలకుంట : మండల కేంద్రంలో పైపు లైన్ పగిలిపోవడంతో వృథాగా తాగునీరు ప్రవహిస్తోంది. పాలకులు, అధికారులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరించడంపై పలు విమర్శిస్తున్నారు. ఓవర్‌హెడ్ ట్యాంక్ సమీపంలో పైపులైన్ పగిలిపోగా మరమ్మతు లకు నోచుకోక పోవడంతో నీరు రెండు రోజులుగా నీరు వృథాగా రోడ్లు వెంబడి ప్రవహిస్తోంది.



రోడ్డుపై వృథాగా వెళ్తున్న నీరు

ఎన్పీకుంట నూతన ఎంపీడీఓగా వెంకట్రామిరెడ్డి

నంబులపూలకుంట : మండల నూతన ఎంపీడీఓగా వెంకట్రామిరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న యోగీశ్వరరెడ్డి యాడికి మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వెంకట్రామిరెడ్డి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్రామిరెడ్డికి ఈఓఆర్‌డీ కమలాబాయి, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, ఏపీఓ రమణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రమేష్‌రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.


సింహకోటలో మట్టి కొలువుతీరిన 25 అడుగుల భారీ వినాయకుడు


ఎర్రకోటలో నటరాజ స్వామి అలంకరణలో ...



శివాలయంలో మహావిష్ణువు అలంకరణలో...


శివాలయం ఎదుట రకరకాల పుష్పాలు, మొక్కల ఏర్పాటు


వేమారెడ్డి సర్కిల్‌లో త్రివర్ణ ఆకారంలో ...


ఎన్పీకుంటలో విశేష పూజలు అందుకుంటూ...


కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లిలో...


బాలప్పగారిపల్లిలో ...

కదిరిటౌన్ : కదిరి పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా 113 వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. పట్టణంలోని సింహకోట, శివాలయం, ఎర్రకోట, రైల్వేసేషేన్‌రోడ్డు, వేమారెడ్డి సర్కిల్, టవర్‌క్లాక్, అడపాలవీధి, అమీన్‌నగర్, ఎన్‌జీవో కాలనీ, నిజాంవలి కాలనీ, మశానంపేట, గంగిరెడ్డిపల్లి కాలనీ, ఫైర్‌స్టేషన్ వీధి, రాధాక్రిష్ణవీధి, మారుతీనగర్, రాజేంద ప్రసాద్‌వీధి, వీవర్స్ కాలనీ, మూర్తిపల్లిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గంగిరెడ్డిపల్లి కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కదిరిరూరల్‌లో... మండల పరిధిలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉపాధినిమిత్తం బెంగుళూరు, హైదరా బాద్ తదితర నగరాలకు వలస వెళ్లిన వారంతా స్వగ్రామా లకు తిరిగి రావడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. మండలంలోని కుమ్మర వాండ్లపల్లి, బాలప్పగారిపల్లి, పట్నం, కాళసముద్రం, మొటుకుపల్లి, ముత్యాలచెరువు, కొండమనా యునిపాళ్యం, బ్రాహ్మణపల్లి, చెర్లోపల్లి తదితర గ్రామాల్లో యు వకులు విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్ర మాలు గ్రామస్థులను ఆకట్టుకుంటున్నాయి.

గాండ్లపెంటలో.. వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా గణనాథులు కొలువుదీరారు. మండలంలోని రెక్కమాను, గాండ్లపెంట, తాళ్ల కాలువ, కటారుపల్లి, వంకపల్లి, మల్లమీదపల్లి, కరణంవారిపల్లి, వేపులకుంట, ద్వారానాల, గొడ్డువెలగల గ్రామాల్లో వేద పండి తుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యువకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఊరూరా కొలువు దీరిన
ఉండ్రాలయ్య..!

తలుపులలో.. వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని అనేక గ్రామాల్లో వినాయక విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలిజిపేట శ్రీరామ దేవాల యం ఆవరణంలో 16 అడుగుల ఎత్తు గల మూడు శిరస్సుల వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అలాగే ఎగువపేట, మె యిన్ బజార్, కుమ్మరపేటలో విగ్రహాలను ఏర్పాటుచేశారు. జడ్పీటీసీ సభ్యుడు సురేంద్రరెడ్డి, వేపమానిపేట సర్పంచు పురుషోత్తం రెడ్డి, నాయకులు శంకర్‌వీరప్రసాద్ పాల్గొన్నారు.

తనకల్లు : వినాయక చవితి పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణపయ్యలు కొలువుదీరారు. విగ్రహాల ఏర్పాటులో యువకులు అధికంగా పాల్గొన్నారు.

నంబులపూలకుంట : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శుక్రవారం మండలంలో గణనాథులు కొలువుదీరారు. మండల కేంద్రంలోని చాకలిబజారు, కల్లు అంగడి వీ. ది, పోలీసుస్టేషన్, ఇందిరా కాలనీ, అంబేద్కర్ కాలనీతో పాటు వంకమద్ది, ఎన్‌రెడ్డివారిపల్లి, చీమలచెరువుపల్లి, యర్రవంకలవారిపల్లి, మరికొమ్మదిన్నె, తూర్పునడింపల్లి, గౌకనపల్లి, వెలిచెలమల, గోపాలపురం, మేకలచెరువు, తిమ్మమ్మమర్రిమాను, పెడబల్లి, గ్రామాల్లో వివిధ అలంకరణలో గణనాథులు పూజలు అందుకుంటున్నారు.


రైల్వేస్టేషన్ రోడ్డులో అశ్వ వాహనంపై...


తలుపుల తూపల్లిలో ప్రత్యేక పూజలు


గాండ్లపెంట మండలం రెక్కమానులో...

ఘనంగా నిమజ్జనం

నంబులపూలకుంట : మండలంలోని గూటిబైలు గ్రామంలో శనివారం గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఎద్దుల వేదవతి వినా యకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. బాణసంచా పేలుస్తూ.. తప్పెట్లు కొడుతూ... గ్రామంలో గణనాథుడిని ఊరేగించి కడప జిల్లా వెలిగల్లు ప్రాజెక్టులో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శ్రీనివాసులు, రమణ, యోగీశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..
మండలంలోని కే పూలకుంట, సంజీవపల్లిల్లో శనివారం గణేష్ నిమజ్జన కా ర్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో గణనాథులను గ్రామంలో ఊరేగించారు. బాణాసంచా పేల్చుతూ, డప్పులు వాయిస్తూ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు బాలక్రిష్ణ, బాలాజీ, ప్రశాంత్, గౌతమ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తలుపులలో..
మండలంలోని బీ కొత్తపల్లి , శిద్దుగూరుపల్లి, రెడ్డివారిపల్లి , బత్రేపల్లి, గరికపల్లి తదితర గ్రామాల్లో శనివారం బొజ్జగణపయ్యకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సమీపంలోని కుంటలలో నిమజ్జనం చేశారు. ఈ గ్రామోత్సవాల్లో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగులు చల్లుకున్నారు. బీ కొత్తపల్లి, శిద్దుగూరు పల్లి, రెడ్డివారిపల్లి విగ్రహాలను సమీపంలో నీరు లేక పోవడంతో బత్రేపల్లి అడవిలోని తమ్మిశెట్టి చెరువులో నిమజ్జనం చేశారు.

కిటకిటలాడిన ఖాద్రీ ఆలయం

కదిరిటౌన్ : కదిరి పట్టణంలోని శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక అలంకరణ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కర్నాటక, చిత్తూరు, కదిరి పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరై శ్రీవారిని దర్శించుకున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆలయ ఆవరణం అంతా భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డి, పాలక వర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


శ్రీవారి దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు


నల్లచెరువు కే పూలకుంటలో నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

రేపు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

అమరాపురం: మండల పరిధిలోని కే.శివరం, నిద్రగట్ట గ్రామాల రైతులకు సోమవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో ప్రత్యామ్నాపంటల సాగు కోసం ఉలవ, మొక్కజొన్న వంటి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఏఓ షేకన్న తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తీసుకురావాలని బయోమెట్రిక్ ద్వారా ప్రత్యామ్నాయ విత్తనాలు అందించనున్నట్లు తెలిపారు. ఇంత వరకు వేరుశనగ తీసుకోని రైతులు మాత్రమే ఈ ప్రత్యామ్నాయ విత్తనాలను తీసుకువెళ్లాలని కోరారు.


రేపు సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు

మడకశిర అర్బన్: మడకశిర మున్సిపాల్టీ పరిధిలో 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ,ఎస్టీ, బీసీ,కాపు, ముస్లిం మైనారిటీ, బీసీ ఫెడరేషన్ సబ్సిడీ రుణాల కోసం ఈ నెల 28న ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంట లకు నిర్వహించే ఈ ఇంట లబ్ధిదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

29న అమరాపురంలో..

అమరాపురం: ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొ రేషన్ రుణాల కోసం ఈ నెల 29న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామా రావు శనివారం తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు నిరుద్యోగ యువతీ, యువ కులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్‌లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఉదయం 11 గంట లకు వలస సిండికేట్ బ్యాంక్, బసవనపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పరిధిలో దరఖాస్తులు చేసు కున్న వారు హాజరు కావాలన్నారు.

వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపతి


అమరాపురంలో నిమజ్జనానికి తరలిపోతున్న వినాయకుడు



గుండుమల , పావగడ రోడ్డు, అగళి, అమరాపురం మండలాల్లో కొలువుదీరిన గణపయ్యలు , షిర్డిసాయినాథుని ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడు

గుడిబండ: మండలంలోని రాళ్లపల్లి, జమ్మలబండ, గుడిబండ, కరికెర, చిగతుర్పి, కేఎన్‌పల్లి, తదితర పంచా యతీ గ్రామాలలో వినా యకచవితిని పురస్కరించకుని గణపయ్యలను ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

మడకశిర టౌన్: మడకశిర పట్టణంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన బొజ్జగణపయ్యలకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పావగడ రోడ్డు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద విశేష పూజలు, అర్చనలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహించారు. యువత ఆనం దోత్సవాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అగళి: మండలంలో వినాయచవితి పండుగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో రెండు, మూడు చొప్పున వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసి యువత పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు గణపయ్యలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

అమరాపురం: మండల కేంద్రంలోని చోళమాంబదేవా లయం ఆవరణంలో ఏర్పాటుచేసిన వినాయకుడు, డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుల నిమజ్జన కార్యక్రమంలో శనివారం వైభవంగా జరిగింది. సాయంత్రం వినాయకుడిని విశేషంగా అలంకరించి మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం పట్టణ సమీపంలోని బావిలో నిమజ్జనం చేశారు. వినాయక చవితిని పుస్కరించుకుని గణప య్యలు వాడవాడల కొలువుదీరాయి. 3,5,9 రోజులలో నిమజ్జనం చే యను న్నట్లు వినాయక సేవాసమితి సభ్యులు తెలిపారు.

ఘనంగా కొల్లాపురి లక్ష్మీదేవి ఉత్సవాలు

రొళ్ల: మండలంలోని ఆర్.రంగాపురం గ్రామంలో శనివారం ఘనంగా కొల్లాపురిమహాలక్ష్మీదేవి ఉత్సవాలు నిర్వహించారు. రత్నగిరిలో వెలసిన అమ్మవారిని గ్రామస్థులు ఊరేగింపుగా ఆర్.రంగాపురం గ్రామానికి తీసుకువచ్చారు. గ్రామం నడిబొ డ్డున అమ్మవారిని కూర్చోబెట్టి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జ్యోతులు మోశారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ప్రతి ఒక్కరు సేవాభావం అలవరచుకోవాలి : ఎస్ఐ

అమరాపురం: ప్రతి ఒక్కరు సేవాలభావం అలవరచుకుని తాము సంపాదించిన దానిలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, అనాథలకు, చేతకాని వారికి, నిసహాయులకు అందించడంలో ఎంతో మానసిక తృప్తి ఉం టుందని ఎస్ఐ వెంకటస్వామి పే ర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని దేవాగనపల్లి గ్రామంలో వినాయకసేవా సమితి సభ్యులు దాదాపు రూ.10వేల విలువచేసే నోటు పుస్తకాలను, ఇంగ్లీష్‌మీడియం పాఠ్యపుస్తకా లను గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగప్ప, ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.



తాగునీటి వృథాను అరికట్టండి

మడకశిర అర్బన్: పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌ల్లోనూ, మున్సిపాల్టీ పరిధిలోని బేగార్లపల్లి వద్ద బోరుకు అమర్చిన పైపు ద్వారా నీరు లీకై వృథా అవుతోంది. తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

గుడిబండ: ప్రజా ఆరోగ్యం కోసం టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న పేర్కొన్నారు. మండలంలోని జమ్మలబండలో శనివారం స్థానిక జడ్పీటీసీ శ్రీనివాస మూర్తితో కలిసి మరుగుదొడ్ల నిర్మాణం కోసం భూమి పూజాకార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు మరుగుదొడ్లను నిర్మించుకుని స్వచ్ఛతను కాపాడు కోవాల్సిన బా ధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సన్నీరప్ప, సర్పం చ శ్రీనాథ్, ఎంపీటీసీలు వెంకటేష్, నజీర్, నాయకులు నర సింహ మూర్తి, ఉగ్రనరసింహప్ప, సింగిల్ విం డో ఉపాధ్యక్షుడు నాగభూ షణ , జయరాం, ఎంపీడీఓ శివయ్య, ఏపీఓ మంజునాథ్ పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

మహిళా సంఘాల ద్వారా అవెన్యూప్లాంటేషన్

మడకశిర రూరల్: మహిళా సంఘాల ద్వారా అవెన్యూప్లాంటేషన్ చేపడుతున్నట్లు వెలుగు ఏపీఎం గోవిందప్ప తెలిపారు. శనివారం కల్లుమర్రి పంచాయతీ కేంద్రంలో మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. మహిళా సం ఘాలు ఆయా గ్రామాల పరిధిలో రోడ్డుకు ఇరు వైపు కిలో మీటరు చొప్పున అవెన్యూప్లాంటేషన్ చేపడు తున్నట్లు తెలిపారు. గ్రామాలలో పశుగ్రాసక్షేత్రాలను కూడా ఏర్పా టు చేసి రైతులకు గడ్డిని మహిళా సంఘాల ద్వారా అందిం చనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సంరక్షణతోనే మానవాళికి మనుగడ

మడకశిర రూరల్: నీటి సంరక్షణతోనే భవిష్యత్ తరాలవారికి మనుగడ అని ఆర్డీటీ ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వర రావు, ఎస్‌టీ ఎల్ హరివేంద్ర తెలిపారు. శనివారం కంఠీపురం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో నిర్మించిన నీటి కుంటను గ్రామానికి అంకితం చేశారు. నీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరుకృషి చేయాలన్నారు. ఈకార్యక్ర మంలో ఆర్డీటీ ఇంజనీరు శ్రీనివాసులు, గ్రామస్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల జీవన స్థితిగతులు మార్చడమే నిజమైన అభివృద్ధి : ఎమ్మెల్సీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్: ప్రజల జీవన స్థితిగతులు మార్చడమే నిజమైన అభివృద్ధి అని, ప్రజాసేవలో ఉంటూ ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్లే వారిని ప్రభుత్వం మరింత ప్రోత్సహి స్తోందని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. శుక్ర వారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆర్ఎంపీ డా క్టర్ల జిల్లా అధ్యక్షుడైన ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని ని యోజకవర్గంలోని ఆర్ ఎంపీ డాక్టర్లు ఘనంగా స న్మానించారు. ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజాసేవ వల్లే శా శ్వత గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్ర మంలో ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం నా యకులు షఫి, హెచ్ ఎం దౌలా, రామ్మూర్తి, చంద్రప్ప, నాగ రాజు, వెంక టరమణ, మండల కన్వీనర్ రామాంజనే యులు, టీడీపీ పట్టణాధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్ జేఎస్ నాగరాజు పాల్గొన్నారు.

గుండెపోటుతో టీడీపీ మండల కన్వీనర్ మృతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

రొళ్ల: టీడీపీ మండల కన్వీనర్ హెచ్.హనుమప్ప(57)లు గుండెపోటుతో మృతి చెందారు. స్వగ్రా మ మైన గుడ్డగురికిలో శుక్రవారం రాత్రి ఛాతినొప్పి అధికం కావడంతో కర్ణాటకలోని మధుగిరి తీసుకు వెళ్తుండగా మా ర్గమధ్యలో మృ తి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

మండల టీడీపీ కన్వీనర్ హనుమప్ప గుండెపోటుతో మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వీ.ఎం.నారాయణరెడ్డిలు హనుమప్ప మృతదేహం పూల మాలలువేసి నివాళులర్పించారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు నివాళులర్పించారు.

సామాజిక తనిఖీలపై ప్రజావేదిక

రొళ్ల: మండలంలో ఉపాధిహామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ అంశాలను వెల్లడించేందుకు శనివారం ప్రజా వేదికను నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉపాధిహామీ ప్రొసెడింగ్ ఆఫీసర్ అడిషనల్ పీడీ రాజేంద్రప్రసాద్, విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్, ఏపీడీ విశ్వనాథ్, సామాజిక తనిఖీ అధికారి నాగేశ్వరావు, క్వాలిటీ కంట్రోలర్ రవీంద్ర, ఉపాధిహామీ స్టేట్ కౌన్సిల్ మెంబరు శ్రీనివాసమూర్తి, జడ్పీటీసీ వీఎం పాండు రంగప్పలు హాజరయ్యారు. గత వారం రోజులుగా మండలంలో డీఆర్‌పీలు, వీఎస్‌ఏలు చేసిన తనిఖీలలో సేకరించిన అంశాలను ప్రజావేదికలో వెల్లడించారు. మండల వ్యాప్తంగా 2016 -2017 సంవత్సరానికి గాను 1348పనులకు గాను రూ.2.45 కోట్ల నిధులు ఖర్చుచేశారు. వీటిని అధ్యయనం చేసి మండల వ్యాప్తంగా దుర్వినియోగం అయిన మొత్తాన్ని వెల్లడించారు. ముఖ్యంగా పింఛన్లు, స్కాలర్ షిప్‌లు, ఉపాధి పనుల విషయంలో రూ.10వేల వరకు దుర్విని యోగమైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ రత్నమ్మనరసింహప్ప, ఎంపీడీఓ సరస్వతీ, ఎ ఆర్‌పీ చెన్నకేశువులు, ఎంపీ టీసీ నాగరత్నమ్మ ఓబుళప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, డీఆర్‌పీలు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

దోమల నివారణపై ర్యాలీ

రొద్దం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డ్రైడే పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు దోమలనివారణపై ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు దోమల నివా రణ పై నినాదాలు చేస్తూ పాఠశాలనుంచి అంబేద్కర్ సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, పీహెచ్ఎన్ సరస్వతి, హెచ్ఎం మురళీ, అం గన్ వాడీ కార్యకర్త హసీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్ థెరిసాకు ఘన నివాళి

పెనుకొండ టౌన్: మదర్‌థెరిసా 107జయంతిని పురస్కరించుకుని మదర్ ఛారిటబుల్ ట్రస్ట్ సంస్థలో అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మదరథెరిస్సా చిత్ర పటానికి శనివారం ఘననివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అంటూ అక్షరాల నిజం చేసి నిరూపించిన ఘతన థెరిసాదన్నారు. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.









గోరంట్లలో కొలువుతీరిన గణనాథులు పెనుకొండ తోటగెరిలో ఏర్పాటుచేసిన వినాయకుడు ,ఎగువగడ్డ వీధిలో

ఉపాధ్యాయుడికి గాయాలు



చికిత్సపొందుతున్న జయచంద్ర

పెనుకొండ రూరల్: మండల పరిధిలోని అడదాకులపల్లి సమీపంలో ద్విచక్ర వాహనంబోల్తాపడి ఉపాధ్యాయుడు జాబిలి జయచంద్రకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం పెనుకొండ నుంచి రొద్దంమండలంలో విధి నిర్వహణలో భాగంగా పాఠశాలకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా పంది అడ్డురావడంతో అదుపుతప్పి బోల్తాపడ్డాడు. స్థానికులు 108 సాయంతో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఊరూరా ఉండ్రాళ్లయ్య

గ్రామాల్లో వినాయకుడికి విశేష పూజలు... ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పెనుకొండ : సర్వ విఘ్నాలు తొలగించే శ్రీ వర సిద్ధి వినాయక పండగ వేడుకలను పట్టణ ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఎగువ గడ్డ, శివసాయిమందిరం, తోటగేరి, బోయ పాళ్యం, కటికవారివీధి, ఎస్‌బిఐ, వజ్రాలపేట, ఆల్విన్, బీటీ ఆర్, కాలనీలు చెరువు రోడ్డు రామ మందిరం తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలు ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. మూడో రోజు ఆదివారం వినాయక విగ్రహాలను బొగ్గసముద్రం చెరువులో నిమజ్జనంచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎస్ఐ జనార్దన్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందో బస్తు తో ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ దీపాలు ఏ ర్పాటు చేస్తున్నట్లుసర్పంచ్ అశ్వర్థనారాయణ, కార్యదర్శి అశ్వర్థప్ప తెలిపారు.

గోరంట్ల రూరల్ : మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యువకులు ఉత్సాహ వంతులు తమ వీధుల్లో గణనాథులు ప్రతిష్ఠించి పూజలునిర్వహించి వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 55విగ్రహాలు ఏర్పాటుచేయగా గోరంట్లలోనే 17చోట్ల విగ్రహాలను నెలకొల్పారు. గోరంట్లలోని చౌడేశ్వరీ ఆల యం, పాతస్టేట్‌బ్యాంక్‌వద్ద స్టార్‌గ్రూప్‌వారు, వీవర్స్‌కాలనీ, చిం తమానువీధి వడ్డెవారి వీధి ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

సోమందేపల్లి : మండల వ్యాప్తంగా వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలా వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. యువత మండపాలను విద్యయత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. సోమందేపల్లిలో వివిధ కాలనీల్లో సుమారు 60కిపైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఎస్ఐ ప్రసాద్ మండపాల వద్దకు వెళ్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలను కమిటీసభ్యులకు వివరించారు.

రొద్దం : స్థానిక బస్టాండు ఆవరణంలో వినాయక విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక ప్రతిమను ఏర్పాటు చేశారు. పూజార్లు గిరిస్వామి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థనారాయణ, జడ్పీటీసీ చిన్నప్పయ్య, వైస్ ఎంపీపీ నర్సింహులు, ఎంపీటీసీ నారాయణప్ప, నర్సింహులు, ఎంఎస్ నాగరాజు, విగ్రహ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, శేషు, శేషప్ప, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్ : మండల వ్యాప్తంగా ఘనంగా వినాయక చవితి వేడుకలు శుక్రవారం జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో వాడవాడల్లోనూ వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక అలంకరణలు చేశారు. వేద పండితులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.









పెనుకొండ బోయపాళ్యం వీధిలో, ఝాన్సిరాణి రూపంలో, బాహుబలి విగ్రహం దళవాయి ఆంజనేయస్వామి గుడివద్ద ఏర్పాటు చేసిన విగ్రహం

అనారోగ్యంతో సైన్స్ టీచర్ మృతి



శ్రీనివాసులు(ఫైల్)

గోరంట్ల రూరల్: మండలంలోని గౌనివారి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచే స్తున్న సైన్స్ టీచర్ శ్రీనివాసులు (55) శనివారం ఆకస్మికంగా మృతిచెందారు. కొంత కాలంగా లివర్ సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. అనారోగ్యం కారణంగా శనివారం ఉదయం బత్తలపల్లి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యంలో మరణించారు. మండలపల్లి ఉన్నత పాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా పనిచేస్తూ బదిలీపై ఆగస్టు 2న గౌనివారిపల్లి పాఠశాలలో బాధ్యతలు చేపట్టారు. పలు పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఆయన మృతదేహాన్ని సందర్శించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆటో, ద్విచక్రవాహనం ఢీ - ఒకరికి గాయాలు

రొద్దం : జి.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ద్విచక్రవాహనాన్ని శనివారం పెనుకొండకు చెందిన ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెళ్తున్న శీగుపల్లికి చెందిన హరీష్‌అనే వ్యక్తి గాయపడ్డాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గాయపడ్డ హరీష్‌ను అదే ఆటోలో చికిత్స నిమిత్తం పెనుకొండకు తరలించినట్లు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అనంతపురం కార్పొరేషన్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని 50 మంది విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతవెంకట్రామిరెడ్డి యూత్ కమిటీ ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లో వినాయక విగ్రహపూజకు హాజరయ్యారు.

మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండండి

- ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్‌శాఖ, విద్యార్థులు

పెనుకొండ : యువతీ యువకులు టెన్త్, ఇంటర్ చదివే వయసు కీలకమైనదని ఈదశలో మంచిమార్గం ఏదో చెడు మార్గం ఏదో తెలియని వయసని ఇలాంటి దశలోనే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాలని ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలు కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ గురుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీఓలు సువర్ణ, ఉమాశంకర్, అధ్యాపకులు, విద్యార్థులు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

పేద రైతులకు దుస్తుల పంపిణీ

గోరంట్ల రూరల్ : వర్షాభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల కోసం గోరంట్ల శ్రీ చౌడేశ్వరీ వినాయక సేవా సమితివారు శనివారం పేద రైతులకు వస్త్రదాన కార్యక్రమం చేపట్టారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా చౌడేశ్వరీదేవి ఆలయం వద్ద వంద మంది రైతులకు రుమాలు, ధోవతి పంపిణీ చేశారు. గోరంట్ల సర్పంచ్ భర్త ధనుంజయరెడ్డి, కమ్మవారిపల్లి సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, డా.కళ్యాణ్, మెడికల్ స్టోర్ సుమన్, పేద రైతులకు అందజేశారు. సేవాసమితి ఆధ్వర్యంలో మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వినోద భరిత కార్యక్రమాల పేరుతో ధనాన్ని ఖర్చు చేసే బదులు ప్రజా సంక్షేమానికి ఉపయోగపడేలా చేయాలని భావిం చినట్లు పేర్కొన్నారు.



రైతులకు దోతి, టవల్ అందజేస్తున్న వినాయక సేవా సమితి



పుస్తకాలు, క్రీడాసామాగ్రిని అందజేస్తున్న డీఎస్పీ కరీముల్లాషరీఫ్

విద్యార్థులు విద్యలో రాణించాలి: డీఎస్పీ

పెనుకొండ టౌన్: గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహిం చాలని డీఎస్పీ కరీముల్లాషరీఫ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి వారికి అవసరమైన సదుపాయాలు అందిస్తోందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులు, పాఠశాల, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ జనార్దన్, ప్రిన్సిపాల్ హరినాథ్‌రావు పాల్గొన్నారు.

మొక్కలునాటిన వినాయక కమిటీ సభ్యులు

రొద్దం : పెద్దగువ్వలపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం గ్రామ వినాయక కమిటీ సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో అంజన రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

30న సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

కొత్తచెరువు: బైరాపురం, బండ్లపల్లి పంచాయతీల పరిధిలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 30వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ రఘునాథగుప్తా తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం చేరుకోవాలన్నారు.

నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ

కొత్తచెరువు: సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ నాగార్జునశెట్టి, భాస్కర్‌నాయుడులు తెలిపారు. స్థానిక సత్యసాయి భజన మండలిలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ఉచితశిక్షణను ప్రారంభిస్తామన్నారు. ప్రతి రోజూ ఉదయం 5-7.30 గంటల మధ్య, సాయంత్రం 6-8.30 మధ్య యోగా ఉంటుందన్నారు. 14-80 ఏళ్లలోపు శిక్షణ పొందవచ్చన్నారు.

ఘనంగా చవితి వేడుకలు

వాడవాడలా పూజలందుకున్న విఘ్నేశ్వరుడు
పలు చోట్ల నిమజ్జనోత్సవం



గృహ నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె

వినాయక చవితి కానుక..
అందరికీ పక్కా గృహాలు

-1243 గృహాలకు భూమిపూజ చేసిన మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి: దశాబ్దాలనాటి పేదల పక్కాగృహం కలను తెలుగుదేశం ప్రభుత్వం నెరవేరుస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడులను జీవితాంతం గుర్తుంచుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. అందరికీ ఇళ్లు పథకం కింద అపార్టుమెంటు తరహాలో నిర్మించే 1243 పక్కాగృహాలకు ఎమ్మెల్యే పల్లె శనివారం భూమి పూజ చేశారు. నగరపంచాయతీ పరిధిలోని కర్ణాటకనాగేపల్లి వద్ద పక్కాగృహాలకు భూమిపూజ చేసిన అనంతరం చైర్మన్ బెస్త చలపతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందరికీ ఇళ్లు పథకం ద్వారా అర్హులైన పేదలకు పక్కాగృహాలు మంజూరు చేసిందన్నారు. ఒక్కో ఇంటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3 లక్షల సబ్సిడీని అందిస్తోందని, మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా ఇస్తోందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, వైస్ చైర్మన్ కడియాల రాము, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ, నాయకులు చెన్నకేశవులు, రామాంజినేయులు, రఫీ, ఓబిలేశు, చింతా దామోదర్, లక్ష్మీదేవమ్మ, ఉమాపతి, సుధాకర్, హౌసింగ్ ఈఈ చంద్రమౌళి రెడ్డి, ఏపీ టిట్కో డీఈ రంగారావు పాల్గొన్నారు.

2 నుంచి ఇంటింటికీ తెలుగుదేశం

పుట్టపర్తిరూరల్: ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధిపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...సెప్టెంబర్ 2 నుంచి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, కమిషనర్ విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ సుబహాన్, పుడా చైర్మన్ సుధాకర్ నాయుడు, టీడీపీ మండల కన్వీనర్లు చింతకాయల రవి, రామాంజినేయులు, విజయ్‌కుమార్, ఏపీఓలు సూర్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు, వెలుగు, డ్వాక్రా ఏపీఓలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒడిశా భక్తుల నగరసంకీర్తన

పుట్టపర్తి: పర్తియాత్ర పేరుతో పుట్టపర్తి చేరిన ఒడిశా భక్తబృందం శుక్రవారం రాత్రి నగర సంకీర్తన చేపట్టారు. సత్యసాయి పల్లకి, రథానికి ట్రస్టు సభ్యులు చక్రవర్తి, ఆర్‌జే.రత్నాకర్‌లు పూజలు చేసి నగర సంకీర్తనను ప్రారంభించారు. గణేశ్ గేటు వద్ద నుంచి హనుమాన్ సర్కిల్ వరకు నగరసంకీర్తన సాగింది. ఈకార్యక్రమంలో దాదాపు 1000 మంది భక్తులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

ఓబుళదేవరచెరువు : బెల్టుషాపులను, నాటు సారాను నివారిద్దామంటూ తనకల్లు ఎక్సైజ్ సీఐ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. బెల్టుషాపులు మూసివేద్దాం అనే నినాదంతో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా బెల్టుషాపులు, నాటు సారా విక్రయిస్తే వారి పై చట్టపరంగా చర్యలు చేపడతామని తెలిపారు.







పుట్టపర్తి బుగ్గపల్లిలో కొలువుదీరిన వినాయకుడు, ఓడిసి, అమడగూరులో నిమజ్జనోత్సవంలో.. ఓబుళదేవరచెరువులో గణనాథుడికి 10 కేజీల లడ్డు సమర్పిస్తున్న మైనార్టీ నాయకులు

పుట్టపర్తి: అధినాయకుడు, వినాయకుడు, ఘననాథుడు, గణేశ వినాయకచవితి వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. వినాయకచవితి సందర్భంగా శుక్రవారం వినాయక ఉత్సవ సమితిల ఆధ్వర్యంలో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. సాయి కుల్వంత్ మందిరంలో సత్యసాయి విద్యార్థులు వినాయకచవితి వేడుకలను జరుపుకుని స్వామిపై సంగీత, నృత్యరూపకం చేపట్టారు. విద్యార్థులు తమ నృత్యంతో సందర్శకులను ఆకట్టుకున్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యుడు ఆర్‌జే. రత్నాకర్, మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, ఆయా విగ్రహాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

ఓబుళదేవరచెరువు : మండలంలోని నారప్పగారిపల్లి, వడ్డివారిపల్లి, మహమ్మదాబాద్‌క్రాస్, ఆకుతోటపల్లి, కొండకమర్ల, గౌనిపల్లి, తంగేడుకుంట తదితర గ్రామాల్లో శనివారం ఘనం గా గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ సత్యనారాయణ పోలీసు బందోబస్తు నిర్వహించారు. సర్పంచు నాగిరెడ్డి, మహేశ్వర రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాబు, పురుషోత్తమ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేషుడికి మైనార్టీ నాయకులు లడ్డూ : ప్రతి యేడు లాగా ఈ యేడు కూడా శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి మైనార్టీ నాయకులు, మండల కోఆప్షన్ సభ్యులు నిజాం వరుసగా 10 కిలోల లడ్డును గణనాథునికి సమర్పించారు. గత యేడు సంవత్సరాలుగా గణనాథుడికి లడ్డూ సమర్పిస్తున్నట్లు తెలిపారు.

అమడగూరులో: మండలంలోని జేకేపల్లి, హరిపురం, చీకిరేవులపల్లి, కస ముద్రం, ఎస్సీ కాలనీ, మహమ్మదాబాద్ ఎస్సీ కాలనీ, అమడగూరు తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ చలపతి పోలీసుబందో బస్తు నిర్వహించారు.

పుట్టపర్తిరూరల్‌లో:- వినాయకచవితి పర్వదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. చవితి ఉత్సవాలను విశేషపూజలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బుగ్గపల్లిలో 14 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

కొత్తచెరువులో:- మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలు కొలువు దీరాయి. చవితిని పురస్కరించుకుని వినాయక ప్రతిమలను మంటపాల్లో ప్రతిష్ఠించారు. దాదాపు 40 వరకు వినాయక విగ్రహ మంటపాలను ఏర్పాటు చేశారు. నిమజ్జనం ఆదివారం నిర్వహించనున్నారు. బుక్కపట్నం చెరువులోని నాగలకనుమ వద్ద నిమజ్జనం ఏర్పాట్లను తహసీల్దార్ వసంతకుమార్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మాణిక్యంబాబాలు శనివారం పరిశీలించి నేలను చదును చేయించారు.



సాయి కుల్వంత్‌హాల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం



కోటవీధిలో ఏరువాక వినాయకుడు



బీడుపల్లిలో వరాహవినాయకుడు



సమాధి వద్ద ఏర్పాటు చేసిన పంచముఖ వినాయకుడి వద్ద రత్నాకర్ తదితరులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పుట్టపర్తి: చత్తీస్‌ఘడ్ భక్తులు చేపట్టిన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. పర్తియాత్ర పేరుతో పుట్టపర్తి చేరిన ఒడిశా భక్తులు వినాయక చవితి వేడుకలను సత్యసాయి మహాసమాధిలో చేపట్టారు. శనివారం సాయంత్రం సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి మహాసమాధి సన్నిధిలో ప్రేమ, సేవపై సంగీత, నృత్య రూపకం ప్రదర్శించారు. మనం అందించే ప్రేమ వల్ల తిరిగి ప్రేమను పొందవచ్చని, మానవ మనుగడకు ప్రేమ, సేవ, పచ్చదనం చాలా ముఖ్యమని నాటిక ద్వారా తెలిపారు. ప్రకృతిలో పచ్చదనం, పశువులు, జంతువుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

హెచ్‌ఎన్ఎస్ఎస్ పనులను అడుకున్న రైతులు

-పోలీసు రక్షణతో కాలువ పనులు చేపట్టిన అధికారులు



అధికారులతో వాగ్వాదం చేస్తున్న రైతులు

పుట్ట పర్తి : న్యాయమైన పరిహారం కోసం పోరాటం చేస్తున్న తమను కాదని, దౌర్జన్యంగా హంద్రీనీవా సుజలస్రవంతి పనులు చేపడతారా అంటూ రైతులు కాలువ పనులకు అడ్డుపడి ససేమిరా అన్నారు. శుక్రవారం వినాయకచవితి రోజున హెచ్ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీఓ వెంకటేశులు, సిబ్బంది, పోలీసుల ఆధ్వర్యంలో 9వ ప్యాకేజికి సంబంధించి స్థానిక పెద్దకమ్మవారిపల్లి వద్ద పనులు ప్రారంభించారు. రైతులు ముమ్మనేని వెంకటరాముడు, నారాయణస్వామి, కిష్టప్ప, వెంకటనారాయణ, రామ్మోహన్, ప్రతాప్ తదితరులు హుటాహుటిన కాలువ వద్దకు చేరుకున్నారు. హైకోర్టులో కేసు నడుస్తోందని, తీర్పు వచ్చే వరకు ఆగాలని యంత్రాలకు అడ్డుపడ్డారు. అధికారుల దౌర్జన్యంపై నిరసనకు దిగడంతో పోలీసులు వారిని బలవంతంగా వాహనాల్లో ఎక్కించి బుక్కపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సీఐలు బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, రవికుమార్, ఎస్ ఐలు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశునాయక్, వెంకటేశ్వర్లు తమ బలగాలతో పనులు చేపట్టారు. న్యాయం జరిగే వరకు పనులు సాగనివ్వమంటూ రైతులు పేర్కొన్నారు.

దుస్తులు, పుస్తకాల పంపిణీ

పుట్టపర్తిరూరల్: నగరపంచాయతీ పరిధిలోని సాయి అనుగ్రహ వృద్ధాశ్రమంలో సత్యసాయి భక్తులు వృద్ధులకు దుస్తులు, విద్యార్థులకు పుస్తకాలను సత్యసాయి ఆస్పత్రి వైద్యుడు మహేశ్ పంపిణీ చేశారు. తన జన్మదినం సందర్భంగా వైద్యుడు మహేశ్ వృద్ధాశ్రమంలో 20 మంది వృద్ధులకు దోవతి, చీరలను పంపిణీ చేయడంతో పాటు 50 మంది చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామగ్రిని, షటిల్ బ్యాట్లను పంపిణీ చేశారు. తన జన్మదినాన్ని చిన్నారులు, వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమం ఏర్పాటు చేసిన తన కుమారులు లెఫ్టినెంట్ కల్నల్ మేరు, డాక్టర్ రాహుల్‌ను అభినందించారు. ఈకార్యక్రమం లో డాక్టర్ కేఎన్.రాజా, ఇంజనీర్ ప్రభాకర్, ఆశ్రమ నిర్వాహకుడు సూర్యనారాయణరెడ్డి, సత్యసాయిభజన్స్ గాయకులు రామ్, లక్ష్మణ్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించండి: ఎస్‌ఐ

రాప్తాడు: గ్రామాల్లో ఆదివారం వినాయక నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్‌ఐ ధరిణిబాబు పత్రికా ప్రకటలో తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఎక్కడైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సూర్యాస్తమయంలోపు నిమజ్జన కార్యక్రమం ముగించాలన్నారు. విగ్రహాలను చెరువులు, నీటి కుంటల్లో నిమజ్జనం చేయాలన్నారు. అన్ని వినాయక విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేయాలన్నారు. చిన్మయనగర్‌లోని విగ్రహాలను మంగళవారం నిమజ్జనం చేయాలని తెలిపారు.

రైతు సదస్సును వియవంతం చేయండి: సీపీఐ

రాప్తాడు: హంద్రీనీవా నీరు పీఏబీఆర్ కుడికాలువ ద్వారా చెరువులకు సరఫరా చేసేందుకు సోమవారం పంగల్ రోడ్డు సమీపాన టీటీడీసీ కార్యాలయంలో నిర్వహించే రైతుసదస్సును విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. సమావేశానికి రైతులు హాజరుకావాలని కోరుతూ శనివారం పలు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, రమేష్, రైతు సంఘం నాయకుడు వన్నారెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షుడు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి: హంద్రీనీవా ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి చెరువులు నింపాలని సీపీఐ రైతుసంఘం నాయకులు మహదేవ, కార్యదర్శి సుధాకర్ శనివారం పేర్కొన్నారు. హంద్రీనీవాతో పాటు పీఏబీఆర్ కుడికాలువ గుండా నీరు సక్రమంగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న రాప్తాడులో తలపెట్టనున్న రైతు సదస్సు, అలాగే ఈ నెల 30న పుట్టపర్తిలో జరిపే జిల్లా సదస్సుకు రైతులు, సీపీఐ రైతుసంఘం నాయకులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

చిరుధాన్యాల పంపిణీ

ఆత్మకూరు: మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శనివారం ఉచితంగా చిరుదాన్యాలు పంపిణీ చేశారు. వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి రైతుల పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డులను పరిశీలించి విత్తనాలు పంపిణీ చేశారు.

‘ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేయండి’

రాప్తాడు: ప్రభుత్వం సబ్సిడీతో అందించే ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు. అన్ని మండలాల్లో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తున్నా రాప్తాడు మండలంలో ప్రారంభించలేదని వాపోతున్నారు. నాలుగురోజులుగా మండలంలో ఓ మోస్తరు వర్షం కురవడంతో వేరుశనగ సాగుచేయని రైతులు జొన్న, పెసర, సజ్జలు తదితర పంటలు సాగుచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వ్యవసాయాధికారులు స్పందించి విత్తనాలు పంపిణీ చేయాలన్నారు.

నాయీ బ్రాహ్మణసంఘం జిల్లా అధ్యక్షుడి మృతి

ఆత్మకూరు: మండల కేంద్రానికి చెందిన నాయీ బ్రాహ్మణసంఘం జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. వారం రోజులుగా పుట్టపర్తి సత్యసాయి సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో మంత్రి సోదరుడు బాలాజి, టీడీపీ కన్వీనర్ సూరి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రకాశ్‌రెడ్డి, తోపుదర్తి భాస్కర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం టీడీపీ కన్వీన్ సూరి, టీడీపీ నాయకులు చంద్రన్న బీమా కింద రూ.5 వేలు తక్షణ సాయం అందజేశారు. నాయిబ్రాహ్మణ సంక్షేమసంఘం కమిటీ ఆయన కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్‌కాంత్, ఉపాధ్యక్షుడు యల్లనూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బోడమల్లయ్య స్వామికి ప్రత్యేక పూజలు

హంపాపురం (రాప్తాడు): మండలంలోని హంపాపురం గ్రామ సమీపాన గల బోడమల్లయ్యస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది వినాయకచవితి పండగ మరుసటిరోజు బోడమల్లయ్యస్వామికి పూజలుచేయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. శుక్రవారం నుంచి శనివారం మధ్యాహ్నం వరకూ ఉపవాస దీక్షలతో బోడమల్లయ్యస్వామికి ప్రత్యేకంగా అలంకరించి విశిష్ట పూజలు జరిపారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20 వేల మందిహాజరై స్వామివారిని దర్శించుకుని ఉపవాసదీక్ష విడిచారు.

అన్న అమృతహస్తం సక్రమంగా అమలు చేయాలి

రాప్తాడు: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చపట్టిన అన్నఅమృతహస్తం సక్రమంగా అమలుచేయాలని సీఈపీఓ శ్యామల తెలిపారు. శనివారం రాప్తాడులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు.

కొలువుతీరిన బొజ్జ గణపయ్యలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో వినాయకుడు కొలువుతీరాడు. భక్తులు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కంపల్లిలో వినాయక నిమజ్జనం నేపథ్యంలో ఆదివారం లడ్డూను వేలం వేయ డం జరుగుతుందన్నారు.


చెన్నేకొత్తపల్లి: వినాయక చవితిని మండలంలో శుక్రవారం అత్యంతభక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు.కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ గ్రామాల్లో వినాయకప్రతిమలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నిమజ్జనం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

రామగిరి: మండలంలో గ్రామగ్రామాన వినాయకచవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక విగ్రహాలను కొలువుదీర్చారు. ఈ విగ్రహాలకు ప్రత్యేకంగా పూజలు చేశారు. చిన్నారులు ఆనందంగా వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు.

కనగానపల్లి: మండల వ్యాప్తంగా వినాయకచవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక మంటపాల్లో విగ్రహాలను నెలకొల్పారు. రెండోరోజు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదానాలు చేపట్టారు. ఆదివారం ని మజ్జనోత్సవం జరగనుంది.

ఆత్మకూరు: మండలంలో శుక్రవారం ఘనంగా వినాయకుడి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రత్యేక అలంకరణలో స్వామివారికి నిత్యపూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

రాప్తాడు: వినాయక చవితి సందర్భంగా ఊరూరు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి విశిష్ట పూజలు జరిపారు రాప్తాడు, ప్రసన్నాయపల్లి, గొందిరెడ్డిపల్లి, బండమీదపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం 200లకు పైగా విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని స్వామివారిని మొక్కుకున్నారు.



కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లిలో కొలువుతీరిన వినాయకులు

మానవహక్కుల కమిషన్ రాష్ట్ర కన్వీనర్‌గా జాకీర్ హుస్సేన్

అనంతపురం ప్రెస్‌క్లబ్: హైదరాబాదులో ఈ నెల 15న జరిగిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా అంతర్జాతీయ మానవహక్కుల కమీషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లాకు చెందిన ఎన్. జాకీర్‌హుస్సేన్‌ను రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ కమిషన్ ప్రతినిధులు తనకు ఉత్తర్వులు అందజేసినట్లు జాకీర్‌హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 15 సంవత్సరాలుగా సామాజిక చైతన్య ఉద్యమాలు, మహిళలు, బాలలు, వికలాంగులు, మానవహక్కులపై పని చేస్తూ రాష్ట్రంలోనే మొదటిసారి అవినీతి వ్యతిరేక పోరాట కమిటీ సంఘం స్థాపించి అనేక ఉద్యమాలు చేపట్టామన్నారు. తన ఎంపికకు సహకరించిన మానవ హక్కుల అంతర్జాతీయ, జాతీయ కేంద్ర కమిటీ వారికి ఆంధ్ర, తెలంగాణా సంయుక్త అధ్యక్షుడు షేక్‌గౌస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

గ్రామాల్లో తాగునీటి కొరతలేకుండా చూస్తాం: ఎమ్మెల్యే

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం నారాయణపురం పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చ ర్యలు చేపడతామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుం ఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు నాగిరెడ్డిపల్లి గ్రామం ప్రజల తాగునీటి కష్టాలను తొలగించేవిధంగా ఏర్పాటు చేసిన నీటి కొళాయిలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల మురళి, టీడీపీ నగర అధ్యక్షుడు ఆదినారాయణ, ఎంపీటీసీలు బళ్ళారి వనజ, వార్డు మెంబర్ రమణ, స్టోర్ డీలర్ కేశవరెడ్డి, టీడీపీ నాయకులు రాయల శీనా, ఆర్‌పీ చలం, ఆదినారాయణ, ఈశ్వరయ్య, రమణ, అశ్వని, జయరాం పాల్గొన్నారు.

నిరుపేదల సొంతింటి కలను నిజం చేద్దాం జేసీ-2 ఖాజామొహిద్దీన్

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జేసీ-2 ఖాజామొహిద్దీన్ ఆదేశించారు. శనివారం హౌసింగ్ పీడీ కార్యాలయంలో పీడీప్రసాద్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఆయన సమావేశమయ్యారు. పెండింగ్‌లోని ఇళ్ల నిర్మాణాలను వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 2018-19కి సంబంధించి మంజూరు ఉత్తర్వులు ఆ తేదీలోగానే ఇవ్వాలన్నారు. కొత్తగా విధుల్లో చేరిన అధికారులు, సిబ్బంది ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: డీఎంఅండ్‌హెచ్‌ఓ

అనంతపురం వైద్యం: సమాజంలోని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను బాధ్యతని డీఎంహెచ్‌ఓ వెంకటరమణ స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక నవోదయకాలనీలో దోమలపై దండయాత్ర..పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి దోసారెడ్డి, డిప్యూటి డెమో నాగరాజు, కార్పొరేటర్ పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్ రెబెల్లాను మరింత వేగవంతం చేయండి

ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం కోసం నూతనంగా అమలు చేస్తున్న మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మరింత వేగవతంగా నిర్వహించి అర్హులైన పిల్లలందరికి వ్యాక్సిన్ వేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ అదేశించారు. ఈ మేరకు శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో పలు విబాగాల ఫ్రోగ్రామ్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా నూతన వ్యాక్సిన్ అము పక్రియ, ప్రభుత్వస్పత్రుల్లో అందించే వైద్యసేవలు..ప్రబలిన సీజనల్ వ్యాధులు తదితర విషయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌ఓ పద్మావతి, ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం అదనపు వైద్యశాఖాధికారి అనిల్‌కుమార్, డీఐఓ పురుషోత్తం, మలేరియా అధికారి దోసారెడ్డి, డిప్యూటి డీఎంహెచ్‌ఓ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

‘కరువు సహాయక చర్యలు చేపట్టాలి’

చెన్నేకొత్తపల్లి: కరువుతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం కరువు సహాయక చర్యలు తీసుకోవాలని రైతుసంఘం డివిజన్ ప్రధానకార్యదర్శి జంగాలపల్లిపెద్దన్న డిమాండ్ చేశారు. స్థానిక శివాలయంలో శనివారం రైతుసంఘం, సీపీఎం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 31న ఆ యా మండల కార్యాలయాల వద్ద ధర్నాను నిర్వహిస్తున్నామని, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ యన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాప్తాడు డివిజన్ కార్యదర్శి కదిరెప్ప, మండల సీపీఎంనాయకులు లింగన్న, రైతుసంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

చెన్నేకొత్తపల్లి: చెన్నేకొత్తపల్లి ఉన్నతపాఠశాలలో శనివారం పూర్వపు విద్యార్థుల కలయిక జరిగింది. 2002-03 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల అపూర్వకలయిక ఇది. అప్పట్లో మొత్తం 120 మంది విద్యార్థులుండగా ఈ కార్యక్రమానికి దాదాపు 70 మందికి పైగా హాజరయ్యారు. దాదాపు 14ఏళ్ల తరువాత పూర్వ పాఠశాలలో కలుసుకోవడం ఎంతో అనుభూతిని ఇచ్చిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలకు నాటి విద్యార్థులు కుర్చీలను వితరణ చేశారు.

బెల్టుషాపుల నిర్మూలనే ధ్యేయం

చెన్నేకొత్తపల్లి: గ్రామాల్లో బెల్టుషాపులు, నాటుసారా నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్ సీఐ తక్కిబాషా పేర్కొన్నారు. ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని న్యామద్దల, కుంటిమద్ది గ్రామాల్లో శనివారం బెల్టుషాపులు, నాటుసారా నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ మస్తాన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

రామగిరి: మండలంలోని శ్రీహరిపురానికి చెందిన కట్టుబడి ఆదెప్ప ప్రమాదంలో మరణించారు. చంద్రన్నబీమా కింద మంజూరైన రూ.4,22,500 చెక్కున ఆయన భార్య లక్ష్మీదేవికి అందించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగరాజు కుమార్తె సుజనకు సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.73,600 చెక్కును శుక్రవారం మాజీ ఎంపీపీ రంగయ్య, మండల కన్వీనర్ సుబ్బరాయుడు అందజేశారు.

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

అనంతపురం టౌన్: దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని రోటరీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కమలానగర్‌లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి శింగనమల
ఆదివారం 27, ఆగస్టు 2017 13
|శింగనమల |నార్పల |బుక్కరాయసముద్రం |గార్లదిన్నె |యల్లనూరు |పుట్లూరు|

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీకి సర్వర్ సమస్య

శింగనమల : ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీలో ప్రతి రోజూ సర్వర్ సమస్యతో రైతులు సాయంత్రం వరకూ ఎదురుచూసే దుస్థితి ఏర్పడింది. శనివారం మండలంలోని రెవెన్యూ గ్రామంలో నుంచి ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఉదయం 9 గంటలకే భారీగా రైతులు రాగా.... అధికారులు రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకూ సర్వర్ బాగానే పనిచేయగా, మధ్యాహ్నం నుంచి పనిచేయలేదు. 300 మంది రైతులు పైగా విత్తనాల కోసం రైతులు శనివారం వచ్చారు. కార్యక్రమంలో ఏఈఓ శైలజా, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

గార్లదిన్నె : రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే ప్రత్యామ్నాయ విత్తనాలను 28 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు గ్రామాల వారిగా రైతులకు విత్తనాల పంపిణీ చేస్తామని వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విత్తనాలను బయోమెట్రిక్ ద్వారా పంపిణీ చేయడంతో సర్వర్ సమస్య తీవ్రంగా ఉందని, గ్రామాల వారిగా పంపిణీ చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారన్నారు. 28న పెనకచెర్ల, యర్రగుంట్ల, 29న జంబులదిన్నె, ఓబుళాపురం, 30న కొప్పలకొండ, కేశవాపురం, 31న బూదేడు, కృష్ణాపురం, 1న గార్లదిన్నె, మర్తాడు, 2న కోటంక, సిరివరం, అంకంపేట, 4న ముంటిమడుగు, ఇల్లూరు, 5న కల్లూరు, ఆగ్రహారం, కనుంపల్లి గ్రామాలకు పంపిణీ చేస్తామని తెలిపారు.

సమాచారం ఇవ్వని సమావేశాలకు ఎందుకు?

అధికారులపై వైస్ ఎంపీపీ ఆగ్రహం



అధికారులకు సమస్యలు విన్నవిస్తున్న దివ్యాంగులు

నార్పల: ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా సామవేశాలు ఎందుకని నిర్వహిస్తున్నారని వైస్ ఎంపీపీ తిప్పన్న, పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఆకుల అరుణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశంనిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సమావేశానికి, కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను పిలుస్తున్నామని, పంచాయతీ కార్యదర్శులు ద్వారా సమాచారం ఇవ్వమని చెబుతున్నామని ఇక నుంచి అలా కాకుండా అందరికీ సమాచారం ఇస్తామన్నారు. నార్పల మేజర్ పంచాయతీలోని శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలని ఎంపీపీ ఆకులఅరుణ అడగ్గా ఇందుకు ఏపీఓ స్పందిస్తూ పై అధికారులకు నివేదిక పంపుతామన్నారు. సమావేశం జరుగుతుండగా పలువురు దివ్యాంగులు వచ్చి తమకు పింఛన్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరగా, అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని ఎంపీడీఓ తెలిపారు. వైసీపీ తరపు నుంచి సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు గైర్హాజర్యారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆలం శిరీషా, తహసీల్దార్ శ్రీధర్ బాబు, ఏపీఎం శ్రీనివాసులు, ఏఓ వెంకటకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోనాయక్ ఎంపీటీసీలు ఆకుల ఆంజనేయులు, వేణుగోపాల్, మండల కోఆప్షన్ మెంబర్ సాలెహా పాల్గొన్నారు.

గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించండి



గాయపడిన వారిని పరామర్శిస్తున్న విప్ యామినీబాల

శింగనమల : నిడదనవాడకు చెందిన వ్యవసాయ కూలీలు ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ యామినీబాల వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆమె క్షతగాత్రులను పరామర్శించారు. గురువారం నిడదనవాడ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు పనిముగించుకుని తిరిగి వస్తుండగా... ట్రాక్టర్ బోల్తా పడటంతో 8 మంది కూలీలకు గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. విప్ వెంట బీ అశోక్, డేగల కృష్ణమూర్తి, అమర్‌నాథ్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, దాసరి గంగాధర్ పాల్గొన్నారు.

బాలుడిపై పందుల దాడి

నార్పల: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శనివారం చైతన్య(5) అనే బాలుడిపై పందులు దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కాలనీకి చెందిన ప్రకాశ్ కుమారుడు చైతన్య ఇంటి పరిసరాల్లో ఆడుకుంటున్న సమయంలో ఒక్కసారిగా పందులు దాడిచేయగా తీవ్ర రక్తగాయాలయ్యాయి. వెంటనే స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు. కాలనీలో పందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.







చెరువుకట్టపై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ, అధికారులు, ఎక్స్‌కవేటర్‌తో చదును చేయిస్తున్న దృశ్యం, బుక్కరాయసముద్రంలో ప్రమాద సూచిక బోర్డులను చూపుతున్న పోలీసులు

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు

- పరిశీలించిన డీఎస్పీ, ట్రాన్స్‌కో అధికారులు
- వ్యతిరేకిస్తున్న రైతులు, గ్రామస్థులు
- ప్రమాదరహితంగా నిమజ్జనం : డీఎస్పీ

శింగనమల : అనంతపురం, బుక్కరాయసముద్రం, నార్పల మండలాల నుంచి శింగనమల చెరువులో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే శింగనమల చెరువు ఆయకట్టు రైతులు, గ్రామస్థులు నిమజ్జనం చెరువులో చేయవద్దని అధికారులకు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో అతిపెద్ద చెరువు అయిన శింగనమల చెరువులో వినాయక నిమజ్జనం కోసం శనివారం డీఎస్పీ మల్లికార్జున వర్మ, ఇరిగేషన్ ఎస్ఈ రాజస్వరూప్, ట్రాన్స్ కో ఎస్ఈ వరకుమార్, డీఈ నారాయణ నాయక్, తహసీల్దార్ నాగేంద్ర, సీఐ రాజేంద్ర నాయక్, జేఈలు ఓబుళపతి, వెంకటప్రసాద్, ఎస్ఐ హమీద్‌ఖాన్ ఏర్పాట్లను పరిశీలించారు. 29వ తేదీన జరిగే నిమజ్జనం కోసం ఏర్పాట్లు ముమ్మరం చేశారు. నాలుగు ఎక్స్‌కవేటర్లతో కంప, చెరువు ప్రాంతం లెవలింగ్ పనులు చేయడం జరుగుతోంది.

నిమజ్జనానికి ఒప్పుకోం : శింగనమల చెరువులో వినాయక నిమజ్జనానికి అంగీకరించే ప్రసక్తేలేదని ఆయకట్టు రైతులు, గ్రామస్థులు తహసీల్దార్, ఎస్ఐ హమీద్ ఖాన్‌లకు వినతిపత్రం అందజేశారు. ఆయకట్టు రైతులు, గ్రామస్థులు సీ వెంకటేష్, మాసూల చంద్రమోహన్, ప్రకాష్, జడేజా, రాజుబాబు, తిరుపతయ్య, విజయ్‌కుమార్ చెరువు వద్ద నిమజ్జనం స్థలం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఐ, తహసీల్దార్‌లకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కలుషితమైన కెమికల్‌తో విగ్రహాలు తయారు చేయడం వల్ల వాటిని ఇక్కడ నిమజ్జనం చేస్తే చేపపిల్లలు చనిపోతాయని, దీంతో తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

ప్రమాద రహిత వినాయక నిమజ్జనమే ధ్యేయం : డీఎస్పీ

బుక్కరాయసముద్రం : వినాయక నిమజ్జనంలో ఏ చిన్నపాటి ప్రమాదాలు, సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు అనంతపురం డీఎస్పీ మల్లిఖార్జున వర్మ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్, బుక్కరాయసముద్రం ఎస్ఐ సుధాకర్ యాదవ్‌తో కలిసి డీఎస్పీ మాట్లాడారు. ప్రమాద రహిత వినాయక నిమజ్జనమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తామన్నారు. తుంగభద్రకాలువకు నీరు విడుదల చేయకపోవడంతో వినాయక నిమజ్జనం శింగనమల చెరువులో చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆదివారం బుక్కరాయసముద్రం, అనంతపురం రూరల్, నార్పల, శింగనమల, గార్లదిన్నె మండలాల్లోని గ్రామాల్లో ఉన్న వినాయ విగ్రహాలు నిమజ్జనం చేస్తారన్నారు. 29న అనంతపురం, పలు ప్రాంతాల నుంచి వచ్చే వినాయక విగ్రహాలు మండపంలో ఉదయం పది గంటలకే కదిలించాలని సూచించారు. సాయంత్రం 6, 7 గంటలకు అంతా శింగనమల చెరువు వద్దకు చేరుకునేలా ఉత్సవ కమటీ సభ్యులు సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు అనంతపురం నుంచి శింగనమల చెరువు వరుకు ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారన్నారు. అనంతపురం, బుక్కరాయసముద్రం, గుత్తి రోడ్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు నిఘా ఉంటుందన్నారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వెంటనే 100 లేదా 9989819191 నంబర్‌కు కాల్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

గార్లదిన్నె: మండల కేంద్రంలో శనివారం సాయంత్రం క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఏడీఏపీ విద్యావతి, ఏఓ ప్రతాప్ పలు దుకాణాల్లో రికార్డులు పరిశీలించారు. రెండు దుకాణాల్లో రికార్డులు సక్రమంగా లేవన్నారు. షాపుల్లో స్టాక్ రిజిస్టర్లు లేవన్నారు. మరోసారి ఇలా జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దోమలపై దండయాత్ర ర్యాలీ

యల్లనూరు : మండలకేంద్రంలో శనివారం దోమలపై దండయాత్ర ర్యాలీని యల్లనూరు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించారు. ఎస్సీ కాలనీలో దోమతెరలు వాడండి.. జ్వరాలను అరికట్టండి.. అంటూ నినాదాలు చేశారు. మురుగుకాలువల్లో, నీటికుంటల్లో దోమలు వ్యాప్తి చెందకుండా కిరోసిన్, ఆయిల్ బాల్స్ చల్లాలన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

బుక్కరాయసముద్రం : మండలంలో వినాయక చవితి పండుగను అంగరంగవైభవంగా నిర్వహించారు. ప్రతి గ్రామం, వాడల్లో వినాయక ప్రతిమలను కొలువుదీర్చారు. రైతు అలంకరణలో వినాయక విగ్రహన్ని జేమ్స్ బాండ్ యూత్ సభ్యులు ఏర్పాటు చేశారు. వీటితో పాటు పలు చోట్ల వివధ ఆకారాలు కల్గిన ప్రతిమలను కొలువు తీర్చారు. మండలంలో 250 విగ్రలకు పైగా కొలువుతీరాయి.

నార్పలలో : మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకచవితి సందర్భంగా శుక్రవారం వినాయకులను కొలువుతీర్చారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు చేసి, మూడు రోజులపాటు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం నిమజ్జనం చేస్తామని కార్యనిర్వాహకులు తెలిపారు.

యల్లనూరులో : మండలంలో శుక్రవారం వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటుచేసి పూజలు చేశారు. జంగంపల్లితో పాటు మరికొన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. శనివారం ఉదయం నుంచి భక్తులు వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి కాయకర్పూరం సమర్పించి పూజలు చేశారు. ఆదివారం జరిగే నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాటుచేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొన్నిగ్రామాల్లో ఆదివారం వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నారు.

పుట్లూరులో : మండలవ్యాప్తంగా శుక్రవారం వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం నిమజ్జనం జరగనుంది.

ప్రజలు సహకరించాలి : మండలంలోని వినాయక నిమజ్జనానికి ప్రజలందరూ సహకరించాలని ఎస్ఐ సురేష్‌బాబు శనివారం పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11గంటల నుంచి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సాయంత్రం లోపు నిమజ్జనం చేయాలన్నారు.

గార్లదిన్నెలో : మండలంలోని గార్లదిన్నె, కల్లూరు, ఇల్లూరు, మర్తాడు, ముంటిమడుగు, కనుంపల్లి, సిరివరం, మర్తాడు, కోటంక, యర్రగుంట్ల, పెనకచెర్ల, డ్యాం, సంజీవపురం, బూదేడు, కొప్పలకొండ, కమలాపురం గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితిని ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా 150 వరకు విగ్రహాలు ఏర్పాటు చేశారు. రాత్రి పూట విగ్రహాల వద్ద భజనలు, భక్తి పాటలు పాడారు.

శింగనమలలో : మండలంలో వాడవాడలా భక్తులు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. రామగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేశారు. శివాలయం, బోయవీధి, ఎస్సీ కాలనీ, తహసీల్దార్ కార్యాలయంతో పాటు మండల వ్యాప్తంగా 300కుపైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు.

నేడు వినాయక నిమజ్జనం : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి నిమజ్జన కార్యక్రమం ప్రారంభం చేయాలని, ఏవైనా గొడవలు జరిగితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హమీద్ ఖాన్ హెచ్చరించారు.



పుట్లూరులో కొలువుదీరిన గణనాథుడు









బుక్కరాయసముద్రం, నార్పల, గార్లదిన్నెలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు, కొలువుదీరిన భారీ గణనాథుడు

అక్రమ కొళాయి కనెక్షన్ల తొలగింపు

పెద్దవడుగూరు : మండలకేంద్రంలో గృహాలకు అక్రమంగా ఏర్పాటుచేసుకున్న కొళాయిలను తొలగించే కార్యక్రమాన్ని ఈఓ ఆర్‌డీ అలివేలమ్మ చేపట్టారు. గ్రామంలో 912 తాగునీటి కొళాయి కనెక్షన్లు ఉండగా, 97 మంది ప్రభుత్వానికి ఎలాంటి రుసుం చెల్లించకుండా కొళాయి కనెక్షన్ వినియోగించుకుంటు న్నారన్నారు. వీరికి గతంలో నోటీసులు జారీచేసినా స్పందించక పోవడంతో కనెక్షన్లు తొలగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి చంద్రమౌళి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీఓ పదవీబాధ్యతల స్వీకరణ

యాడికి : ఎంపీడీఓగా యోగానందరెడ్డి శనివారం పదవీబాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ రమణారెడ్డి డంపింగ్‌యార్డు జిల్లా కోఆర్డినేటర్‌గా పదోన్నతి పొందడంతో ఎంపీడీఓ డిప్యుటేషన్‌పై మండలానికి వచ్చినట్లు ఈఓఆర్‌డీ నాగమ్మ తెలిపారు. ఆయనకు శనివారం పదవీ బాధ్యతలు అప్పగించారు.

బెల్టుషాపుల నిర్వాహకుల బైండోవర్

యాడికి : మండలంలోని చందన, లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు బెల్టుషాపుల నిర్వాహకులను శనివారం బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్‌ఐ పృథ్వి తెలిపారు. బాలాజీ రెడ్డి, ఓబులేసు అనే ఇద్దరిని తహసీల్దార్ బ్రహ్మయ్య ఎదుట బైండోవర్ చేశామన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని పలుచోట్ల శనివారం ఎస్‌ఐ శివప్ప వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించారు. ద్విచక్రవాహనాలు నడిపేటపుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో నడిపితే ప్రమాదాలు కొనితెచ్చుకుంటారన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెండింగు కేసులు పూర్తిచేయండి : డీఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

తాడిపత్రిటౌన్ : పెండింగులో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని డీఎస్పీ చిదానందరెడ్డి సీఐలు భాస్కర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, ఎస్‌ఐలను ఆదేశించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్‌రేటుపై ఆయన సమావేశం నిర్వహించారు. పెండింగులో ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలు, వినాయక నిమజ్జనానికి బందోబస్తు, దొంగతనాలు తదితరవాటిపై చర్చించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా బ్రాందీషాపులపై నిబంధనలు అమలుచేయాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో ఎస్‌ఐలు ఆంజనేయులు, శివప్ప, రామక్రిష్ణారెడ్డి, కత్తిశ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద వాహనాలను గుర్తించండి

పెద్దవడుగూరు : మండలపరిధిలోని కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఎస్పీ అశోక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీచేశారు. టోల్‌ప్లాజాలో అనుమానాస్పదంగా వెళుతున్న వాహనాలను గుర్తించాలని ఎస్పీ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినవెంటనే త్వరితగతిన స్పందించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాగే మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎస్పీ వెంట ఎస్‌ఐ రమణారెడ్డి ఉన్నారు.

బైక్ నుంచి కిందపడి ఒకరికి గాయాలు

యాడికి : మండలకేంద్రంలోని కోన రోడ్డులో శనివారం వినాయక నిమజ్జనానికి కోనకు ద్విచక్రవాహనంపై వెళుతూ కిందపడి మహేష్(22) అనే యువకుడు గాయపడ్డాడు. వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వినాయకున్ని కోనలో నిమజ్జనం చేసేందుకు ఊరేగింపుగా ట్రాక్టర్‌లో ఊరిబయట వరకు వెళ్లారు. అక్కడినుంచి ద్విచక్రవాహనంపై వెళుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కిందపడి గాయపడ్డాడు. స్థానికులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రిటౌన్ : స్థానిక శ్రీకృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం వృద్ధులకు దాతలు అన్నదానం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు రాజశేఖర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి తనయుడు మాధవరెడ్డి, రాధాదేవి దంపతులు వినాయకచవితి సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీయఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

తాడిపత్రిటౌన్ : కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జేసీ నాగిరెడ్డి డిగ్రీ కళాశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పాలిట శాపంగా మారిందన్నారు. సీపీఎస్‌కు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. ఇందులోభాగంగా సెప్టెంబర్ 1న విజయవాడలో మిలియన్ మార్చ్ జరగనుందని, ఈ మార్చ్‌కు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులందరూ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మిలీనియం మార్చ్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏపీటీయఫ్ జోనల్ ఉపాధ్యక్షుడు డేనియల్, కాశప్ప, సీపీయస్ అధ్యక్షుడు రామక్రిష్ణ, శ్రీవాత్సవరెడ్డి, ఉపేంద్ర, రాందాసురెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, హాజీవలి, ఓబయ్య, విక్టర్ పాల్గొన్నారు.

ప్రతి శనివారం డ్రైడే పాటించండి

పెద్దవడుగూరు : ప్రతి శనివారం డ్రైడేని పాటించి ఇంటిలోని నిల్వ ఉన్న నీటిని పారవేసి శుభ్రం చేయాలని వైద్య సిబ్బంది సూచించారు. మండలంలోని తెలికి గ్రామంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఆరోగ్యసిబ్బంది, విద్యార్థులు సీజనల్ వ్యాధులపై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు దోమ కుట్టరాదు.. దోమ పుట్టరాదు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆరోగ్యసిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరిగి దోమకారక వ్యాధులైన డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్లలో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకుండా ప్రతి శనివారం డ్రైడే పాటించాలన్నారు. రాత్రివేళల్లో దోమల నివారణకు వేపపొగ, దోమతెరలను వాడడం వల్ల ఆరోగ్యానికి భద్రత ఉంటుందనానరు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామాంజనేయులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ గృహాలు

తాడిపత్రి : ఎన్టీఆర్ గృహాల కింద అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్ జిలాన్‌బాషా తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ గృహాలపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎస్‌ఈతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పట్టణ స మీపంలోని గన్నెవారిపల్లి వద్ద దాదాపు 3వేలకు పైగా గృహాలను నిర్మించడానికి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నార న్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుల నుంచి రూ.500, రూ.50 వేలు, రూ.లక్ష మేర ప్రజల నుంచి డిపాజిట్ వసూలు చే సేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నా రు. వాయిదాల ప్రకారం డిపాజిట్‌ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. అతిత్వరలో ఎమ్మెల్యే చేత ఎన్టీఆర్ గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామన్నారు. అర్హులైన లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిపాజిట్‌లు చెల్లించాలన్నారు.



టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్‌లు

ఘనంగా మదర్‌థెరిసా జయంతి

తాడిపత్రిరూరల్ : మండలంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మదర్‌థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ శేషప్ప ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. వారు మాట్లాడుతూ మదర్ థెరిస్సా మానవతావాది అని, పేదప్రజలు, నిస్సహాయులకు అనుకూల వ్యక్తిగా అంతర్జాతీయ కీర్తిని పొందారన్నారు. ఇందుకుగాను ఆమెకు 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను పొందారన్నారు. ప్రతి వి ద్యార్థి ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొ ని సేవాభావాన్ని అలవరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కళాశాల సిబ్బంది

తాడిపత్రిటౌన్‌లో : మదర్‌థెరిసా జయంతి సందర్భంగా స్థానిక శ్రీకృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం వైఎస్ విజయమ్మ సేవాసమితి సభ్యులు వృద్ధులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు కేక్ కట్‌చేసి వృద్ధుల చేత మదర్‌థెరిసా చిత్రపటానికి పూ లమాలలు వేయించి నివాళులర్పించారు. కార్యక్రమం లో సంపత్‌కుమార్, బాలరాజు, చిరంజీవి, చవ్వా రాజశేఖర్ రెడ్డి, పాండు, హాజీవలి, రామ్మోహన్, రామక్రిష్ణ, మోషే, రూబేన్, రామక్రిష్ణ, రామిరెడ్డి పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : ఆనందో బ్రహ్మ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: అర్జున్‌రెడ్డి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: వివేకం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 350 హెచ్‌పీ గ్యాస్ : 325

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

ఫారంపాండ్లకు జలకళ



నీటితో నిండిన ఫారంపాండ్

తాడిపత్రిరూరల్ : మండలవ్యాప్తంగా మూడురోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారు తవ్వించిన ఫారంపాండ్లకు జలకళ సంతరించుకుంది. రాష్ట్రప్రభుత్వం భూగర్భజలాల పెంపునకు పంట సంజీవని కార్యక్రమం పేరుతో ఉపాధిహామీ పథకం, వాటర్‌షెడ్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో చిన్న సన్నకారు రైతుల పొలాల్లో ఫారంపాండ్లను తవ్వించాంరకు. గురువారం నుంచి కురుస్తున్న వర్షాలకు ఈ ఫారంపాండ్లలో వర్షపునీరు సమృద్ధిగా చేరాయి. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. వీటివల్ల సమీప పొలాల్లోని బోర్లలో నీటి మట్టం కూడా పెరిగే అవకాశముందని ఆశాభావం వ్యక్తంచేశారు. మండలవ్యాప్తంగా ప్రభుత్వం కేటాయించిన 500 ఫారంపాండ్లకు ఇప్పటికే 280 పూర్తవగా మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో దూరదృష్టితో వీటిని తవ్వించి భూగర్భజలాలు పెరిగేందుకు కృషిచేస్తున్నారని రైతులు తెలిపారు.

80 శాతం ఫారంపాండ్లు పూర్తి చేశాం : ఏపీఓ పుష్పావతి

పంట సంజీవని కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఫారంపాండ్లలో ఇప్పటికే 80శాతం పూర్తిచేశాం. మిగతావి త్వరలోనే పూర్తిచేస్తాం. ఫారంపాండ్లు తవ్వించుకోవడానికి కొందరు రైతులు ఆసక్తి చూపలేదు. దీంతో రైతులకు అవగాహన కల్పించి వారి పొలాల్లో ఫారంపాండ్లు తవ్వించాం.

చెట్లతోనే మానవాళి మనుగడ సాధ్యం

నార్పల: చెట్లను కాపాడితే మానవాళి మనుగడ సాధ్యమని వాటర్ షెడ్ పీఓ హనుమంతు రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని గూగూడు, నార్పల, హెచ్ సోదనపల్లి గ్రామాల్లోని కొండల్లో ఐడబ్ల్యూఎంపీ కింద మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. కానుగ, సీతాఫలం, రావి తదితర 16,500 మొక్కలు నాటామని, పశువులు, గొర్రెల కోసం 150 కేజీల గడ్డి విత్తనాలు చల్లించామని తెలిపారు. కార్యక్రమంలో వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు రామాంజినరెడ్డి, ఆదినారాయణ, రామక్రిష్ణ పాల్గొన్నారు.

పేద ఆర్యవైశ్యులకు వడ్డీలేని రుణాలు

గార్లదిన్నె: పేద ఆర్యవైశ్యులకు ఇంటర్‌నేషనల్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రణాలు అందజేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు రత్నమయ్య తెలిపారు. శనివారం స్థానిక గార్లదిన్నె శివాలయంలో పేద ఆర్యవైశులకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. గవర్నర్ సుభాష్, డిప్యూటీ గవర్నర్ ఆదిశేషయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రూ.20వేల చొప్పున పవన్, రమణ, సులచనమ్మలకు రూ.60వేలు అందచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమాంజనేయులు, సురేష్‌బాబు, కోశాధికారి మధు, రాఘవ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శింగనమలలో : మండలంలోని ఆర్యవైశ్య పేద కుటుంబాలకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం మండల కేంద్రంలో గవర్నర్ సుభాష్, సునిల్, జొన్నగడ్డ శేషయ్య, ఆదిశేషయ్య, రాములు కలిసి వెంకటనారాయణ, చంద్రశేఖర్ కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోండి

తాడిపత్రిరూరల్ : రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి మళ్లించాలని ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర సూచించారు. ఈ పంటలను ప్రోత్సహించేందుకు రైతులకు వందశాతం సబ్సిడీపై విత్తనాలను అందజేస్తున్నామన్నారు. పచ్చజొన్న, కొర్ర, ఉలవ, అలసంద, సజ్జ, పెసర విత్తనాలను వందశాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. విత్తనాలు తీసుకున్నవారు దుర్వినియోగం చేసుకోకూడదని, తప్పనిసరిగా విత్తుకుంటామని హామీ పత్రాన్ని సమర్పించాలన్నారు.సోమవారం భోగసముద్రం, వెంకటాంపల్లి, చిన్నపొలమడ, కోమలి, నందలపాడు, పులిపొద్దుటూరు గ్రామాలకు విత్తన పంపిణీ చేస్తామన్నారు.







గాంధీకట్టవద్ద స్వామిని దర్శించుకుంటున్న డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు, నందలపాడు, వైఎస్ఆర్ సర్కిల్, విజయనగర్ కాలనీ, మెయిన్‌బజార్‌లో వివిధ ఆకృతులతో కొలువుదీరిన గణనాథులు

దండాలయ్యా... ఉండ్రాళ్లయ్యా!

తాడిపత్రిటౌన్ : పట్టణంలో వినాయకచవితి వేడుకలు శుక్రవారం, శనివారం ఘనంగా జరిగాయి. వాడవాడలా వినాయకుని ప్రతిమలు వెలిశాయి. ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించారు. వీధుల్లో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమలను చూడడానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వినాయకులను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వివిధ రకాల భంగిమల్లో వినాయక ప్రతిమలను కొలువుదీర్చారు. గాంధీకట్ట వద్ద వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బహుముఖ వినాయకున్ని ఏర్పాటుచేశారు. డీఎస్పీ చిదానందరెడ్డి, సీఐలు భాస్కర్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు దర్శించుకున్నారు. వీరికి వీహెచ్‌పీ రాయలసీమ అధ్యక్షుడు రాధాక్రిష్ణ ప్రసాదం అందచేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. నందలపాడులో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ పేరం నాగిరెడ్డి ప్రత్యేకపూజలు చేశారు. విజయనగర్‌కాలనీలో సైకిల్ విడిభాగాలతో తయారుచేసిన వినాయకున్ని ప్రతిష్ఠించారు. ఇదేకాలనీలో మరో చోట బొంగులతో విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. వైఎస్సార్ సర్కిల్‌లో రథంపై ఉన్న వినాయకున్ని ఏర్పాటు చేశారు. వినాయక కాంప్లెక్స్‌లో విభూది పండ్లతో తయారుచేసిన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మెయిన్‌బజార్‌లో ప్రత్యేక భంగిమలో వినాయకున్ని ఏర్పాటుచేశారు. పాతకోటలో సింహరథంపై శివుడు, వినాయకుడు కలిగిన విగ్రహాన్ని ఉంచారు. చౌడమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. సంజీవనగర్‌రోడ్డులోని గాయత్రిమాత ఆలయంలో వినాయకున్ని నెలకొల్పి ప్రత్యేకపూజలు చేశారు. పట్టణంలోని శ్రీనివాసపురం, నందలపాడుతో పాటు అన్ని కాలనీలు, వీధుల్లో వందల కొద్దీ వినాయక ప్రతిమలను నెలకొల్పారు.

యాడికిలో : మండలకేంద్రంలో, మండలపరిధిలోని పిన్నేపల్లి, చిక్కేపల్లి, నిట్టూరు తదితర గ్రామాల్లో శనివారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమలను మూడురోజులపాటు విశేష పూజలు నిర్వహించి శనివారం భక్తిశ్రద్ధలతో డప్పువాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి కోన చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు పలు కాలనీల్లో లడ్డు వేలం నిర్వహించారు. లడ్డు వేలం పాటను దక్కించుకునేందుకు పలువురు పోటీ పడ్డారు. అనంతరం ఉట్టికట్టి యువకులు, మహిళలు ఆనందంగా ఉట్లను కొట్టారు.

పెద్దవడుగూరులో : మండలంలో వినాయకచవితి వేడుకలు శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలు మినహా అన్ని గ్రామాల్లో వినాయకుని ప్రతిమలను ఏర్పాటుచేశారు. ప్రజలు వినాయకులను దర్శించుకొని పూజలు చేశారు. వచ్చిన భక్తాదులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందచేశారు.

పలుచోట్ల నిమజ్జనం : మండలకేంద్రంలోని శివాలయం, చేనేతకాలనీల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను గ్రామపురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి గ్రామ సమీపంలో ఉన్న నీటికుంటలో నిమజ్జనం చేశారు.

తాడిపత్రిరూరల్‌లో : మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో శుక్రవారం సర్పంచ్ చింబిలి వెంకటరమణ ఆధ్వర్యంలో వినాయకచవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం వేదమంత్రాలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగాపడి పంటలు బాగా పండాలని, ప్రజలకు అన్ని విఘ్నాలు తొలగి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దపప్పూరులో : వినాయకచవితిని పురస్కరించుకొని మండలకేంద్రంలో పెద్దఎత్తున విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఉదయం వేదమంత్రాలతో వినాయకుని ప్రతిమలను నెలకొల్పి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఐ శ్రీహర్ష హాజరయ్యారు. భక్తులు స్వామివార్లను పెద్దఎత్తున దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.




యాడికి, పెద్దవడుగూరులో ఊరేగింపుగా వెళుతున్న గణపయ్యలు



తాడిపత్రిలో పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్











స్వామిని దర్శించుకుంటున్న మాజీ చైర్మన్ పేరం, వినవాయక నగర్, వినాయక కాంప్లెక్స్, పాతకోట, సంజీవనగర్, తదితర ప్రాంతాల్లో కొలువుదీరిన వినాయకులు, యాడికి, పెద్దపప్పూరులో పూజలు చేస్తున్న భక్తులు

వర్షపునీటిలో మొక్కలు నాటి నిరసన

పుట్లూరు : మండలంలోని అరకటవేముల గ్రామంలో శనివారం కురిసిన వర్షానికి కాలనీల్లో వర్షపునీరు నిలిచాయి. సీపీఐ నాయకులు పెద్దయ్య ఆధ్వర్యంలో వర్షపునీరు, బురదలో మొక్కలు నాటి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లోని కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే నీరంతా నిలబడి దోమల వ్యాప్తి చెందుతున్నాయన్నారు. వీటివల్ల అనేకమందికి రోగాలు వస్తున్నాయన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

మద్యం అమ్మకాల నిషేధంపై ర్యాలీ

యల్లనూరు : మండలంలో ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామాల్లో మద్యం అమ్మకాల నిషేధంపై ర్యాలీని మల్లాగుండ్ల గ్రామంలో శనివారం నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్ఐ నాయుడు, జయసింహ ఆధ్వర్యంలో విద్యార్థులతో మద్యం అమ్మకాలు వద్దు.. బెల్టుషాపులు వద్దు.. గ్రామాల్లో చిచ్చులు వద్దు అంటూ నినాదాలు చేశారు. ఎస్ఐలు మాట్లాడుతూ ప్రభుత్వం బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలను నిషేధిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

'ప్రత్యామ్నాయ' పాట్లు !

ఉదయం 8 నుంచే రైతుల క్యూ

గార్లదిన్నె: ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. వర్షాధారం కింద సాగుచేసుకునేందుకు ప్రభుత్వం రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు సరఫరా చేస్తున్న విషయం విదితమే. ఇం దులో భాగంగా గార్లదిన్నె మండలానికి జొన్నలు, ఆలసందలు, పెసలు తదితర విత్తనాలు సరఫరా చేశారు. దీంతో వ్యవసాయ అధికారులు వారం రోజులుగా రైతులకు వాటిని పంపిణీ చేస్తున్నారు. అయితే సర్వర్ సమస్యతో వాటి పంపిణీలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇటు అధికారులు, అటు రైతులకు ఇది పెద్ద తలనొప్పిగా మారింది. ప్రత్యామ్నాయ విత్తనాల కోసం మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు ఉదయం 8 గంటలకే మండల కేంద్రానికి వచ్చి క్యూలో నిల్చుంటున్నారు. కొన్ని భూములు మహిళా రైతుల పేర్ల మీద ఉండడంతో విత్తనాల కోసం వారు కూడా వస్తున్నారు. సర్వర్ సమస్యతో గంటల తరబడి వారు క్యూ లైన్లలో నిల్చోవాల్సి వస్తోంది. అయినా విత్తనాలు మాత్రం అందడంలేదని పలువురు రైతులు వాపోతున్నారు.

విత్తనపంపిణీ పరిశీలన : గార్లదిన్నె తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కేంద్రాన్ని శనివారం జేడీ శ్రీరామ్మూర్తి పరిశీలించారు. పలువురు రైతులు బయోమెట్రిక్ ద్వారా కాకుండా మాన్యువల్‌గా విత్తనాలు పంపిణీ చేయాలని జేడీని కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని, మాన్యువల్‌గా పంపిణీ చేయడం తమ పరిధిలో లేదన్నారు. సర్వర్ సమస్య ఉన్నందున ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ గ్రామాల వారీగా చేపట్టాలని వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డికి సూచించారు.

చౌడేశ్వరిదేవిని దర్శించుకున్న హైకోర్టు న్యాయవాది

ఉరవకొండ: స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని హైకోర్టు న్యాయవాది శేషాద్రినాయుడు శనివారం దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త కొత్తశ్రీనివాసులు, అర్చకులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. ఆయన పేరిట ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


విడపనకల్లులో బసవేశ్వరస్వామి ఆలయం వద్ద కొలువుదీర్చిన 11 అడుగుల వినాయక విగ్రహం


పీసీప్యాపిలిలో 15 అడుగుల మట్టి విగ్రహాన్ని కొలువుదీర్చిన దృశ్యం


ఉరవకొండలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ


పేపరుతో తయారు చేసిన వినాయక విగ్రహం


ఉరవకొండలో గులకరాళ్లతో తయారు చేసిన వినాయకుని విగ్రహం

గణనాథా...గణేశా..!

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

ఉరవకొండ:మండల కేంద్రంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయకుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపాల్లో కొలువుదీర్చారు. ఉరవకొండలో వందకు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉరగాద్రి మహరాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ పూజ కార్యక్రమాన్ని ఎస్ఐ నాగేశ్ బాబు తొలిపూజలు చేసి ప్రారంభించారు. అయ్యప్పస్వామి ఆలయం వ ద్ద ఏర్పాటు చేసిన గులకరాళ్లతో తయారు చేసిన విగ్రహం, కుమ్మరి వీధిలో ప్రతిష్ఠించిన కాగితపు వినాయక విగ్రహం, పూసలతో తయారు చేసిన విగ్రహం, ఏనుగుపై వినా యకుడి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 10వ వార్డులో కాణిపాక వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రూ. 10 నాణేలతో తులాభారాన్ని నిర్వహించారు. శనివారం ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు చేశారు. మార్కండేయ స్వామి ఆలయంలో నిస్వార్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాన్ని కొలువుదీర్చారు.

విడపనకల్లు: మండలంలో వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గౌరమ్మ, ఉలిగమ్మ, సుంకులమ్మ దేవాలయాలు, బసవేశ్వరస్వామి దేవాలయం, రంగస్వామి దేవాలయం, బిల్డింగ్‌ల కాలనీలో వినాయక విగ్రహాలను మండపాల్లో కొలువుదీర్చారు.

వజ్రకరూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో విగ్రహాలను కొలువుదీర్చారు. వజ్రకరూరు, కొనకొండ్ల, మేజర్ పంచాయతీలతో పాటు మైనర్ పంచాయతీల్లో కూడా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రతి వీధికి విగ్రహాలను కొలువుదీర్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని సీపీ ప్యాపిలి గ్రామంలో 15 అడుగుల భారీ మట్టి విగ్రహాన్ని గ్రామస్థులు ఏర్పాటు చేశారు.

కూడేరు: వినాయక చవితి సందర్భంగా వాడవాడలా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతోపాటూ ఇప్పేరు, అంతరగంగ, నాగిరెడ్డిపల్లి, కళగళ్ళ, అరవకూరు, కమ్మూరు, గొట్టుకూరు, ముద్దలాపురం, జల్లిపల్లి, కొర్రకోడు, కరుట్లపల్లి, చోళసముద్రం, పి నారాయణపురం తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.

బెళుగుప్ప: మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బెళుగుప్పలో ఫ్రెండ్స్ వినాయక సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎర్రగుడిలో పది అడుగుల ఎత్తులో వినాయకుడు భక్తులకు దర్శనమి చ్చారు. వెంకటాద్రిపల్లిలో వేంకటేశ్వరస్వామి రూపంలో దర్శనమిచ్చారు. బీసీ కాలనీలో బాబా యువసేన, షిర్డీ సాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఎస్సీ కాలనీలో యువకులు గణేష్ ఉత్సవాలను నిర్వహించారు.


కూడేరు సంగమేశ్వర కాలనీలో వెలసిన గణపతి


ఎర్రగుడిలో కొలువుదీరిన గణనాథుడు


వెంకటాద్రిపల్లిలో వినాయకుడు

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

బెళుగుప్ప : మండల కేంద్రంలోని వాసవీమాత ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఏడాది కావడంతో ప్రథమ వార్షిక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో వెండి రథంపై ఘనంగా ఊరేగించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, సంఘం సభ్యులు శివశంకర్, లక్ష్మీనారాయణ, కాశీనాథ్, శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు లలితమ్మ, మణెమ్మ, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు మనోహర్, గ్యాస్ ఏజెన్సీ శ్రీధర్, గోవిందరాజులు, శ్రీనివాసులు, భరత్ భూషణ్ పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

వేడినీళ్లు పడి బాలుడికి గాయాలు

వజ్రకరూరు: మండలంలోని వీపీపీతండాకు చెందిన భరత్ అనే బాలుడిపై శనివారం ప్రమాదవశాత్తు వేడి నీళ్లుపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడి తల్లి పార్వతిబాయి ఇంట్లో వంట చేస్తుండగా అక్కడే ఆడుకుంటున్న ఆరేళ్ల భరత్ ప్రమాదవశాత్తు వంటపాత్రను లాగడంతో వేడినీళ్లు ఒంటిపై పడ్డాయి. గాయపడిన బాలుడిని కుటుంబసభ్యులు 108లో గుంతకల్లుకు తరలించారు.

జింక పిల్ల అప్పగింత

వజ్రకరూరు: మండల కేంద్రానికి సమీపంలోని మంత్రాల ఎల్లమ్మ దేవాలయం వద్ద ఓ జింక పిల్లను కుక్కల తరముతుండగా గ్రామస్థులు గమనించి దాన్ని రక్షించి శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. జింక పిల్లను ఏఎస్ఐలు బాషా, కుళ్లాయి స్వామి పోలీసులు జింక పిల్లను అడవిలో వదిలేశారు.

ప్రత్యామ్నాయ విత్తనం కోసం రైతుల రాస్తారోకో

విడపనకల్లు: ప్రత్యామ్నాయ విత్తనాన్ని పంపిణీ చేయాలంటూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఉరవకొండ, బళ్లారి 42వ జాతీయ రహదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వర్షాలు పడుతుండటంతో విత్తనాన్ని సాగు చేస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలను వ్యవసాయాధికారులు సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. రోజు ఉదయాన్నే పది నుంచి 15 మంది రైతులకు విత్తనాన్ని పంపిణీ చేసి సర్వర్ పని చేయడం లేదంటూ మిగిలిన వారిని వెనక్కు పంపుతున్నారన్నారు. రోజూ గ్రామాల నుంచి రావడానికి రూ. 100 నుంచి రూ. 200 ఖర్చు అవుతోందన్నారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న విడపనకల్లు ఏఎస్ఐలు మహమ్మద్ రఫీ, ఎర్రిస్వామిలు అక్కడికి చేరుకుని రైతులతో చర్చించారు. వ్యవసాధికారులను పలిపించి రైతులకు విత్తనాన్ని పంపిణీ చేసే ఏర్పాటు చేశారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు.


రాస్తారోకో చేస్తున్న రైతులు

రెండు ఆలయాల్లో హుండీల లెక్కింపు

బెళుగుప్ప : మండలంలోని బూదిగుమ్మలో వెలసిన సంజీవరాయస్వామి, వెంకటరమణస్వామి ఆలయాల్లో హుండీలను లెక్కించారు. బూదిగమ్మ సంజీవరాయ స్వామి ఆలయంలో ప్రతిఏటా శ్రావణమాసంలో ఘనంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది. సంజీవరాయ స్వామి హుండీలో రూ. 66,782లు, వెంకటరమణస్వామి హుండీలో రూ. 9,769ల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌లు ఆంజినేయులు, శ్రీనివాసులు ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ ఎర్రేగౌడ్, అర్చకులు జ్ఞానేశ్వరస్వామి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా, బెల్ట్‌షాపులు నిర్వహించరాదంటూ ర్యాలీ

విడపనకల్లు: మండలంలో నాటుసారా, బెల్ట్‌షాపులను నిర్వహించరాదంటూ ఉరవకొండ ఎక్సైజ్ ఎస్ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో హావళిగి గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారు చేయడం, అమ్మడం మానుకోవాలన్నారు. మద్యం సేవించే వారు కూడా నాటుసారా వైపు వెళ్లకూడదన్నారు. అనంతరం బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న ముగ్గురిని తహసీల్దారు శంకరయ్యకు బైండోవర్ చేశారు.


హావళిగిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చిరుత దాడిలో దూడ మృతి

వజ్రకరూరు: మండలంలోని గూళ్లపాళ్యం గ్రామానికి ఆనుకుని ఉన్న కొండ సమీపంలో శుక్రవారం రాత్రి చిరుత దాడిలో ఓ దూడ మృతి చెందింది. నాగేంద్ర అనే పాడి రైతు ఆవుదూడను ఇంటి ఆవరణలో వదిలాడు. శనివారం తెల్లవారుజామున ఆవుదూడ మృతి చెందిన విషయాన్ని గమనించి అనుమానంతో పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశాడు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని ఆవుదూడను పరిశీలించి చిరుత దాడిలో మృతి చెందినట్లు నిర్ధారించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

కూడేరు:మండలంలోని జల్లిపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన నడుస్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. జల్లిపల్లికి చెందిన ఓబుళపతి శనివారం ఉదయం రోడ్డుపక్కన నడుస్తుండగా వేగంగా వెళ్తున్న వాహనం అతడిని ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్రగాయాలైన ఓబుళపతిని స్థానికులు గుర్తించి 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని కూడేరు పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు.

31న పంచాయతీ సమావేశం

ఉరవకొండ: ఈ నెల 31న మేజర్ పంచాయతీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సర్పంచు నగ్రాసుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండాలోని అంశాలపై చర్చిస్తామన్నారు.